జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం




కృష్ణ | గురువారం 15 జనవరి 2026 | సంపుటి : 01 | సంచిక : 15 | పేజీలు : 12 | వెల : 4/- | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com




సంక్రాంతి పండుగ సందర్భంగా పత్రిక కార్యాలయానికి నేడు (గురువారం) సెలవు. కావున రేపు (శుక్రవారం) పత్రిక వెలువడదు.. తిరిగి పునర్దర్శనం శనివారం.

# ఏపీలో కోడి పందాల జోరు

- జాతరను తలపిస్తున్న కోడిపందేలు
- సినిమా సెట్‌లను తలపించేలా కోడిపందేల బరులు
- అదృష్టాన్ని పరీక్షించుకుంటున్న పందెం రాయుళ్లు, కోడి పందేలతో పాటు యథేచ్ఛగా సాగుతున్న గుండాట, కోతముక్కల ఆటలు
- లక్షల్లో చేతులు మారుతున్న నగదు
- పశ్చిమ గోదావరి జిల్లాలో ఏపీ డిప్యూటీ స్పీకర్ సహ పలు నేతల సందడి
- పందెం రాయుళ్లు, ప్రేక్షకులతో పలు జిల్లాల్లో కోలాహలం
- కోడి పందాలు వీక్షించేందుకు తెలంగాణ నుంచి వచ్చిన జనం



**అమరావతి**

రాష్ట్రవ్యాప్తంగా సంక్రాంతి సందడి మొదలైంది. ముఖ్యంగా ఉభయ గోదావరి, కృష్ణాజిల్లాలో కోడిపందేల జాతర మొదలైంది. గెలుపు నీదా నాదా అంటూ కోళ్ల కత్తులు దూసుకున్నాయి. నిర్వాహకులు సినిమా సెట్‌లను తలపించేలా పందెం రాయుళ్ల తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. వేలల్లో పందేలు కాస్తున్నారు. కోడిపందేలకు తోడూ గుండాట, కోతముక్కల ఆటలు యథేచ్ఛగా జరుగుతున్నాయి. కాయ్ రాజా కాయ్ అంటూ పందేల నిర్వాహకుల పిలుపులతో బరులు కిక్కిరిసిపోయాయి. పందెం రాయుళ్లు కోడిపందేలు, గుండాట బోర్డుల చుట్టూ మూగిపోతున్నారు.

ఆంధ్రప్రదేశ్ లో సంక్రాంతి వేడుకల్లో కోడిపందాలదే ప్రధాన సందడని చెప్పడంలో అతిశయోక్తి ఏమాత్రం లేదు. ఉభయ గోదావరి జిల్లాలతో పాటు పలుచోట్ల ఏటా సంక్రాంతి పండుగకు కోడిపందాలు నిర్వహిస్తుంటారు. ఈ పందాలను చూడడానికి తెలంగాణ సహా ఇతర రాష్ట్రాల నుంచి జనం వస్తుంటారని స్థానికులు చెబుతున్నారు. ఈసారి పశ్చిమ గోదావరి జిల్లాలో నిర్వహించిన కోడి పందాలలో ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు, ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావులతో పాటు హైదరాబాద్ మాజీ మేయర్ తీగల కృష్ణారెడ్డి పాల్గొని సందడి చేశారు. జిల్లాలోని కాళ్ల మండలం పెదఅమిరంలో జరిగిన ఈ పోటీలలో పాల్గొన్న నేతలు.. పందెం కోళ్లతో ఫొటోలకు ఫోజులిచ్చారు. తూర్పు గోదావరి, - మిగతా3లో

## మమతా బెనర్జీకి ఎదురుదెబ్బ..



- ఈడీకి వ్యతిరేక పిటిషన్ కొట్టివేత..
- ఇటీవలే ఐ-ప్యాక్ సంస్థపై ఈడీ జరిపిన దాడుల్ని పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ అడ్డుకున్నారు
- మమత బెనర్జీ కీలక డాక్యుమెంట్లు తీసుకెళ్లి, నేరానికి పాల్పడ్డారని ఆరోపించింది

# హరిత ఇంధన ఉత్పత్తికి గ్రీన్‌సిగ్నల్

- రూ.10,760 కోట్లు పెట్టుబడి
- రూ.10,760 కోట్ల పెట్టుబడితో కాకినాడలో హరిత అమ్మోనియా ప్లాంట్ ఏర్పాటు
- తొలిదశలో ఏడాదికి టన్ను ఉత్పత్తి సామర్థ్యంతో ప్లాంట్
- కాకినాడ వాకలపూడిలో రూ.10 వేల కోట్లతో ప్లాంటు



**అమరావతి**

కాకినాడలో మరో భారీ పరిశ్రమ రాబోతోంది. గ్రీన్‌కో గ్రూప్‌నకు చెందిన ఏఎం గ్రీన్ అమ్మోనియా సంస్థ హరిత ఇంధన ఉత్పత్తికి ఏర్పాట్లు చేస్తోంది. వాకలపూడి సమీపంలో మూతపడి ఉన్న నాగార్జున ఫెర్టిలైజర్స్ కంపెనీ (ఎన్ఎఫ్‌సీఎల్) ప్లాంట్ భూములను 2024లో కొనుగోలు చేసింది. ఈ ప్రాంతంలో గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తి చేయనుంది. జర్మనీకి చెందిన యూనిపర్ గ్లోబల్ కమోడిటీస్ సంస్థతో ఒప్పందం చేసుకుంది. ఈ నెల 17న సీఎం చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా దీనికి శంకుస్థాపన జరిగే అవకాశముందని అధికార వర్గాలు తెలిపాయి. ఏఎం గ్రీన్ దాదాపు రూ.10,760 కోట్ల పెట్టుబడితో - మిగతా3లో



## పోర్టు, ఎయిర్‌పోర్టుతో ఉత్తరాంధ్ర రూపురేఖలు మారుతున్నాయి

- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు
- కోటబొమ్మాళిలో సంక్రాంతి సంబరాలు
- తెలుగు జాతికి అతి పెద్ద పండగ సంక్రాంతి పండగ

**శ్రీకాకుళం**

"సంక్రాంతి పండగ అంటే ప్రతి ఒక్కరూ సొంత గ్రామానికి రావడానికి ప్రయత్నం చేస్తారు. మన సంస్కృతిలో సంక్రాంతి పండుగ ఎంతో కీలకం. మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కొత్త ఒరవడికి శ్రీకారం దిద్దారు. ఆయన పుట్టినటువంటి సొంత గ్రామానికి వెళ్లి రెండు మూడు రోజుల పాటూ అక్కడే ఉండి సంక్రాంతి - మిగతా3లో




## తక్షణమే ఇరాన్‌ను వీడండి

- భారతీయులకు రాయబార కార్యాలయం కీలక సూచనలు
- ఇరాన్‌లో తీవ్ర ఉద్రిక్తంగా మారిన పరిస్థితులు
- కీలక ఆదేశాలు జారీ చేసిన భారత రాయబార కార్యాలయం
- అందుబాటులో ఉన్న రవాణా మార్గాల ద్వారా ఇరాన్‌ను వీడాలని సూచన



## 40 ఏళ్లుగా ఉగ్రవాదంపై కెనడాకు చెబుతున్నాం.. కానీ!

- భారత రాయబారి విమర్శలు
- ఉగ్రవాదాన్ని అరికట్టడంలో 40 ఏళ్లుగా విఫలమవుతున్నారని ఆగ్రహం
- భారత్ వ్యతిరేక కుట్రలకు ఒట్టావా కేంద్రంగా మారుతోందని ఆరోపణ
- భారత్‌ను ఆధారాలు అడుగుతున్న కెనడా, తాను మాత్రం ఆధారాలు చూపించడం లేదని విమర్శ



## శబరిమలలో కనులపండువగా మకరజ్యోతి దర్శనం

- అయ్యప్ప నామస్మరణతో మార్మోగిన శబరిగిరి కొండలు
- పొన్నాంబలమేడుపై మూడుసార్లు కనిపించిన దివ్యజ్యోతి
- తిరువాభరణాల అలంకరణ తర్వాత జరిగిన ప్రత్యేక పూజలు
- లక్షలాదిగా తరలివచ్చిన భక్తులతో నిండిపోయిన సన్నిధానం

# పోర్టు, ఎయిర్‌పోర్టుతో ఉత్తరాంధ్ర రూపురేఖలు మారుతున్నాయి

-మొదటిపేజీ తరువాయి

సంబరాలలో పాల్గొన్నారని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. కోటబొమ్మాళిలో నిర్వహించిన సంక్రాంతి సంబరాల్లో ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. తెలుగు జాతికి అతిపెద్ద పండగ సంక్రాంతి అని, ఈ పండుగ మన సంస్కృతిసంప్రదాయాలకు ప్రతీక అని అన్నారు. జిల్లా ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. సంక్రాంతి అంటే సంస్కృతికి నిలయం. సంప్రదాయానికి పుట్టినిల్లు. అటువంటి సంస్కృతి సంప్రదాయం రానురానూ అంతరించి పోతున్నాయని అన్నారు.

**సాంస్కృతిక వైభవం కొనసాగిద్దాం...**

"గతంలో మనం సంక్రాంతిని చూశాం. సంక్రాంతి అంటే ధనుర్మాస ఆరంభ వేళ నుంచి నెలగంట పెట్టినప్పటి నుంచి గ్రామాలలో సందడి నెలకొని ఉంటుంది. గ్రామాలకు ఒక పండగ వాతావరణం వస్తుంది. ఇప్పుడు అందరం బిజీ అయిపోయాం. దాంతో సంప్రదాయాలకు కనుమరుగయి పోతున్నాయి. మళ్లీ మనందరి బాధ్యత పూర్వం రోజులకు రావాలి. మళ్లీ పూర్వంలానే గ్రామీణ వాతావరణం తీసుకుని రావాలి. గ్రామాలలో ఉన్నవాళ్లంతా ఐకమత్యంగా ఇటువంటి సంబరాలు చేసుకున్నప్పుడే సంస్కృతి పునరుజ్జీవం సాధ్యం. ఇవాళ చాలా సంతోషంగా ఉంది. మీ అందరి అభిమానం అందుకోవడం ఆనందంగా ఉంది. ఈ ఏడాది రైతు వృద్ధి చెందాలి..కార్మికులు సంతోషంగా ఉండాలి

**అన్న సంకల్పంతో పనిచేస్తున్నాం. "**

**సీఎంఆర్ఎఫ్ ద్వారా విస్తృత సాయం**

"ఇవాళ కూటమి ప్రభుత్వం నేతృత్వాన భూ సమస్యలు లేకుండా చేయాలని సీఎం కంకణం కట్టుకున్నారు. దీనిని మీ చేతికి మీ భూమి కార్యక్రమాన్ని రైతులంతా ఉపయోగించుకోవాలి. మన నియోజకవర్గంలో ఆర్థికంగా వెనుకబడి వైద్యం అందక అవస్థ పడుతున్నవారికి సీఎంఆర్ఎఫ్ తరపున సాయం అందిస్తున్నాం. చరిత్రలో ఎన్నడూ లేనంతగా 265 మందికి 3 కోట్లు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద డబ్బులు ఇచ్చాం, కార్యకర్తలారా ! మీరు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలి. ఇందుకోసం మా ఆఫీసు లో ప్రత్యేకంగా పనిచేస్తుంది. సంతబొమ్మాళి మండలం, లక్కివలస మత్స్యకార గ్రామం ఇవాళ సీఎంఆర్ఎఫ్ కు ఏ దరఖాస్తు పెట్టినా ఆమోదం పొందుతోంది. ఇది ఒక మంచి పరిణామం. నా వరకూ వీలున్నంత ఎక్కువ మంది బాధితులకు సాయం అందించడమే ధ్యేయం. "

**ఉత్తరాంధ్రకే మణిహారం భోగాపురం ఎయిర్ పోర్ట్**

"విశాఖపట్టణానికి చిరకాలమైనటువంటి కోరిక రైల్వే జోను. గత ప్రభుత్వంలో మంజూరు చేసినా దానికి స్థలం ఇవ్వకపోవడం వల్ల జోన్ ఏర్పాటు ప్రక్రియ ఐదేళ్లపాటూ ఆగిపోయింది. కూటమి ప్రభుత్వం ఏర్పాటు కాగానే జోన్ సమస్యను పరిష్కరించాం. 2025లో రైల్వే జోన్ కు శ్రీకారం చుట్టడమే కాదు ప్రారంభానికి సిద్ధంచేశాం. ఈ రోజు ఉత్తరాంధ్ర నుంచి చాలా మంది వలసలు వెళ్తున్నారు. ఉత్తరాంధ్రను అభివృద్ధి చేయాలని గూగుల్ సంస్థను ఇక్కడికి తీసుకుని వచ్చారు. విశాఖలో లక్షా యాభై వేల కోట్ల రూపాయలతో గూగుల్ పెట్టుబడి. దీని వల్ల రెండు లక్షల ఉద్యోగాలు వస్తాయి. అలానే టీసీఎస్, కాగ్నిజెంట్ లాంటి విఖ్యాత సంస్థలను తీసుకుని వచ్చాం. మన ప్రాంతంలోనే మనం ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు 2025 సంవత్సరం ఉపయోగపడింది. అలానే ఉత్తరాంధ్ర కు మణిహారంగా భోగాపురం ఎయిర్ పోర్టు నిర్మాణం.

**కూటమి ప్రభుత్వంలో ఉత్తరాంధ్రుల కలల సాకారం...**

"ఇప్పటికే సంబంధిత పనులు పూర్తయాయి. ట్రయిల్ రన్ సక్సెస్ అయింది. 2017లో చంద్రబాబు నాయకత్వంలో 2500 కోట్ల రూపాయలతో 2500 ఎకరాల్లో భూసేకరణ చేసి భూమి పూజ చేశాం. తరువాత 2019లో గవర్నమెంట్ మారిపోయింది. దాంతో పనులు నిలిచిపోయాయి. మళ్లీ అధికారంలోకి వచ్చాక 2025లో చంద్రబాబు నాయుడు మార్గ నిర్దేశకత్వంలో యువ నాయకుడు రామ్మోహన్ నాయుడు చొరవ తీసుకుని ఎనిమిది మాసాల ముందే భోగాపురం ఎయిర్ పోర్ట్ నిర్మాణం పూర్తి చేయించారు. మొన్ననే భోగాపురం ఎయిర్ పోర్టులో మొదటి విమానం ల్యాండ్ అయింది. "

**మూలపేట పోర్టు అందరికీ వరం**

"భావనపాడు పోర్టు..దీని పేరు మార్చారు. మూలపేటపోర్టుగా తీసుకుని వచ్చారు. 2025లో ప్రజల సహకారంతో 90 శాతం సీ పోర్టు పూర్తి చేయించాం. రేపటి వేళ ఏప్రిల్ లో మొదటి షిప్పు మూలపేటకు తీసుకుని వచ్చేందుకు కృషి. మూలపేట సీ పోర్టు నుంచి భోగాపురం ఎయిర్ పోర్టుకు ఆరు లైన్ల రహదారికి సంబంధించి డీటైల్డ్ ప్రాజెక్టు రిపోర్టు కూడా పూర్తైంది. అలానే విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణను అడ్డుకుని 15 వేల కోట్ల రూపాయలు పెట్టుబడులు పెట్టి మళ్లీ స్టీల్ ప్లాంట్ ను కాపాడుకోగలిగాం. "

**త్వరలో మరో అన్నా క్యాంటీన్ ప్రారంభం**

"2025 ఓ చారిత్రక సంవత్సరం. ఎన్నో మంచి పనులు చేశాం. ఈ ఏడాది వ్యాపారం బాగుందని సంబంధిత వర్గాలు నాతో చెప్పాయి. రైతులు బాగుండడంతో ఇదంతా సాధ్యం అయింది. అలానే రాజకీయంగా సహకరించని గ్రామాలకు సైతం అభివృద్ధి పనులు చేస్తున్నాం. 2025లో రెండు అన్నా క్యాంటీన్లకు శ్రీకారం చేశాం. కోటబొమ్మాళిలో ఇప్పటికే ఒకటి ప్రారంభం అయింది. మరొకటి మరో వారంలో టెక్కలిలో ప్రారంభం కానుంది. దీంతో టెక్కలి నియోజకవర్గానికి సంబంధించి నాలుగు మండలాల ప్రజలకూ ఉపయోగం. మొన్నటి వరకూ నందిగాం మండలం పలాస రెవెన్యూ డివిజన్లో ఉండేది. "

**టెంపుల్ టూరిజానికి ప్రత్యేక ప్రాధాన్యం**

ముఖ్య మంత్రి సహాకారం .. చొరవతో టెక్కలి నియోజకవర్గ పరిధిలో తీసుకుని వచ్చాను. 2025 ఎన్నికల హామీని నెరవేర్చాను. కోటబొమ్మాళి డిగ్రీ కళాశాలకు అనుమతులు పునరుద్ధరించేందుకు కృషి చేసి సాధించాను. నాటి కుట్రలను ఛేదించాను. రేపటి ఉద్యోగ అవకాశాలకు అనుగుణంగా కోర్సులు పెట్టాలని ఆదేశించాను. అలానే టెంపుల్ టూరిజానికి ప్రాధాన్యం ఇచ్చి రావివలస ఎండల మల్లికార్జునుడి ఆలయానికీ, కోటబొమ్మాళి కొత్తమ్మతల్లి ఆలయానికి ఎనిమిది కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయించాను. డిజైన్ కూడా పూర్తైంది. అతి త్వరలోనే ఆధునికీకరణ పనులు చేపట్టనున్నాం. 2026 చాలా కీలకం. రైతు భూ సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం. గత ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరించింది. కానీ ఇవాళ సమస్యల పరిష్కారానికి తొలి ప్రాధాన్యం ఇస్తూ పనిచేస్తున్నాం. ఈ ఏడాది జనవరి నుంచి డిసెంబర్ వరకూ ఈ రాష్ట్రంలో ఉన్న భూ సమస్యలు పరిష్కరించాలని శపథం పూనారు. "

**తప్పుల్లేకుండా పాసు పుస్తకాలు జారీ**

"ప్రతి నెలా తొమ్మిదో తారీఖున భూ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర వ్యాప్తంగా ప్రత్యేక గ్రీవెన్స్ నిర్వహించి సంబంధిత సమస్యలు తీర్చాలని ప్రణాళిక సిద్ధం చేశారు. కొత్త పాసుపుస్తకాల పంపిణీ చేస్తున్నాం. అలానే వ్యక్తుల ఫొటోలతో కాకుండా రాజముద్రతో పాసుపుస్తకాలు పంపిణీ చేయనున్నాం. పాసు పుస్తకాలలో తప్పులు దిద్దే క్రమంలో భాగంగా బ్లాక్ చైన్ సిస్టమ్ ను తీసుకుని వస్తున్నాం. తద్వారా మీ ఫోన్ లోనే ఎక్కడ తప్పు జరిగిందో తెలుసుకునేందుకు వీలుగా ఓ చారిత్రక కార్యక్రమానికి సీఎం చంద్రబాబు నాయుడు శ్రీకారం దిద్దారు. రైతులు వీటిని ఉపయోగించుకుంటే భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభ్యం అవుతుంది. "

**భూ సమస్యల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ**

"ఎందుకంటే భూమి అన్నది సెంటిమెంట్. దీనిని కేంద్రంగా చేసుకునే వివాదాలు నెలకొంటున్నాయి. గ్రామాలలో అశాంతి నెలకొంటోంది. వీటికి చెక్ పెట్టేందుకు సీఎంతో సహా అందరి మంత్రులూ దృష్టి సారిస్తున్నారు. వీటన్నింటినీ మీరు వినియోగించుకోవాలని కోరుతున్నాను. కూటమి ప్రభుత్వంలో రైతులే కాదు అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నాం. దీనిని మీరు గుర్తించాలి" మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. కార్యక్రమంలో పీఏసీఎస్ మాజీ అధ్యక్షులు కింజరాపు హరివర ప్రసాద్,టెక్కలి ఆర్డీవో కృష్ణమూర్తి కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏపీలో కోడి పందాల జోరు

-మొదటిపేజీ తరువాయి



డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ, పశ్చిమగోదావరి, ఏలూరు, పోలవరం, కృష్ణా జిల్లాలో కోడి పందాలు భారీ ఎత్తున జరుగుతున్నాయి. బరుల వద్ద పందెం రాయుళ్లు, ప్రేక్షకులతో కోలాహలం నెలకొంది.

**కోడిపందేల జాతర:**

ఉమ్మడి కృష్ణాజిల్లాలో కోడిపందేలు జాతరను తలపిస్తున్నాయి. విజయవాడ శివారు ప్రాంతాల్లో గోదావరి జిల్లాలను తలద న్నేలా కోడి పందేలను నిర్వహిస్తున్నారు. రామవరప్పాడు, గుణదల, గన్నవరం, కంచికచర్లలో సినిమా సెట్‌లకు దీటుగా నిర్వాహకులు బరులను ఏర్పాటు చేశారు. వీక్షకులకు సౌకర్యవంతంగా ఉండేలా ప్రత్యేక గ్యాలరీలు, డిజిటల్ స్క్రీన్‌లను ఏర్పాటు చేశారు. కేసరపల్లిలో నువ్వా-నేనా అనేలా కోడిపందేలు సాగాయి. గుడివాడ, నందిగామ, జగ్గయ్యపేట నియోజకవర్గాల్లోనూ హోరాహోరీగా కోడిపందేలు సాగాయి. ఇందులో కోట్లాది రూపాయలు చేతులు మారాయి. పందెంరాయుళ్ల కోసం యూపీఐ పేమెంట్, స్కానర్లు, క్యాష్ మిషన్ సదుపాయాలను ఏర్పాటు చేశారు. కోడి పందేల బరుల వద్ద ఆకర్షణీయమైన బహుమతులు పెట్టారు. వరుసగా ఐదారు పందేలు గెలిచిన వారికి బైకులను గిఫ్ట్ గా ఇస్తున్నారు. కోడిపందేల బరుల పక్కనే పెద్ద ఎత్తున గుండాట, పేకాట వంటి జూదక్రీడలను నిర్వహిస్తున్నారు. ఈ కోడిపం దేలను చూసేందుకు రెండు తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా విదేశీయులు సైతం ఆసక్తి కనబరిచారు. రెండు కోళ్లు కొట్టుకోవడం తమను ఆశ్చర్యానికి గురిచేసిందనీ, ఇదొక కొత్త అనుభూతిని విదేశీయులు సంతోషం వ్యక్తం చేశారు.

**లక్షల్లో చేతులు మారుతున్న నగదు**

నందిగామ నియోజకవర్గం పెనుగంచిప్రోలు మామిడి తోటలోని ఫంక్షన్ హాల్‌లో పేకాట జోరుగా జరిగింది. నవాబుపేట, లింగాల, షేర్ మహమ్మద్ పేట గ్రామాల్లో భారీగా బరులు పెట్టి కోడిపందాలు నిర్వహించారు. బరులు వద్ద బెల్ట్ షాపులు ఏర్పాటు చేసి పెద్ద ఎత్తున అనాధికార మద్యం విక్రయాలు కొనసాగించారు. బాపట్ల జిల్లా తీర ప్రాంతాల్లో పెద్ద ఎత్తున కోడి పందేలు జరిగాయి. రేపల్లె, వేమూరు నియోజకవర్గాల్లో పందెం రాయుళ్ల కోసం నిర్వాహకులు భారీగా బరులు ఏర్పాటు చేశారు. జనాల కోలాహలం మధ్య కత్తులు కట్టి కోడిపుంజులు తలపడుతున్నాయి. ఈ ప్రక్రియలో లక్షల్లో నగదు చేతులు మారుతుండటం గమనార్హం.

మరికొన్ని చోట్ల పందెం రాయుళ్లను ఆకర్షించేందుకు నిర్వాహకులు బైక్‌లను బహుమతులుగా పెట్టారు. కంకిపాడులో భారీ స్థాయిలో కోడిపందేల బరులు ఏర్పాటు చేశారు. జబర్దస్త్ ఫేం రాకెట్ రాఘవ పందేలకు హాజరై సందడి చేశారు. ముగ్గుల పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ఏపీలో జరుగుతున్న సంబరాల్లో పాల్గొనేందుకు తెలంగాణ వాసులు మూడు నెలల ముందు నుంచే ప్రణాళిక సిద్ధం చేసుకుంటారని ఈ సందర్భంగా ఆయన తెలిపారు .

**వీక్షకులకు గ్యాలరీలు ఏర్పాటు**

గోదారి జిల్లాల్లో కోడిపందేల బరుల వద్ద సందడి వాతావరణం నెలకొంది. పశ్చిమగోదావరి జిల్లా భీమవరం, ఉండి నియోజకవర్గ పరిధిలో కోడి పందాలు, జూదం జోరుగా సాగుతున్నాయి. కోడి పందేలు వేసేందుకు పందెం రాయుళ్ళ బరులకు క్యూకట్టగా, కోడి పందేలను మించి జూద క్రీడలు జోరుగా సాగాయి. ఏలూరు జిల్లా నూజివీడు సమీపంలోని మీర్జాపురంలో మినీ స్టేడియంను తలపించేలా బరిని ఏర్పాటు చేశారు. వీక్షకులకు సౌకర్యవంతంగా ఉండేలా గ్యాలరీలను ఏర్పాటు చేశారు. అదే విధంగా నిడదవోలు నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామాల్లో భారీ స్థాయిలో కోడిపందేలు ప్రారంభమయ్యాయి. పెద్దఎత్తున పందెం డబ్బులు చేతులు మారాయి. కోడి పందేలు చూసేవారి కోసం నిర్వాహకులు ఎల్ఈడీ తెరలను ఏర్పాటు చేశారు. అనకాపల్లి జిల్లా పాయకరావుపేట నియోజకవర్గంలో భారీ టెంట్లు, విద్యుత్ వెలుగులతో భారీ ఎత్తున బరులు ఏర్పాటుచేశారు. కోడిపందాలు చూసేందుకు ప్రత్యేక రుసుముతో పాస్‌లు తీసుకువచ్చారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్వాహకులు బౌన్సర్లను నియమించారు. పురుషులతో పాటు పెద్ద సంఖ్యలో మహిళలను కోడిపందేలను చూడటానికి ఆసక్తి కనబరిచారు.

**రాయలసీమకు విస్తరించిన కోడిపందేలు**

కోడిపందేల సంప్రదాయం రాయలసీమకు సైతం విస్తరించింది. కడప జిల్లా వేంపల్లెలోని పాములూరు రహదారి సమీపంలో మొట్టమొదటి సారిగా కోడి పందేల బరిని ఏర్పాటు చేయడంతో ప్రజలు భారీ సంఖ్యలో చేరుకొని కోడి పందేలు తిలకించారు. ఎర్రగుంట్ల మండలం చిలమకూరు గ్రామ సమీపంలో కోడిపందేలు జోరుగా సాగాయి. పందెంరాయుళ్ల మధ్య లక్షల రూపాయలు చేతులు మారాయి. సంప్రదాయ ముసుగులో కోళ్లకు కత్తులు కట్టి పెద్ద ఎత్తున హింసకు పాల్పడంపై పలువురు జంతుప్రేమికులు, సామాజికవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిన్నటి వరకు చట్ట వ్యతిరేక జూదాలు, కోడిపందాలు నిర్వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించిన పోలీస్, రెవెన్యూ అధికారులు నేడు మొహం చాటేశారని విమర్శలు చేస్తున్నారు.

"ఉమ్మడి కృష్ణాజిల్లాలో ఇంత భారీ ఎత్తున కోడి పందేలను నిర్వహించడం ఇదే మొదటి సారి. మేమంతా ఈ సంక్రాంతి పండుగను చాలా ఆనందంగా చేసుకుంటున్నాం. ఇక్కడ చిన్నపిల్లలు ఆడుకునేందుకు అన్ని రకాల సౌకర్యాలను ఇక్కడ ఏర్పాటు చేయడం అభినందనీయం"-స్థానికులు

## మదనపల్లె రహదారులకు మహర్దశ

## తగ్గిన దూరాభారం



మదనపల్లె వాసులు తిరుపతి, రాయచోటి, అనంతపురం వెళ్లాలంటే ప్రయాణం ఒకప్పుడు నరకప్రాయంగా ఉండేది. సరైన రహదారి వ్యవస్థ లేక ప్రజలు అవస్థలు పడేవారు. ఇప్పుడు ఆ పరిస్థితులు మారిపోయాయి. మదనపల్లె కేంద్రంగా ఏర్పడిన అన్నమయ్య జిల్లాలో జాతీయ రహదారులకు మహర్దశ వచ్చింది. కేంద్ర ప్రభుత్వ నిధులతో జాతీయ రహదారులు అద్భుతంగా తయారయ్యాయి.

**మదనపల్లె నుంచి పీలేరుకు:**

మదనపల్లె నుంచి పీలేరుకు 55.90 కిలోమీటర్ల రహదారి నిర్మాణానికి రూ.1,577 కోట్లు ఖర్చు చేశారు. పీలేరు నుంచి తిరుపతి సమీపంలోని చెర్లోపల్లె వరకు 38.17 కిలోమీటర్ల దూరం ఉండగా 18.10 కిలోమీటర్ల రహదారి నిర్మాణాన్ని రూ.360 కోట్లతో పూర్తి చేశారు. ఈ రహదారి పూర్తయినప్పటి నుంచి మదనపల్లె, పరిసర మండలాల నుంచే కాకుండా కర్ణాటక రాష్ట్రం నుంచి తిరుపతికి వెళ్లే ప్రయాణికులు, వాహనాల సంఖ్య కూడా భారీగా పెరిగింది.

**2.30 గంటల్లో తిరుపతి చేరుకునేలా:**

మదనపల్లె-తిరుపతి రహదారి ప్రారంభం కావడంతో రవాణా సౌలభ్యం పెరిగింది. గతంలో తిరుపతి వెళ్లాలంటే 3.30 గంటల సమయం పట్టేది. ఇప్పుడు 2.30 గంటల్లోనే తిరుపతికి చేరుకునేలా మారింది. సత్యసాయి జిల్లాకు సులువుగా మదనపల్లె నుంచి ములకల చెరువు రోడ్డు విస్తరణ కోసం 40.46 కిలోమీటర్లకు గాను రూ.342.91 కోట్లు కేటాయించి పనులు పూర్తి చేశారు. దీంతో మదనపల్లె నుంచి సత్యసాయి జిల్లాకు వెళ్లేందుకు రవాణా సౌలభ్యం పెరిగింది.

రాయచోటి నుంచి చాగలమర్రి ప్రాంతానికి జాతీయ రహదారి నిర్మాణానికి రూ.1,250 కోట్లతో పనులు చేపట్టారు. రాయచోటి నుంచి వేంపల్లె వరకు రూ.250 కోట్లు ఖర్చు పెట్టి రోడ్ల నిర్మాణాలు అద్భుతంగా తీర్చిదిద్దారు. దీంతో వైఎస్సార్ కడప జిల్లాకు వెళ్లే మార్గం పూర్తయింది. రాయచోటి నుంచి చిత్తూరు వెళ్లే జాతీయ రహదారి పనులు జరుగుతున్నాయి. జిల్లాలోని మదనపల్లె, పీలేరు, రాయచోటి పరిధిలో రాచమార్గాలుగా మారడంతో రవాణా సౌకర్యాలు పెరగడంతో పాటు మదనపల్లెలోని హార్సిలీ హిల్స్‌కు కూడా పర్యాటకులు పెరుగుతున్నారు.

**రేపు ప్రారంభం కానున్న కాజా-గొల్లపూడి బైపాస్:**

విజయవాడ పశ్చిమ బైపాస్‌లో కాజా నుంచి గొల్లపూడి, ఏలూరు వైపు (ఒకవైపు) వెళ్లే వాహనాలను సంక్రాంతి సందర్భంగా ఈ నెల 15 (గురువారం) నుంచి అనుమతించనున్నారు. ట్రయల్ రన్ కింద ద్విచక్ర వాహనాలు, కార్లు, బస్సులు, లారీలు ఇలా అన్ని రకాల వాహనాలు బైపాస్‌లో ప్రయాణించేందుకు అవకాశం కల్పించనున్నారు. ఈ మేరకు జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్‌హెచ్ఏఐ) అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. బుధవారం బైపాస్‌ను ఒకసారి పరిశీలించి గురువారం నుంచి వాహనాలను అనుమతించేందుకు సిద్ధమయ్యారు. దీంతో చెన్నై, గుంటూరు వైపు నుంచి వచ్చే వాహనాలు కాజా టోల్‌గేట్ దాటిన తర్వాత పశ్చిమ బైపాస్‌లోకి వచ్చి గొల్లపూడి మీదుగా చిన్నఅవుటపల్లి వరకు వెళ్లి, అక్కడ ఏలూరువైపు హైవేలోకి చేరుకొని వెళ్లిపోవచ్చు. ఇప్పటికే గొల్లపూడి నుంచి చిన్నఅవుటపల్లి మీదుగా వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయి. గురువారం కాజా వైపు నుంచి వచ్చే వాహనాలు నేరుగా ఏలూరువైపు వెళ్లొచ్చు.

**గుంటూరు వైపు నుంచి వచ్చే వాహనాల కోసం**

అలాగే గుంటూరు వైపు నుంచి వచ్చే వాహనాలు ఈ బైపాస్‌లో గొల్లపూడి వద్ద విజయవాడ-హైదరాబాద్ హైవేలోకి చేరుకొని హైదరాబాద్ వైపు వెళ్లిపోవచ్చు. దీంతో గుంటూరు వైపు నుంచి వచ్చే వాహనాల్లో ఏలూరు, హైదరాబాద్ వెళ్లే వాహనాలేవీ విజయవాడ నగరంలోకి రావాల్సిన అవసరం ఉండదు. అయితే ఈ పశ్చిమ బైపాస్‌లో గొల్లపూడి వైపు నుంచి వచ్చే వాహనాలకు మాత్రం ప్రస్తుతం కాజా వరకు వచ్చేందుకు అవకాశం లేదని ఎన్‌హెచ్ఏఐ అధికారులు తెలిపారు. మధ్యలో కొన్ని చోట్ల పనులు జరుగుతున్నాయని అధికారులు తెలిపారు. ఆ వాహనాలకు ప్రస్తుతం అనుమతి ఉన్నట్లే గొల్లపూడి వైపు నుంచి వచ్చేటప్పుడు కృష్ణా నది పై వంతెన, సీడ్ యాక్సెస్ రోడ్డు దాటిన తర్వాత మంగళగిరి-మందడం రోడ్డులోకి చేరుకొని సచివాలయం, హైకోర్టు వైపు వెళ్లొచ్చని తెలిపారు.

## హరిత ఇంధన ఉత్పత్తికి గ్రీన్‌సిగ్నల్

-మొదటిపేజీ తరువాయి

కాకినాడలో హరిత అమ్మోనియా ప్లాంట్ ఏర్పాటుకు ముందుకొచ్చింది. గ్రీన్ అమ్మోనియాను ఎరువుల తయారీతో పాటు షిప్పింగ్ ఇంధనంగా కూడా వినియోగిస్తారు. తొలిదశలో ఏడాదికి టన్ను ఉత్పత్తి సామర్థ్యంతో ఈ ప్లాంట్‌ను ప్రారంభిస్తారు. 2030 నాటికి ఏడాదికి సుమారు 5 టన్నులకు విస్తరించనున్నారు. ఏడాదికి టన్ను గ్రీన్ హైడ్రోజన్‌ను కూడా ఉత్పత్తి చేయనున్నారు. ఈ ఏడాది నుంచే ఉత్పత్తి ప్రారంభించాల్సి ఉండగా మార్కెట్ అన్వేషణకు జాప్యం జరిగింది. జర్మనీ కంపెనీతో తాజాగా ఒప్పందం చేసుకుంది. సంస్థ ద్వారా సుమారు 1,100 మందికి వరకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. సాధారణంగా అమ్మోనియాను (ఎన్‌హెచ్3) సహజ వాయువు (మీథేన్‌) ఉపయోగించి తయారు చేస్తారు. దీనివల్ల వాతావరణంలోకి కార్బన్ డయాక్సైడ్ విడుదలవుతుంది. కానీ, ఎటువంటి పర్యావరణ హాని ఉండదు. 100% పునరుత్పాదక ఇంధన వనరుల (సౌర, పవన విద్యుత్) ద్వారా తయారు చేసే అమ్మోనియాను 'గ్రీన్ అమ్మోనియా' అంటారు. గ్రీన్ అమ్మోనియా తయారీలో ప్రధానంగా రెండు దశలు ఉంటాయి. విద్యుద్విశ్లేషణ పునరుత్పాదక విద్యుత్‌ను ఉపయోగించి నీటి (హెచ్2ఓ) నుంచి 'గ్రీన్ హైడ్రోజన్'ను వేరు చేస్తారు. హేబర్-బాష్ ప్రక్రియ గాలి నుంచి సేకరించిన నత్రజనిని పైన తయారైన గ్రీన్ హైడ్రోజన్‌తో కలిపి అధిక పీడనం వద్ద అమ్మోనియాగా మారుస్తారు.

**ముఖ్య ప్రయోజనాలు :**

పర్యావరణ హితం: దీని తయారీలో కార్బన్ ఉద్గారాలు విడుదల కావు.

ఇంధన ప్రత్యామ్నాయం: పెట్రోల్, డీజిల్‌లకు బదులుగా రైళ్లు, ఓడలు, విమానాల్లో దీనిని ఇంధనంగా వాడవచ్చు.

ఎరువుల తయారీ: వ్యవసాయ రంగంలో పర్యావరణ హితమైన ఎరువుల తయారీకి ఇది కీలకం.

హైడ్రోజన్ రవాణా: హైడ్రోజన్‌ను నేరుగా రవాణా చేయడం కష్టం, కాబట్టి దానిని అమ్మోనియా రూపంలో సులభంగా నిల్వ చేసి దూర ప్రాంతాలకు పంపవచ్చు.

ఇతర ఒప్పందాలు :

ఎగుమతి ఒప్పందాలు: జనవరి 2026లో, హైదరాబాద్‌కు చెందిన ఏఎం గ్రీన్ అమ్మోనియా సంస్థ జర్మనీకి చెందిన యూనిపర్ కంపెనీతో ఏటా 5 లక్షల టన్నుల గ్రీన్ అమ్మోనియాను ఎగుమతి చేసేందుకు భారీ ఒప్పందం కుదుర్చుకుంది.

శ్రీకాకుళం మూలపేట: మూలపేట పోర్టు సమీపంలో కూడా సుమారు రూ. 10,000 కోట్ల పెట్టుబడితో గ్రీన్ అమ్మోనియా ప్లాంటు ఏర్పాటుకు ఒప్పందాలు జరిగాయి.

జాతీయ లక్ష్యం: భారత ప్రభుత్వం 2030 నాటికి 5 మిలియన్ మెట్రిక్ టన్నుల గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తిని లక్ష్యంగా పెట్టుకుంది. దీనికి అనుగుణంగా గ్రీన్ అమ్మోనియా తయారీకి ప్రత్యేక రాయితీలు కల్పిస్తోంది.

## ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ దంపతులను మర్యాదపూర్వకంగా కలిసిన శిరివెళ్ళ నూతన సీఐ





**ఆళ్లగడ్డ జనవరి 14 ప్రజా జ్యోతి న్యూస్ :** సిరివెళ్ల మండల సర్కిల్ స్టేషన్ కు నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన డి, రాము ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ భార్గవ్ రామ్ దంపతులను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛానందించి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ భార్గవ్ రామ్ దంపతులు నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్ డి, రాము కి అభినందనలు తెలియజేస్తూ, సిరివెళ్ల మండల పరిధిలో అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా చూసుకోవాలి అని, ప్రజలందరితో ఫ్రెండ్లీ పోలీస్ గా మెలగాలని ప్రజల సమస్యలన్నీ తీర్చాలని తెలియజేశారు.

## టిడిపి కార్యకర్త భార్య అనారోగ్యంతో మృతి.

### నివాళులర్పించిన టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కరుణం రామ్మోహన్ చౌదరి..





**కంబదూరు జనవరి:14(ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్,:** కంబదూరు మండల కేంద్రం నందు ఉన్న టిడిపి కార్యకర్త అంగిడి అబ్దుల్, భార్య సలీమాబి,అనారోగ్యంతో బుధవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కరణం రామ్మోహన్ చౌదరి, మృతురాలి నివాసానికి వెళ్లి ఆమె భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చి తన ప్రగాఢ సానుభూతి ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మాజీ ఉపసర్పంచ్ షఫీ, యంగ్ ఇండియా భాష, మండల మైనారిటీ సెల్ అధ్యక్షుడు కార్పెంటర్ మెహబూబ్, మండలడీలర్ల సంఘం అధ్యక్షుడు రఫీ, మహబూబ్ బాషా, గుండ్లపల్లి చాందు,తదితరులు పాల్గొన్నారు.

## 49 వ సారి రక్తదానం చేసిన సి ఆర్ ఎంటి ఎన్. కొండయ్య



**చాగలమర్రి ప్రజా జ్యోతి న్యూస్ జనవరి 14 :** చాగలమర్రి మండల ఎంఈఓ కార్యాలయంలో సి ఆర్ ఎం టి గా విధులు నిర్వహిస్తున్న ఎన్ కొండయ్య ప్రొద్దుటూరు లోని దీపిక హార్ట్ కేర్ సెంటర్ సింగం భాస్కర్ రెడ్డి హాస్పిటల్ నందు పి బాలిరెడ్డి అనే పేషెంట్ కు రక్తం అవసరమై ఉండడంతో సమాచారం అందుకున్న కొండయ్య ప్రొద్దుటూరు హాస్పిటల్ కి వెళ్లి పేషెంట్ కి రక్తదానం చేయడం జరిగింది. ఇతను ఇలా రక్తదానం చేయడం ఇది 49 వ సారి. రక్తదానం చేయడం వల్ల ఒక నిండు ప్రాణం ను బ్రతికించిన వారవుతామని సి ఆర్ ఎం టి కొండయ్య తెలిపారు. ఇతను ఒక అంధుడు. అయినప్పటికిని ఎవరికైనా అత్యవసర సమయంలో రక్తదానం అవసరమైనప్పుడు కాదనకుండా ఇతను రక్తదానం చేయడం జరుగుతుంది. తన జీవితంలో 50 సార్లు రక్తదానం చేసి రికార్డు నెలకొల్పాలని కృత నిశ్చయంతో తాను ఉన్నానని కొండయ్య తెలిపారు. ఈ విధంగా ఇతను చేస్తున్న మంచి పనికి గ్రామస్తులు మరియు ఎంఈఓ ఆఫీస్ సిబ్బంది ఇతన్ని అభినందించడం జరిగింది.

## ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్షులుగా వంకదార శ్రీనివాసులు.



**రుద్రవరం ప్రజా జ్యోతి న్యూస్ జనవరి 14 :** రుద్రవరంలోని శ్రీ వాస వి ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్షులుగా వంకదార శ్రీనివాసులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.శ్రీ వాసవి ఆర్యవైశ్య సంఘం నూతన కమిటీ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. సంఘం నూతన అధ్యక్షుడిగా వంకదారి శ్రీనివాసులు బాధ్యతలు స్వీకరించగా, ఉపాధ్యక్షుడిగా నల్లగట్ల వెంకటేశ్వర్లు (క్లాత్), కోశాధికారిగా నల్లగట్ల వెంకట సత్య నారాయణ, మరియు కార్యదర్శిగా పాలూరు వెంకట సుబ్రహ్మణ్యం రావు లను ఎంపిక చేశారు. గౌరవ సలహాదారులుగా ఎల్.వి. రంగనాయకులు, గంగిశెట్టి తిమ్మయ్య, చోళవేటి వెంకట శెట్టి వ్యవహరిస్తారు. కమిటీ సభ్యులుగా బైసాని నాగేశ్వరరావు, నల్లగట్ల సుబ్బనరసయ్య, మల్లెల ప్రసాద్, నల్లగట్ల వెంకట సుబ్బనరసయ్య, బింగుమల్ల సురేష్, జూటూరు మోహన్ కృష్ణ , బోనగిరి కృష్ణమూర్తి, ఈపూరి రమణ, సగలా రామాంజనేయులు, రాచమడుగు సతీష్, మరియు బింగుమల్ల నాగేంద్రలు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు శ్రీనివాసులు మాట్లాడుతూ, వాసవి మాత ఆశీస్సులతో సంఘ సభ్యులందరి సహకారంతో, ఎటువంటి పక్షపాతం లేకుండా దేవాలయ అభివృద్ధికి మరియు సంఘం బలోపేతానికి తన శాయశక్తులా కృషి చేస్తానని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం , ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

# ఎటపాక వైటీసీలో మిన్నంటిన సంక్రాంతి సంబురాలు

### ముగ్గుల హరివిల్లుగా మారిన శిక్షణ కేంద్రం

### వైభవంగా భోగి మంటలు..

**ఎటపాక,జనవరి 14 ,ప్రజాజ్యోతి:** ఎటపాక మండల కేంద్రంలోని యూత్ ట్రైనింగ్ సెంటర్ (వైటీసీ) బుధవారం పండుగ శోభను సంతరించుకుంది. తెలుగువారి పెద్ద పండుగ సంక్రాంతిని పురస్కరించుకుని విద్యార్థులు,సిబ్బంది కలిసి గ్రామీణ సంస్కృతి ఉట్టిపడేలా వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు.వేకువజామునే విద్యార్థులు ఉత్సాహంగా భోగి మంటలు వేసి పండుగను ప్రారంభించారు.వైటీసీ ప్రాంగణ మంతా రంగురంగుల ముగ్గులు,గొబ్బెమ్మలతో ఒక హరివి ల్లుగా మారిపోయింది. విద్యార్థులు తమ ప్రతిభను చాటుతూ వేసిన ముగ్గులు చూపరులను విశేషంగా ఆకట్టుకున్నాయి.గ్రామీణ వాతావరణాన్ని ప్రతిబింబించేలా నిర్వహించిన ఈ సంబురాలు అటు విద్యార్థుల్లో,ఇటు అధ్యాపకుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపాయి.ఈ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న వైటీసీ మేనేజర్ రవితేజ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..నేటి యువత ఆధునికతతో పాటు మన భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలను గౌరవించాలని ,సంస్కృతిని కాపాడుకోవాలని కోరారు. పండుగలు మన మధ్య ఐక్యతను,సోదర భావాన్ని పెంపొందిస్తాయని,విద్యార్థుల్లో మన వారసత్వం పట్ల అవగాహన కల్పించేందుకే ఇలాంటి వేడుకలు నిర్వహిస్తున్నామని ఆయన పేర్కొన్నారు.అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.



ఈ సంబురాల్లో అధ్యాపకులు చరణ్, దుర్గ, శ్రీకాంత్, కావ్య, స్వప్న, సుధారాణి, దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆటపాటలతో, కోలాటాలతో అలరించారు. వైటీసీలో జరిగిన ఈ సంక్రాంతి సంబురాలు విద్యార్థుల్లో సాంస్కృతిక స్ఫూర్తిని, ఉల్లాసాన్ని నింపాయని నిర్వాహకులు హర్షం వ్యక్తం చేశారు

# ఉపాధి హక్కును హరించే'జీరామ్‌జీ' బిల్లు రద్దు చేయాలి

### వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు శ్రీరాములు

**తుగ్గలి జనవరి 14 (ప్రజా జ్యోతి) :** తుగ్గలి మండల పరిధిలోని ఉప్పర్ల పల్లె గ్రామంలో'జీ--రామ్--జీ'పథకాన్ని అమలు చేయాలనే జీవోను భోగి మంటలలో వేసి నిరసన తెలిపారు,కేంద్ర బీజేపీ ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ను రద్దు చేస్తూ, ఉపాధిని హరించే 'జీ--రామ్--జీ అనే నూతన బిల్లును లోక్‌సభలో బలవంతంగా ఆమోదింపజేసిందని వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు శ్రీరాములు, మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం గ్రామీణ పేదలు, వ్యవసాయ కార్మికులు, కూలీలకు చేసిన నమ్మకద్రోహమన్నారు. ఇది దేశ ప్రజాస్వామ్య చరిత్రలో మరో చీకటి రోజని మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం ప్రజల పోరాటాల ఫలితంగా సాధించుకున్నామన్నారు. ఈ చట్టం ప్రకారం పని అడిగితే పని ఇవ్వాల్సిందేనని చట్టంలో ఉందని అలాంటి హక్కు గల చట్టాన్ని రద్దు చేసి, ఉపాధిని కేంద్ర ప్రభుత్వ ఇచ్చే భిక్షగా మార్చడం ఈ బిల్లులోని అసలు ఉద్దేశ్యమని తెలియజేశారు. ఈ బిల్లును పార్లమెంటులో చర్చ లేకుండా ప్రజాస్వామ్య సంప్రదాయాలను తుంగలో తొక్కి ఆమోదించారని విమర్శించారు.ప్రతిపక్షాలకు మాట్లాడే సమయం ఇవ్వకుండా బిల్లును ఆమోదించారని ఆయన విమర్శించారు. ప్రతిపక్షాలు సెలక్ట్ కమిటీకి పంపాలన్న డిమాండ్ ను తిరస్కరించారన్నారు. గాంధీ పేరు భరించలేని శక్తులే, ఆయన ఆలోచనలతో రూపుదిద్దుకున్న ఉపాధి హక్కును హత్య చేశాయని, 'జీ--రామ్--జీ' పేరుతో తెచ్చిన కొత్త చట్టం ద్వారా ఉపాధి హామీని హక్కు నుంచి తీసేసి, కేంద్ర ప్రభుత్వ దయపై ఆధారపడే పథకంగా దిగజార్చారని ఆయన విమర్శించారు. రైతాంగ ఉద్యమం ఇచ్చిన స్ఫూర్తితో పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఉపాధి హక్కు రక్షణ కోసం ట్రేడ్ యూనియన్లు, రైతు సంఘాలు, ప్రజా సంఘాలు, ప్రజాస్వామ్యవాద శక్తులతో గ్రామీణ పేదల ఉపాధి హక్కును కాపాడేందుకు ఐక్య ఉద్యమాలు ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్మికులు నాగేంద్ర, నారాయణ, నాగరాజు, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.



# పొల్లూరు గ్రామంలో ఘనంగా సంక్రాంతి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం






### భోగి,సంక్రాంతి,కనుమ సందర్భంగా మూడు రోజుల పాటు ఐదు మ్యాచ్‌లు

**మోతుగూడెం,జనవరి 14 (ప్రజాజ్యోతి):** పొల్లూరు గ్రామంలో భోగి, సంక్రాంతి, కనుమ పండుగలను పురస్కరించుకుని నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్‌ను ఘనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ఏపీ జెన్‌కో ఎస్సీ చిన్న కామేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరై టోర్నమెంట్‌ను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎస్సై నజీర్ హుస్సేన్, ఎంపీటీసీ వేగి నాగేశ్వరరావు (చిన్న), గ్రామ సర్పంచ్ ఆకేటి సీత, ఏపీ జెన్‌కో స్పోర్ట్స్ సెక్రటరీ రాఘవన్,సతీష్ కుమార్ పాల్గొన్నారు. అలాగే చింతూరు మండలం టీడీపీ అధ్యక్షులు, ప్రముఖ ఆయుర్వేద వైద్యులు డా. జమాల్ ఖాన్ టోర్నమెంట్‌ను ఉద్దేశించి క్రీడాకారులకు ప్రోత్సాహంగా రూ.10 వేలు నగదు విరాళంగా అందజేశారు.పొల్లూరు గ్రామంలో మూడు రోజుల పాటు ఐదు మ్యాచ్‌లుగా ఈ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించనున్నారు . గ్రామ యువతతో పాటు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొంటున్నారు. క్రీడల ద్వారా యువతలో స్నేహభావం, క్రీడాస్ఫూర్తి పెంపొందుతుందని వక్తలు పేర్కొన్నారు.టోర్నమెంట్ ప్రారంభ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఎం. శివ,వేపకాయల శ్రీను,ఎస్టిడి శ్రీను, ఎం ఆర్ వి రమణ, సిహెచ్ రమేష్, ఏవీఎన్ కామేష్, జె. వెంకటేష్, కే. వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా టోర్నమెంట్ నిర్వహణకు సహకరించిన గ్రామ పెద్దలు, దాతలకు క్రీడాకారులు మరియు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

# ఉపాధి హామీ జీ రాం జి చట్టం జీఓ కాఫీ లను సీపీయం పార్టీ ఆధ్వర్యంలో భోగి మంటల లో దగ్ధం : సీపీయం

**డోన్ ప్రజా జ్యోతి :** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం కొనసాగించాలని 2025లో తెచ్చిన నూతన జీ రాం జి చట్టాన్ని రద్దు చేయాలని సంక్రాంతి పండగ రోజు భోగి మంటల్లో బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన చట్టాం జీవో కాపీని దగ్ధం చేయడం జరుగుతుందని సీపీయం పార్టీ పట్టణ కార్యదర్శి నక్కిశ్రీకాంత్, ఐద్వా నాయకురాలు షేమిమ్ బేగం, డివైఎఫ్ఐ మండల కార్యదర్శి నక్కి హరి తెలిపారు.బుధవారం పట్టణంలో సీపీయం పార్టీ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం కొనసాగించాలని, జి రామ్ జి చట్టం రద్దు చేయాలని కేంద్రం లోని బిజెపి ప్రభుత్వం 2025లో తీసుకొచ్చిన నూతన జీ రాం జి చట్టాం జీవో కాఫీలను దగ్ధం చేయడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం 2005లో వామపక్షాల బలంతో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం తీసుకురావడం జరిగినదని ఇవి పేదలకు వరం లాంటిదని అన్నారు. మనిషికి గుండె ఎంత అవసరమో పేదలకు శ్రామికులకు కష్టజీవులకు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం అంతా అవసరమని వాటిని కాపాడుకునే బాధ్యత మన అందరిపై ఉందని తెలిపారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుంచి నేటి వరకు ప్రజలకు ఇచ్చిన హామీ ఏ ఒక్కటి అమలు చేయకపోగ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాని సక్రమంగా అమలు చెయ్యకపోగా నిధులు తగ్గిస్తూ ఆంక్షలు విధిస్తూ ఏకంగా 2025లో మహాత్మా గాంధీని చంపిన వ్యక్తి జి రామ్ జి పేరుతో చట్టంలో ఉన్న అంశాలన్నీ సవరిస్తూ కేంద్రం 60 శాతం నిధులు ఇస్తామని మిగతా 40 శాతం నిధులు రాష్ట్ర ప్రభుత్వాలు భరాయించాలని రాష్ట్రాలపై పెత్తనం చెలాయిస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం నోరు మెదపకపోవడం ఏమిటని వారు రాష్ట్ర ప్రభుత్వాన్నిప్రశ్నించారు. రైతులకు గిట్టుబాటు ధర లేదు చదువుకున్న యువతీ యువకులకు ఉద్యోగాలు లేవు ఉన్న ప్రభుత్వ రంగాలన్నీ ప్రైవేటీకరణ చేస్తున్నారు పని చేసుకోవడానికి గ్యారెంటీ లేదు అనివారు ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేటు వ్యక్తులకు రుణమాఫీ చేసిన విధముగా రైతులకు రుణమాఫీ చేయాలని కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను అమలు చేయాలని ఉపాధి శ్రామికులకు 200 రోజులు పని దినాలు కల్పించాలని పెరిగిన ధరలకు అనుకూలంగా రోజు వేతనం 700 ఇవ్వాలని పనులు అడిగిన వారందరికీ పనులు చూపాలని జాబు కార్డు లేని వారందరికీ జాబు కార్డులు మంజూరు చేయాలని మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలని వారు డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గోపాల్, లక్ష్మీ నారాయణ, సిరినా, బీబీ, మాధవి, ఇర్ఫాన,సయ్యద్ వలి, రంగస్వామి,లక్ష్మీ దేవి, తదితరులు పాల్గొన్నారు.



# మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా కొనసాగించాలి

## సిఐటియు డిమాండ్

**డోన్ ప్రజాజ్యోతి :** కేంద్రంలో నరేంద్ర మోడీ నాయకత్వం లోని బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని తెలుగుదేశం కూటమి ప్రభుత్వాలు కార్మిక కర్షక ఉద్యోగ ప్రజా వ్యతిరేక విధానాలు విడనాడాలని కోట్లాది కార్మిక కుటుంబాలను చీకటి పాలు చేసే కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని అదేవిధంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ధ్వంసం చేసి భారత జాతిపిత మహాత్మా గాంధీ పేరుని తొలగించి విబిజి రామ్ జీ పేరుతో తెచ్చిన చట్టాన్ని ఉపసంహరించుకోవాలని సిఐటియు పట్టణ అధ్యక్ష కార్యదర్శులు బి.మాణిక్యం శెట్టి,టి.శివరాంసిఐటియు మండల కో కన్వీనర్ బి.నాగమద్దయ్య కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. సిఐటియు రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా బుధవారం పాత బస్టాండ్ గాంధీ సర్కిల్ నందు కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ ల అమలు జీవో ప్రతులను అదేవిధంగా ఉపాధి పథకం విబిజి రామ్ జీ చట్టాల జీవో ప్రతులను భోగి మంటల్లో దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ దాదాపు 50 కోట్ల కార్మిక కుటుంబాల జీవితాలను చీకటి పాలు చేసే లేబర్ కోడ్స్ అమలు కోసం కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడమే గాక ఇది స్వాతంత్ర్యం తరువాత కార్మిక వర్గ ప్రయోజనార్థం చేపట్టిన సంస్కరణలలో భాగమని నరేంద్ర మోడీ మాయమాటలతో మభ్య పెట్టడం సిగ్గుచేటు అన్నారు. ఈ చీకటి చట్టాల అమలు బడా పెట్టుబడిదారీ వర్గాలకు వరం లాంటిదని కార్మిక వర్గానికి శాపం లాంటిదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడున్న 44 కార్మిక చట్టాలు కల్పిస్తున్న కనీస సౌకర్యాలు,హక్కులను సైతం అధికారికంగా కాల రాయడమేనని పారిశ్రామిక కార్పొరేట్ వర్గాల దాడికి శ్రామిక కార్మిక వర్గాలను బలి పశువులు చేయడానికి గ్రీన్ సిగ్నల్ ఇవ్వడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. చికాగో అమరవీరుల పోరాట స్ఫూర్తితో ప్రపంచ కార్మికులు ఏకమై సాధించుకున్న 8 గంటల పని విధానం ప్రపంచ వ్యాప్తంగా అమలులో ఉన్నదని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం మాత్రం మోడీ చెప్పిందే తడవుగా 8 గంటల పని విధానాన్ని కాలరాసి 13 గంటల పని విధానాన్ని అమలు చేయడానికి పూనుకోవడం కార్మికులకు ఎలాంటి హక్కులు లేకుండా వేతనాలను పెంచకుండా ఇచ్చిందే తీసుకోవాలనడం సమ్మె చేసే హక్కు లేకుండా యూనియన్ పెట్టుకోవాలంటే లేనిపోని షరతులను పెట్టి కార్మికులను కార్మికుల సంక్షేమాన్ని విస్మరించి కార్మికులను నయా బానిసలుగా చేస్తూ పెట్టుబడిదారీ కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేసే విధానాలను అవలంబించడం లాంటి మోడీ బాబు చర్యలను సిఐటియు గా తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. వీటిని వ్యతిరేకిస్తూ గత ఎనిమిది సంవత్సరాల నుండి వరుసగా సార్వత్రిక సమ్మెలతో సహా భారత కార్మిక వర్గం అనేక రకాలుగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తుండడంతో వాటి అమలుకు సాహసించని కేంద్ర ప్రభుత్వం అదును చూసి బీహార్ అసెంబ్లీ ఎన్నికలు ముగిసిన వెంటనే అమలుకు నిర్ణయించడం మోడీ కుటీలత్వానికి నిదర్శనం అన్నారు. మరోవైపు దేశం అభివృద్ధి చెందాలంటే పల్లె ప్రాంతాలు అభివృద్ధి చెందాలని గ్రామీణ ప్రాంతంలో ఉన్న ఏకైక పథకం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకమని దీనిని నిర్వీర్యం చేయడం కోసం గత 12 సంవత్సరాల కాలంగా అరకొరగా నిధులు కేటాయిస్తూ వచ్చిన కేంద్ర ప్రభుత్వం పూర్తిగా ఎత్తివేయాలన్న దురుద్దేశంతో ఉపాధి పథకాన్ని ధ్వంసం చేసి ఏకంగా జాతిపిత మహాత్మా గాంధీ పేరును కూడా తొలగించి విబిజి రామ్ జీ అనే పేరు పెట్టడానికి సాహసించడం గాడ్సే వారసులకు తగదని సిఐటియు గా దీనిని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని రాబోవు కాలంలో తగిన మూల్యం తప్పకుండా చెల్లించుకుంటారని ఏది ఏమైనా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా కొనసాగించాలని విబిజి రామ్ జీ పేరును తొలగించాలని డిమాండ్ చేశారు. వాస్తవానికి కేంద్ర ప్రభుత్వం 90 శాతం నిధులు కేటాయించాల్సి ఉండగా కేవలం 60 శాతం మాత్రమే ఇస్తామని 40 శాతం రాష్ట్రాలు భరించాలని చెప్పడం పనులు ఎప్పుడు మొదలు పెట్టాలో కేంద్రమే నిర్ణయిస్తుందని రాష్ట్రాలకు ఎలాంటి హక్కులు లేవని చెప్పడం చాలా దుర్మార్గమని ఇది ఫెడరల్ వ్యవస్థను దెబ్బ తీయడమేనన్నారు 200 రోజులు పని దినాలు కల్పించి 600 రూపాయల రోజువారి వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. సంపూర్ణ మెజారిటీ ఉన్నదని నిరంకుశంగా వ్యవహరిస్తే నరేంద్ర మోడీ చంద్రబాబు నాయుడు కార్మిక కర్షక ఉద్యోగ ప్రజా ద్రోహులుగా చరిత్రలో నిలిచిపోతారని రాబోవు కాలంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వాలకు కార్మికులు కర్షకులు ఉద్యోగులు ప్రజలే సరైన సమయంలో బుద్ధి చెప్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ కోశాధికారి యు.శ్రీనివాసులు,మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కుల్లాయప్ప, నాగేశ్వరరావు,దేవదానం, ఆవులయ్య, చంద్ర,మద్దయ్య,రామంజి, రంగనాయకులమ్మ తదితరులు పాల్గొన్నారు.




# భోగిమంటల్లో కార్మిక జీవోలు దగ్ధం






**పత్తికొండ జనవరి 14 ( ప్రజా జ్యోతి) :** పత్తికొండ పట్టణంలో బుధవారం స్థానిక మడ్డి గేరి నందు వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బుజ్జులు , సికామని, ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి చట్టాన్ని మార్చి విబి జి రాంజీ పేరున కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జీవోలను మరియు పట్టణం లోని స్థానిక అంబేద్కర్ సర్కిల్ నందు సిఐటియు మండల కార్యదర్శి ఎం రవిచంద్ర, ఆధ్వర్యంలో 29 చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్లుగా తీసుకువచ్చిన జీవోలను భోగిమంటల్లో దగ్ధం చేశారు. సిపిఎం పార్టీ మండల కార్యదర్శి చక్రాల వెంకటేశ్వర్ రెడ్డి, సిఐటియు మండల కార్యదర్శి ఎం. రవిచం ద్ర, మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో వలసలు వెళ్లకుండా నియంత్రించాలన్న సదుద్దేశంతో వామపక్షాల ఆధ్వర్యంలో చేసిన పోరాటాల వల్ల 2005 లో మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి చట్టం రూపకల్పన చెందిందని అది కాస్త విబి జి రాంజీ పేరుతో పతకంగా మార్చడం అలాగే 29 చట్టాలను రద్దుచేసి చికాగో నగరంలో కార్మికుల రక్తంలో నుం డి పుట్టిన ఎనిమిది గంటల పని విధానాలను రద్దుచేసి నాలు గు లేబర్ కోడ్లుగా తీసుకువచ్చిన జీవోలను మాకు వద్దు అం టూ భోగిమంటల్లో కాల్చి వేయడం జరిగిందని ఇలాంటి జీవో లను కేంద్ర ప్రభుత్వం వెనక్కు తీసుకోకుంటే దేశవ్యాప్తంగా కార్మికులు కర్షకుల ఆధ్వర్యంలో అనేక ఉద్యమాలు చేపట్టడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో హమాలీ వర్కర్స్ యూనియన్ నాయకులు ఉరుకుందు, రామాంజనేయులు, బజారు హమాలీలు గ్రామీణ ఉపాధి హామీ పథకం మహిళలు పాల్గొన్నారు.

# కడప పోలీస్ గ్రౌండ్‌లో అట్టహాసంగా సంక్రాంతి సంబరాలు.

### ఉత్సాహంగా పాల్గొన్న ఎమ్మెల్యే మాధవి రెడ్డి, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి.



**జనవరి 14 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** సంక్రాంతి సంబరాలు–2026 పర్వదినాన్ని పురస్కరించుకుని కడప నగరంలోని పోలీస్ గ్రౌండ్‌లో భోగి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డప్పగారి మాధవి అలాగే టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డప్పగారి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సంబరాల్లో భాగంగా తెలుగు సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా పలు కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. వేడుకల్లో భాగంగా నిర్వహించిన వివిధ రకాల ఆటల పోటీలలో ఎమ్మెల్యే మాధవి అలాగే శ్రీనివాసరెడ్డి స్వయంగా పాల్గొని కార్యకర్తల్లో కొత్త ఉత్సాహాన్ని నింపారు. ముఖ్యంగా సంక్రాంతి సంప్రదాయ క్రీడ అయిన కోడిపందేలలో రెడ్డప్పగారి శ్రీనివాసరెడ్డి ఎంతో ఉత్సాహంగా పాల్గొని సందడి చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. తెలుగువారి అతిపెద్ద పండుగ అయిన సంక్రాంతిని కూటమి కుటుంబ సభ్యులందరితో కలిసి జరుపుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు. ప్రజలందరి ఇళ్లలో సంక్రాంతి లక్ష్మి కటాక్షం ఉండాలని, ఈ పండుగ అందరి జీవితాల్లో సుఖసంతోషాలను నింపాలని ఆకాంక్షించారు. కార్యకర్తలే తమ కుటుంబ సభ్యులని, వారి ఆనందం కోసమే ఇలాంటి వేడుకలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ వేడుకల్లో నియోజకవర్గంలోని ముఖ్య నాయకులు, మహిళా ప్రతినిధులు, మరియు కూటమి పార్టీల అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని సంక్రాంతి సంబరాలను విజయవంతం చేశారు.

# విబి జీ రాశీ జీ స్కీం రద్దు చేయాలి....సిపిఎం



**అనంతసాగరం జనవరి 14, ప్రజా జ్యోతి:** అనం తసాగరం మండలం లోని అనంత సాగరం దీజ కాలని, గిరిజన కాలని, లింగం గుంట, ఆమని చిరివేళ్ల , వెంగంపల్లి, కొత్త పల్లి, వెంకటరెడ్డి పల్లి, మినగలు,శంకర నగ రం, సంజీవ నగరం, సంజీవ నగరం గిరి జన కాలని, మంచాలపల్లి, ప దమటి కంభంపాడు గిరిజన కాలని మండలంలో ఉండే 11 గ్రామలలో భోగి పండుగ సందర్భంగా సిపిఎం పార్టీ మరియు వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో గ్రామాల్లో పేద ప్రజలకు ఉపాధి పనులను దూరం చేసే కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకొని వచ్చిన"విబి జీ రాశీ జీ స్కీం" రద్దు చేయాలని కోరుతూ "విబి జీ రాశీ జీ" స్కీం ప్రతులను భోగి మంటలో వేసి కాల్చడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ అనంతసాగరం మండల కార్యదర్శి అన్వర్ బాషా మాట్లాడుతూ రాష్ట్రాల పై భారం పడేలా విబి జీ రాశీ జీ స్కీం ఉన్నదని పేద ప్రజలకు ఉపాధి పని దూరం చేసే అవకాశయం ఉందని అన్నారు. పేరుకు మాత్రం 125 రోజులు పెంచినట్లు ప్రచారం చేస్తున్నారని పాత చట్టంలో ఉన్న బలమైన అంశాలు అన్ని ఈ స్కీం తొలగించారని అన్నారు. కొత్త విబి జీ రాశీ జీ స్కీం ను రద్దు చేసి పాత మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం అమలుచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటి సభ్యులు రాటకొండ పెంచలనాయుడు,ఖాదర్ వలి,మరియు సీపీఎం పార్టీ మరియు వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు మెడతాటి నరసింహులు,నాగులూరు వెంకటేష్ , యశ్వంత్, ముడిమి రాజయ్య, చిచ్చు కొండయ్య, బందిల రమణయ్య, మొద్దు జనార్ధన్, ఓసు కిష్టయ్య, తిక్కవరపు రవి, కమతం వెంకటేష్, రవి, శైలు, రాము,అంకయ్య మరియు సిపిఎం పార్టీ కార్యకర్తలు, వ్యవసాయ కార్మికులు పాల్గొన్నారు.

# డోన్ లో పేరుకుపోయిన చెత్త



**డోన్ ప్రజాజ్యోతి :** పట్టణంలో పాత బస్టాండు వైపు రహదారిలో పేరుకుపోయిన చెత్త వాహనదారులకు పెద్ద ఇబ్బందులు గురిస్తోంది. పట్టణంలో రోడ్డు పై పేరుకుపోయిన చెత్త కారణంగా ట్రాఫిక్ ఇబ్బంది క్రమంగా పెరుగుతున్నాయి. ముఖ్యంగా పాత బస్టాండు వైపుకి వెళ్ళే ఈ ప్రధాన రహదారిని వాహనదారులు తప్పనిసరిగా ఉపయోగించాల్సి రావడంతో ప్రయాణంకష్టతరం అవుతోంది. చెత్త రోడ్డుపైకి వెళ్ళడం వలన వాహనాలు నిదానంగా కదలాల్సి వస్తుంది. వాహనదారులు దుర్వాసన భరించలేక ముక్కు మూసుకుని వెళ్లడం కూడా కనిపిస్తోంది. మున్సిపల్ అధికారులు, సిబ్బంది వెంటనే తాగు చెర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటూ వున్నారు.

## రాష్ట్ర ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన వైఎస్ఆర్సిపి రైతు విభాగపు రాష్ట్ర కార్యదర్శి ఎం, శ్రీనివాస్ రెడ్డి



**తుగ్గలి జనవరి 14 (ప్రజా జ్యోతి) :** తుగ్గలి లోని వైయస్సార్సీపి రైతు విభాగపు రాష్ట్ర కార్యదర్శి ఎం శ్రీనివాస్ రెడ్డి నివాసం లో పత్రిక మిత్రులతోమాట్లాడుతూ,ప్రతిఇంట ఆనందం వెల్లివిరియాలి,భోగ భాగ్యాల భోగి, సుఖ సంతోషాల సంక్రాంతి, కమ్మని వంటల కనుమ, కలబోసి అందరి ఇంట ఆనందం వెల్లివిరియాలని,మన సంస్కృతి సంప్రదాయాలకు, సొంత గ్రామాల మీద మమకారానికి, రైతులకు ఇచ్చే గౌరవానికి ప్రతీక మకర సంక్రాంతి' అని, పండుగ సంబరాల తో శుభాలకు, సుఖసంతోషాలకు నెలవు కావాలని, రైతుల ఇంట ఆనందాలు వెల్లివిరియాలని, భోగి, సంక్రాంతి, కనుమ పండుగలను సంతోషంగా జరుపుకోవాలని కోరుతూ అందరికీ వైఎస్ఆర్సిపి రైతు విభాగపు రాష్ట్ర కార్యదర్శి ఎం, శ్రీనివాస్ రెడ్డి సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

# పాత్రికేయుని వైద్య ఖర్చులకు వసుధ పౌండేషన్ రూ.10 వేలు ఆర్థిక సాయం.



**పాలకొల్లు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. జనవరి 14.:** ఇటీవల ప్రమాదానికి గురయి తలకు గాయమై వైద్య చికిత్స పొందుతూ కోలుకుంటున్న పోడూరు మండలం వేడంగికి చెందిన సీనియర్ పాత్రికేయుడు కొట్టి రామం కు వైద్య ఖర్చులకు వసుధ ఫౌండేషన్ రూ. 10 వేల ఆర్థికసాయం అందజేసింది. వసుధ ఫౌండేషన్ చైర్మన్ మంతెన వెంకట్రామరాజు పంపించిన ఈ ఆర్థిక సాయం చెక్కును పాలకొల్లులో వసుధ ఫౌండేషన్ కన్వీనర్ పెనుమత్స బుద్ధరాజు గురువారం తన నివాసం వద్ద పాత్రికేయుని కుమారుడైన నవీన్ కు అందజేశారు. ఈ సందర్భంగా ఆర్థిక సాయం అందుకున్న పాత్రికేయుడు రామం వారి కుటుంబ సభ్యులు వసుధ ఫౌండేషన్ చైర్మన్ మంతెన వెంకట్రామరాజుకు కృతజ్ఞతలు తెలిపారు. ఎంతో మంది పేద కుటుంబాల వారికి వైద్య ఖర్చులకు ఆర్థిక సాయం అందచెయ్యటం పేద విద్యార్థులకు విద్య కొనసాగించటానికి ఆర్థిక సాయం అందించటం వంటి ఎన్నో సేవా కార్యక్రమాలను చేస్తున్న తెలిపారు. వసుధ పౌండేషన్ చైర్మన్ మంతెన వెంకటరమరాజును, వారి సేవా కార్యక్తమాలలో పాలు పంచుకుంటున్న కన్వీనర్ పెన్మత్స బుద్ధరాజును పోడూరు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మానుకొండ అంజిబాబు, ప్రెస్ క్లబ్ సభ్యులు పలువురు గ్రామ పెద్దలు ఈ సందర్భంగా అభినందించారు.

# విన్ ఫిట్‌నెస్ స్టూడియో జిమ్ ఘన ప్రారంభోత్సవం





**జనవరి 14 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** గాంధీ రోడ్‌లో, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ పై అంతస్తులో ఏర్పాటు చేసిన విన్ ఫిట్‌నెస్ స్టూడియో జిమ్ ను ఈరోజు ఘనంగా ప్రారంభించారు. రిబ్బన్ కట్టింగ్ కార్యక్రమాన్ని అభ్యాస్ జూనియర్ కాలేజ్ చైర్మన్ శ్రీ వీర ప్రతాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీసీ విద్యుత్ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఏపీ ఎస్పీడీసీఎల్ అధ్యక్షుడు పివి మురళీమోహన్ హాజరయ్యారు. అలాగే ఫిట్‌నెస్ అలాగే క్రీడా రంగాలకు చెందిన ప్రముఖులు ఆర్నాల్డ్ (ఆర్నాల్డ్ జిమ్ ఫౌండర్), న్యామతుల్లా (న్యామతుల్లా జిమ్ ఫౌండర్), బాబు మాస్టర్ (డైమండ్ జిమ్), ఖాదర్ మాస్టర్ (రెజ్లర్), సైఫ్ ఆర్నాల్డ్ జిమ్ ఓనర్ ఈ కార్యక్రమాన్ని ఘనంగా అలంకరించారు. విన్ ఫిట్నెస్ ఫౌండర్ కమల్, దేవేంద్ర, సాయి కిరణ్, విన్ ఫిట్‌నెస్ స్టూడియో, ఆధునిక పరికరాలు మరియు నిపుణుల మార్గదర్శకత్వంతో యువతకు, ప్రజలకు నాణ్యమైన ఫిట్‌నెస్ శిక్షణ అందించడమే లక్ష్యంగా ప్రారంభించబడింది.

## వైభవంగా శ్రీకృష్ణా గోదాదేవి స్వామి కళ్యాణం...





**జనవరి 14 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** తెలుగు వారి పెద్ద పండుగ, మూడు రోజుల ముచ్చటైన పండుగ సంక్రాంతి పర్వదినంలో తొలి భోగి పండుగను పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని చాలా ప్రాంతాల్లో భోగి మంటలతో సంక్రాంతి పర్వదినం మొదలుపెట్టారు. అనంతరం పలు చోట్ల చిన్నపిల్లలకు భోగి పండ్లు పోశారు. ఈ సందర్భంగా పట్టణంలోని బొల్లవరం శ్రీదేవి భూదేవి సమేత ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో, హెూమస్పేట లోని పాండురంగ స్వామి వారి ఆలయంలో, రామాలయంలో, పాత మార్కెట్ రతనాల వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో, శ్రీకృష్ణాలయంలో గోదాదేవి రంగనాథ స్వామి వారి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ముందుగా ఆలయ మూలవిరాట్టులకు సుప్రభాత సేవ, పంచామృత అభిషేకములు, పూల అలంకార సేవ, పూజా కార్యక్రమములు, సహస్ర నామార్చన, మహా నైవేద్యం, మహా మంగళ హారతి, తీర్థప్రసాద వినియోగం నిర్వహించారు. అనంతరం బొల్లవరం ఆలయంలో ఉదయం 9 గంటలకు అన్నమాచార్య సంకీర్తనలు కోలాట కార్యక్రమం ఏర్పాటు చేశారు. అన్ని ఆలయాలలో ఉదయం 10-30 గంటల తరువాత అభిజిత్ లగ్నంలో గోధాక్రిష్ణ స్వామి కళ్యాణ మహెూత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని కళ్యాణోత్సవం తిలకించారు. నిర్వాహకులు పాల్గొన్న భక్తాదులకు తీర్థ ప్రసాదాలు, అన్న ప్రసాదం ఏర్పాటు చేశారు.



## ప్రొద్దుటూరు ఎ.ఎస్.పి గా బాధ్యతలు చేపట్టిన విబు కృష్ణ ఐ.పి.ఎస్.

**జనవరి 14 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** వై.ఎస్.ఆర్ కడప జిల్లా ప్రొద్దుటూరు ఎ.ఎస్.పి గా విబు కృష్ణ ఐ.పి.ఎస్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. విబు కృష్ణ 2021 ఐ.పి.ఎస్ బ్యాచ్ కు చెందిన పోలీస్ అధికారి. గ్రే హౌండ్స్ లో అసాల్ట్ కమాండర్ గా విధులు నిర్వహిస్తూ ప్రొద్దుటూరు ఎ.ఎస్.పి గా విధులు చేపట్టారు.

## కడప కలెక్టర్ బంగ్లాలో భోగి మంటల వేడుక..!




**జనవరి 14 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** మూడు రోజుల సంక్రాంతి వేడుకల్లో భాగంగా.. మంగళవారం మకర సంక్రాంతి సందర్భంగా.. బుధవారం వేకువ జామున వై ఎస్ ఆర్ కడప కలెక్టర్ బంగ్లాలో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి కుటుంబ సభ్యులతో కలిసి భోగి మంటలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఈ భోగి మంటలు ప్రతి కుటుంబంలో కొత్త ద నాన్ని.. శుభశకునాలను ఉద్భవిస్తా య ని.. ఆ మంటల వెచ్చటి కాంతులు ప్రతి ఒక్కరికీ నిండైన ఆరోగ్యాన్ని, ఇమ్యూనిటీ పవర్ ను అందిస్తాయని తెలిపారు. జిల్లాలో సంక్రాంతి పండుగ సంబరాలు ఊరూరా.. ఇంటింటా.. వెల్లి విరు స్తున్నాయని తొలిరోజు భోగితో మొదలైన సంబరాలు.. మకర సంక్రాంతి, కనుమతో మూడు రోజుల పాటు కొనసాగనున్నాయన్నారు.

## కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఉపాధి హామీ పథకం (జీరాంజీ) పత్రాలు భోగిమంటల్లో వేస్తూ సిపిఎం నిరసన



**బ్రహ్మంగారిమఠం - ప్రజా జ్యోతి :** భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్ట్ సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా బ్రహ్మంగారిమఠం మండల కేంద్రంలోని సుందరయ్య కాలనీలో కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన ఉపాధి హామీ పథకం (జీరాంజీ) పత్రాలు భోగిమంటల్లో బుధవారం దగ్ధం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గండి సునీల్ కుమార్, మండల కమిటీ సభ్యులు ఎర్రంపల్లి అజయ్, పార్టీ కార్యకర్తలు గురయ్య, శ్రీను, కృష్ణ, రాజమ్మ, సుబ్రహ్మణ్యం, నాని, సుబ్బమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ ఉపాధి గ్రామీణ పథకాన్ని యధావిధిగా కొనసాగించాలి



**పెద్దకడబూరు జనవరి 14 ( ప్రజా జ్యోతి )** : చలో ఖమ్మం శతజయంతి ఉత్సవాలు జయప్రదం చేయాలి ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి వీరేష్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఆంజనేయ బి కే యం యు మండల కార్యదర్శి కుమ్మరి చంద్ర మాట్లాడుతూ ఈ రోజు బి కే ఎం యు ఆధ్వర్యంలో రాష్ట్ర పిలుపుమేరకు పెద్ద కడుబూరు మండలంలో సంక్రాంతి భోగి రోజు సందర్భంగా పిపిపి విధానాలను రద్దు చేయాలని జీవో నెంబర్ 509 107 108 పత్రాలను భోగి మంటలలో దగ్ధం చేయడం జరిగింది అనంతరం జనవరి 18న చలో ఖమ్మం శత జయంతి ఉత్సవాలను జయప్రదం కై పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతానికి కృషి చేయాలని వారన్నారు ఈ కార్యక్రమంలో తిక్కన డోలు అనుమంతు వీరేష్ నాగరాజు చాకలి లక్ష్మన్న సురేష్ ఈరన్న తదితరులు

# భోగిమంటల్లో పి పి పి జీవో తెచ్చిన రాష్ట్ర ప్రభుత్వానికి విధానానికి వ్యతిరేకంగా భోగిమంటల్లో దగ్ధం చేశారు



**డోన్ ప్రజా జ్యోతి :** సిపిఐ పట్టణ కన్వీనర్ మోటారాముడు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ రంగనాయుడుపాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి రంగనాయుడు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం క్యాబినెట్ సమావేశంలో ప్రభుత్వం మెడికల్ కాలేజీలను పబ్లిక్ ప్రైవేట్ పార్ట్నర్ షిప్ అంటూ ప్రైవేటు వ్యక్తులకు తాకట్టు పెట్టడానికి క్యాబినెట్లో నిర్ణయం చేసి జీవో 590.847. నెంబర్ తీసుకోరావడం జరిగింది. రాష్ట్రంలో పేద కుటుంబంలో ఉన్నంత మెడిశన్ చదువులు చదవాలంటే ఆరు లక్షల రూపాయలు ఖర్చు అవుతుంది. గత ప్రభుత్వంలో ట్యూషన్ ఫీజు సంవత్సరానికి 17వేల రూపాయల ఉంటే ఇప్పుడు ఉన్న కూటమి ప్రభుత్వం ఒక్క సంవత్సరానికి ట్యూషన్ ఫీజు 1,50,000 డబ్బులు పెట్టుకుంటే వీదీదూ డాక్టర్ చదవగలడు చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో ప్రచారంలో నేను ప్రతి పేదవాడిని ఉన్నత శిఖరాలను విద్యను అందిస్తానని నేను అధికారంలోకొస్తే డాక్టర్లను ఇంజనీర్లను ప్రపంచమే మన వైపు చూసే విధంగా ప్రతి పేదవాడికి విద్యను అందించే బాధ్యత నాది అన్నాడు మరి రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ మెడికల్17 కాలేజీ లను ఆదానికి అంబానికి తాకట్టు పెట్టడానికి ప్రయత్నం చేస్తున్నారు చంద్రబాబు నాయుడు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒక్క మాట అధికారంలోకి వచ్చిన తర్వాత మరో మాట మాట్లాడుతున్నారు చంద్రబాబు నాయుడు మాయ మాటలు చెప్పి ఓట్లు వేయించుకొని గద్దెనెక్కావ్ రాష్ట్ర ప్రజలు నీకు పట్టం కట్టారు నేను అధికారంలోకొస్తే సూపర్ సిక్స్ పథకాలన్నీ అమలు చేస్తామని వాగ్దానం చేశారు. మీరిచ్చిన వాగ్దానాలన్నీ ఏమి అమలు చేశారు. ప్రజలకు సమాధానం చెప్పాలని వారు ప్రభుత్వంని డిమాండ్ చేశారు. నరేంద్ర మోడీ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి జి రాంజీ పేరు పెట్టి వామపక్షాల పోరాటాల ఫలితంగా సాధించుకున్న ఉపాధిహామీ పథకాన్ని నీరుగార్చే విధంగా ఈరోజు కేంద్ర ప్రభుత్వం చేస్తుంది పేద ప్రజలను ఉపాధి హామీ పథకానికి దూరమయ్యే విధంగా చట్టాలని తీసుకొస్తా ఉన్నారు వాటిపైన రాష్ట్ర ప్రభుత్వమే తక్షణమే స్పందించి నరేంద్ర మోడీని ఎందుకు అడగడం లేదు ప్రజలకు సమాధానం చెప్పాలి ఆరోజు పొత్తులో కోసం నువ్వు ఢిల్లీకి వెళ్లినప్పుడు రాష్ట్ర ప్రజలంతా బిజెపి పార్టీకి మద్దతు వద్దన్నారు కదా బిజెపి పార్టీకి మద్దతు ఇవ్వద్దని గట్టిగా రాష్ట్ర ప్రజలంతా అన్నారు నేను అన్ని విషయాలు కూడా బిజెపి నాయకులతో మాట్లాడాను మనకి ఏమీ హాని చేయరు అనేక నిధులు వస్తాయి రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తామన్నారు దళితులకు గిరిజనులకు మహిళలకు ముస్లింలకు క్రైస్తవ అందరికీ న్యాయం జరుగుతాది అన్ని విషయాలు నరేంద్ర మోడీతో కులం కుశంగా మాట్లాడినాను అని బయటికి వచ్చి ప్రెస్ మీట్ పెట్టి అందరూ సహకరించండి బిజెపితో పొత్తు పెట్టుకుంటే మన రాష్ట్రం సస్యశ్యామలంగా తీర్చిదిద్దే హామీని ఇచ్చారు అన్నావు కదా ప్రజలకు చెవులో పూలు పెట్టి ప్రజానీకాన్ని మోసం చేసిన చంద్రబాబు నాయుడు విశాఖ ఉక్కును ప్రైవేటీకరణ రైల్వే శాఖను ప్రభుత్వ మెడికల్ కాలేజీ లను అంబానీ ఆదానికి దారాదత్తం చేస్తుంటే చంద్రబాబు నాయుడు ఎందుకు మౌనంగా ఉన్నాడో ప్రజలకు సమాధానం చెప్పాలని సిపిఐ పార్టీగా డిమాండ్ చేస్తా ఉన్నాం అన్ని ప్రైవేటు వ్యక్తులకు ఇచ్చి నీవు ఏ పరిపాలన చేయాలను కున్నావో ప్రజలకు సమాధానం చెప్పాలి నీ కుమారుడు నీకు కుర్చీలు ఉంటే చాలు ప్రజలు ఏమైపోయినా నీవు పట్టనట్లు ఉంటావా కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం 40 శాతం నిధులు ఇవ్వాలంటే మాట్లాడవు ఈ రాష్ట్రంలో అప్పుల ఊబిలో కూరకపోతుంటే నెల నెలకి ప్రభుత్వ ఉద్యోగస్తులకు జీతాలు కూడా ఇవ్వలే కున్నావు మరి ఇంత దారుణంగా కేంద్ర ప్రభుత్వం నల్లవై శాతం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి నిధులు ఇవ్వాలని చట్టం చేస్తుంటే ఎక్కడి నుంచి తెస్తావని అడుగుతున్నాము నువ్వు తక్షణమే ఇలాంటి అంశాల వాటిపైన మాట్లాడాలి లేదంటే బిజెపి ప్రభుత్వం ఇచ్చిన మద్దతును ఉపసవర్ణ చేసుకోవాలి ఆంధ్రప్రదేశ్ పార్లమెంటు సభ్యుల బలముతో కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారం చేపట్టింది మరి ఎందుకు అడగలేక ఉన్నావో ప్రజలకు సమాధానం చెప్పాలని భారత కమ్యూనిస్టు పార్టీగా డిమాండ్ చేస్తున్నాం. వీటన్నిటి పైన సిపిఐ 100 సంవత్సరాల శత జయంతి ఉత్సవాలుఖమ్మంమహానగరంలో జరుగుతున్నాయి ఇవన్నీ చర్చించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతి ఇంటికి గడపకి తీసుకొని పోతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రాధాకృష్ణ మండల కార్యదర్శి నారాయణ పట్టణ కన్వీనర్ నాగరాజు అఖిల భారత యువజన సమాఖ్య జిల్లా అధ్యక్షులు రణత్ యాదవ్ ట్రేడ్ యూనియన్ మండల అధ్యక్షులు అన్వర్ చేతి వృత్తిదారుల సమాఖ్య జిల్లా కార్యదర్శి రామ్మోహన్ మహిళా సమాఖ్య మండల అధ్యక్ష కార్యదర్శులు ప్రమీలమ్మ లక్ష్మీదేవి అమ్మ తదితరులు పాల్గొన్నారు.

# అంబరాన్నంటిన సంక్రాంతి సంబరాలు





**పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో 'సంక్రాంతి' శోభ**

**ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్**

**జనవరి 14 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** తెలుగు సంస్కృతి, సంప్రదాయాలను ఈ తరం వారికి గుర్తుచేస్తూ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి. బుధవారం ఉదయం షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ సతీసమేతంగా ముఖ్య అతిథిగా హాజరై సంబరాలను ప్రారంభించారు. జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ నేతృత్వంలో పోలీస్ పెరేడ్ గ్రౌండ్ ను పోలీస్ అధికారులు అందంగా ముస్తాబు చేశారు. భోగిమంటలు, రంగవల్లులు, హరిదాసు సంకీర్తనలు, గాలిపటాల హెూరు, ఎడ్ల బళ్ల చప్పుడు, సంప్రదాయ పిండి వంటలు ఆహూతులను సంభ్రమాశ్చర్యాలకు లోనయ్యేలా చేశాయి. భోగి మంటను వెలిగించిన ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్. పోలీస్ పెరేడ్ మైదానంలో భోగి మంటను వెలిగించి సంబరాలకు శ్రీకారం చుట్టారు. ఎప్పుడు యూనిఫార్మ్ లో ఉండే పోలీసు అధికారులు, సిబ్బంది ఆటవిడుపుగా సంప్రదాయ దుస్తులలో తళుక్కున మెరిశారు. నిత్యం విధి నిర్వహణలో బిజీగా ఉండే పోలీసు అధికారులు అంతా తమ కుటుంబసభ్యులతో కలిసి ఒక్కచోటకు చేరి కుశల ప్రశ్నలు వేసుకుంటూ ఒకరికొకరు ఆత్మీయంగా పలకరించుకున్నారు. ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు జిల్లా ఎస్పీ బహుమతులు అందచేశారు. సంక్రాంతి వేడుకలు.. పోలీసులు అంతా ఒక కుటుంబంగా జరుపుకోవాలనే ఆకాంక్ష తో సంబరాలు నిర్వహించారు. జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సంక్రాంతి సంబరాలకు ఒక ప్రత్యేకత ఉందని జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ పేర్కొన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో 24 గంటలూ బిజీగా ఉండే పోలీసులు తమ కుటుంబ సభ్యులతో ఒక్కరోజైనా సంతోషంగా ఉండాలని, ఒక కుటుంబంగా పోలీసులు సంక్రాంతి వేడుకలు జరుపుకోవాలనే తలంపుతో వేడుకలు జరుపుకుంటున్నామన్నారు. నూతన సంవత్సరంలో పోలీస్ శాఖ నూతనోత్సాహంతో ప్రజలకు మరింత మెరుగైన సేవలందించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్.పి (అడ్మిన్) కె.ప్రకాష్ బాబు, ఏ.ఆర్ అదనపు ఎస్.పి బి.రమణయ్య, స్పెషల్ బ్రాంచ్ డి.ఎస్.పి ఎన్.సుధాకర్, కడప డి.ఎస్.పి ఎ.వెంకటేశ్వర్లు, ఎస్.బి ఇన్స్పెక్టర్ యు.సదాశివయ్య, డి.సి.ఆర్.బి సి.ఐ ఈశ్వర్ రెడ్డి, కడప నగర సి.ఐలు చిన్న పెద్దయ్య, ప్రసాద రావు, ఓబులేసు, ఎల్లమరాజు, రెడ్డెప్ప, బాలమద్దిలేటి, రామ కృష్ణారెడ్డి, ఎస్.ఐలు, కడప సబ్-డివిజన్ లోని సి.ఐ లు, ఆర్.ఎస్.ఐ లు, పోలీస్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు దూలం సురేష్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉప్పు శంకర్, పోలీస్, డి.పి.ఓ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉపాధి హామీ చట్టం పేరు మార్పు పై సీపీఎం నిరసన - జీవో కాపీల దగ్ధం

**పాత ఉపాధి హామీ చట్టాన్ని యథతథంగా కొనసాగించాలి.**

**పేర్లు మార్చడం కాదు.. కూలీల పొట్ట నింపడంపై ప్రభుత్వం దృష్టి పెట్టాలి - చిట్టిబొమ్మ కొండలరావు.**



**జనవరి 14.. (ప్రజాజ్యోతి పోలవరం ప్రతినిధి) :** ?జీలుగుమిల్లి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పేరు మార్పును వ్యతిరేకిస్తూ, సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో జీలుగుమిల్లిలోని సుందరయ్య కాలనీలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నూతన చట్టానికి సంబంధించిన జీవో కాపీలను నాయకులు దగ్ధం చేశారు.

?ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యుడు చిట్టిబొమ్మ కొండలరావు మాట్లాడుతూ ప్రభుత్వ నిర్ణయాలపై పలు సందేహాలను, విమర్శలను గుప్పించారుపనిదినాల తగ్గింపు భయం చట్టప్రకారం 100 రోజుల పని గ్యారెంటీ ఉన్నప్పటికీ, నిధుల కేటాయింపు సరిగా లేక ప్రస్తుతం 40 నుండి 60 రోజులు మాత్రమే పని దొరుకుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.నిధుల వాటా సమస్య కొత్త నిబంధన ప్రకారం కేంద్రం 60%, రాష్ట్రం 40% నిధులు భరించాలనే నిబంధన వల్ల పనిదినాలు మరింత తగ్గే ప్రమాదం ఉందని హెచ్చరించారు.?ప్రభుత్వ ఆర్థిక పరిస్థితి లోటు బడ్జెట్‌లో ఉన్న రాష్ట్ర ప్రభుత్వాలు 40% భారాన్ని ఎలా మోస్తాయని ఆయన ప్రశ్నించారు. ఈ విషయంలో ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు.?పాత చట్టమే ముద్దు పేరు మార్పులు, కొత్త నిబంధనల పేరుతో పనిదినాలను కుదించే ప్రయత్నం చేయకుండా, పాత చట్టాన్నే కొనసాగిస్తూ కార్మికులకు ప్రయోజనం చేకూర్చేలా సవరణలు చేయాలని కోరారు.పాల్గొన్న నాయకులుఈ నిరసన కార్యక్రమంలో సుందరయ్య కాలనీ శాఖ కార్యదర్శి నేలటూరి అప్పారావు, ఐద్వా మండల కార్యదర్శి నేలటూరి నిర్మల, రేణు, మహేష్, శ్రీనివాసరావు మరియు ఇతర కార్యకర్తలు పాల్గొన్నారు.

# క్రీడాకారులకు, రాష్ట్ర ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి

కోడిపందాలు దశాబ్దాలుగా వస్తున్న ఆనవాయితీ అని, వాటిని జూదంగా కాకుండా కేవలం ఒక వినోదంగా మాత్రమే చూడాలని ఆమె కోరారు.




**జనవరి..14 (ప్రజాజ్యోతి పోలవరం ప్రతినిధి) :** ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ అథరిటీ (సాప్ ) డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి గారు రాష్ట్ర ప్రజలకు, క్రీడాకారులకు, నాయకులకు మరియు అది, కారులకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. బుధవారం పోలవరంలో జరిగిన సంక్రాంతి సంబరాలు మరియు పలు ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో ఆమె పాల్గొన్నా రు.కోడిపందాలు దశాబ్దాలుగా వస్తున్న ఆనవాయితీ అని, వాటిని జూదంగా కాకుండా కేవలం ఒక వినోదంగా మాత్రమే చూడాలని ఆమె కోరారు.బెట్టింగులకు దూరం పండుగ పూట బెట్టింగుల జోలికి వెళ్లి ఇబ్బందులు కొనితెచ్చుకోవద్దని, పందాలను కేవలం ఆస్వాదించాలని సూచించారు.కుటుంబంతో సంతోషంగా: భోగి, సంక్రాంతి, కనుమ పండుగలను ప్రతి ఒక్కరూ తమ కుటుంబ సభ్యులతో కలిసి ఎంతో ఉత్సాహంగా, ఆనందంగా జరుపుకోవాలని ఆమె ఆకాంక్షించారు."సంక్రాంతి పండుగ అంటేనే సంతోషాల హేల.. క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో, ప్రజలు సోదరభావంతో ఈ పండుగను జరుపుకోవాలి." - కొవ్వాసు జగదీశ్వరి, డైరెక్టర్, శాప్.


## పి పి పి మెడికల్ కాలేజీల జీవో పత్రాలను, వి బి జి రాంజీ కాఫీ పత్రాలను భోగిమంట ల్లో దగ్ధం చేసి నిరసన తెలిపిన సిపిఐ నాయకులు



**గుంతకల్లు జనవరి 14 (ప్రజా జ్యోతి):** మెడికల్ కాలేజీలను పబ్లిక్ ప్రైవేట్ పార్ట్నర్షిప్(పి పి పి) జీవో నెంబర్ 590 ,849 కాఫీపత్రాలను మరియు మాహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని..... కేంద్ర ఎన్డీఏ కూటమి విబిజి రాంజీ పథకంగా పేరు మారుస్తూ పార్లమెంటులో ఆమోదింప బడడం జరిగింది. వీటిని వ్యతిరేకిస్తూ వీటికి సంభందించిన కాఫీలను బుధవారం పట్టణంలోని పొట్టి శ్రీరాములు విగ్రహం దగ్గర సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జగదీష్ ఆధ్వర్యంలో భోగిమంటల్లో దగ్ధం చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి ఎస్ఎండి గౌస్ అధ్యక్షతన ముఖ్య అతిథులు గా ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి జగదీష్,సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గోవింద్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరభద్ర స్వామి,జిల్లా అమాలి యూనియన్ అధ్యక్షు లు మహేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకుల దేవేంద్ర పాల్గొని మాట్లాడుతూ సిపిఐ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు పబ్లిక్, ప్రైవేట్, పార్ట్నర్షిప్(పిపిపి) మెడికల్ కాలేజీలను నడపాలని ఏపీ రాష్ట్ర ప్రభుత్వం పూనుకు న్నది.ప్రజా ప్రభుత్వమా ప్రైవేటు వ్యక్తుల ప్రభుత్వ మా ప్రవేట్ వ్యక్తుల భాగ స్వామ్యం చేసి నడుపుతే పేద విద్యార్థులకు మెడికల్ కాలేజీ లో సీట్లు దొరుకుతాయా ఒకసారి ప్రభుత్వం ఆలోచన చేయాలని. ఆవేదన వ్యక్తం చేశారు.పేద విద్యార్థులకు చదువు అందేటట్టుగా ప్రజా ప్రభుత్వం చుస్తుందా, ప్రైవేటు వ్యక్తుల ప్రభుత్వం ధన సంపాదన చూస్తుందా . ఇందులో ఏది నిజమో రాష్ట్ర ప్రభుత్వం తెలపాలి.ప్రైవేటు వ్యక్తుల పెత్తనాలు పెరిగి పేద విద్యార్థులకు విద్య అందుబా టులో లేకుండా పోతుంది, పేద విద్యార్థుల అభివృద్ధి కూడా జరగదు.సంబంధిం చినటువంటి జీవో నెంబర్ 590, 849 జీవోలను వెంటనే రద్దు చేయాలని సిపిఐ పార్టీగా డిమాండ్ చేస్తున్నామన్నారు. అంతర్గతం ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో మెడికల్ కాలేజీలు వెళ్లే విధం గా రాష్ట్ర ప్రభుత్వం వేస్తుందని మనకు తేటతెల్లమవుతుంది. అంతేకాకుండా మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని పేరును తొలగించి వికసిత్ భారత్- గ్యారెంటీ ఫర్ రోజేగార్ అండ్ అజీవికా మిషన్ చట్టం ( విబిజి రాంజీ) పేరు ను పార్లమెంటులో ఆమోదించడం జరిగింది. ఉపాధి హామీ పని గతంలో కేంద్ర ప్రభుత్వం 90% నిధులు ఇచ్చేది,ఈనాడు ఎన్డీఏ కూట మి 60 శాతానికి కుదించడం జరిగింది. మరో ప్రక్క పని దినాలను 125 రోజులకు పెంచామ ని చెబుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వంలో నిధులు లేక అల్లాడుతుంటే కేంద్ర ప్రభుత్వం గతము కన్నా 30 శాతం నిధులను రాష్ట్ర ప్రభుత్వంపై మోపడం సరైనది కాదు .ఇలా జరిగితే కాలక్రమేణా ఉపాధి హామీ పని కనుమరుగు అగు పరిస్థితులు దాపరిస్తాయని వీటికి సంబంధించినటువంటి జీవోలను కాఫీలను ప్రధాన రహదారి అయినా పొట్టి శ్రీరాములు విగ్రహం దగ్గర భోగిమంటల్లో దగ్ధం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిపిఐ రూరల్ కార్యదర్శి రాము రాయల్, సహాయ కార్యదర్శి రామాంజనేయులు యధావు,సీపీఐ పట్టణ కమిటీ సభ్యుదు చిదంబరం ఏ ఐ టి యు సి మండల అధ్యక్షులు సురేష్ రైతు సంఘం నాయకులు ఉమర్ భాష, ప్రజానాట్యమండలి మండల కార్యదర్శి పుల్లయ్య, దౌల, మల్లయ్య, హమాలీ యూని యన్ నాయకులు మిల్ రామాంజనేయులు, మిల్ కత్తి సీనా, ఓల్డ్ గుంతకల్ హమాలి పృథ్వి మొదలగువారు మునిసిపల్ పబ్లిక్ హెల్త్ కార్మికులు నాగరాజు,అబశ్రీశ్రీ రమేష్, మొదలగువారు పాల్గొనడం జరిగింది.

## ఎన్నో ఏళ్లగా నిర్మాణానికి నోచుకోని రోడ్డుకి మహర్దశ సీసీ రోడ్డు నిర్మాణం





**తాళ్లపూడి, జనవరి 14,ప్రజాజ్యోతి న్యూస్ :** తాళ్లపూడి మండలం తాడిపూడి గ్రామంలో దశాబ్దాల నిరీక్షణకు తెరపడింది ఆ గ్రామంలో ఒక్క వాటర్ ట్యాంక్ వీధి తప్ప ఏ వీధి చూసిన సీసీ రోడ్డు తో దర్శనమిస్తుంది. గతం లో ఎన్నో ప్రభుత్వాలకు పంచాయతీ పాలకులకు విన్నవించుకున్నా గాని ఆ వీధి సీసీ రోడ్డు నిర్మాణానికి నోచుకోలేదు వీధి అంతా పిచ్చి మొక్కలు పెరిగి విషసర్పాలు సంచరించేవని ఆ సమస్యను కాలనీవాసులు సొసైటీ అధ్యక్షుడు నామా వెంకటసుబ్బారావు (కొండబాబు) దృష్టికి తీసుకువెళ్లగా సమస్యను ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు , మరియు సర్పంచ్ నామా శ్రీనివాస్ తో చర్చించి పల్లె పండుగ 2.0 కార్యక్రమంలో భాగంగా సీసీ రోడ్డు నిర్మాణం జరిగేలా కృషి చేసి శంకుస్థాపన చేసిన వారం రోజుల్లో రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేసిన సందర్భంగా కాలనీవాసులు హర్షం వ్యక్తం చేసి కొండబాబుకి ధన్యవాదాలు తెలిపారు

## ముళ్ళపూడి వారి నివాసంలో వినూత్న రీతిలో సంక్రాంతి వేడుకలు



**తాళ్లపూడి, జనవరి14, ప్రజాజ్యోతి న్యూస్ :** పైడిమెట్ట ఎత్తిపోతల పథకం నీటి సంఘం అధ్యక్షుడు ముళ్ళపూడి శ్రీరామచంద్ర మూర్తి నివాసంలో సంక్రాంతి వేడుకలను వినూత్నంగా నిర్వహిస్తున్నారు. సంస్కృతి సాంప్రదాయాలను కుటుంబ బంధాల ప్రాముఖ్యతను చాటి చెప్పేలా కొన్ని ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేసుకున్నారు. విదేశాలతో సహా వివిధ ప్రాంతాల్లో ఉన్న ఆత్మీయ బంధువులను ఆహ్వానించారు. అల్లుడు కూచిపూడి కోటేశ్వరరావు పర్యవేక్షణలో ఆటల పోటీలు, బంధుమిత్ర సత్కారాలు ఏర్పాటుచేసారు.అంతరించిపోతున్న కుటుంబ వ్యవస్థ ఘనతను చాటి చెప్పేలా సంక్రాంతి పండుగ వేడుకలను ప్రతీ ఏటా నిర్వహించాలని నిర్ణయించినట్టు ముళ్ళపూడి శ్రీరామచంద్ర మూర్తి తెలిపారు. కూచిపూడికోటేశ్వరరావు,ముళ్ళపూడిప్రభాకర్,ముళ్ళపూడి శ్రీకాంత్, ముళ్ళపూడి సుధాకర్ తదితరులు కుటుంబ సమేతంగా సంక్రాంతి వేడుకలలో పాల్గొన్నారు

## ఘనంగా గోదాదేవి శ్రీ రంగనాథ స్వామి శాంతి కళ్యాణ మహోత్సవం




**తాళ్లపూడి ,జనవరి 14,ప్రజాజ్యోతి న్యూస్ :** మండల కేంద్రమైన తాళ్లపూడిలో శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణం లో గోదాదేవి శ్రీ రంగనాధస్వామి శాంతి కళ్యాణ పూజా మహోత్సవాన్ని బుధవారం గుండుబోగుల ఆదినారాయణ సోదరులు మరియు కుటుంబ సభ్యులు చే ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాన్ని గుండుబోగుల కుటుంబీకులు ప్రతి సంవత్సరం సాంప్రదాయంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఈ ఉత్సవ కార్యక్రమానికి రాజమహేంద్రవరం పార్లమెంట్ తెలుదేశం అధికార ప్రతినిధి నామన పరమేశ్వరరావు ,జడ్డ శ్రీనివాసరావు, మైగాపుల సంపతిరావు దూడల రామకృష్ణ ,గోలి సాయి, గుండుబోగుల వీరప్రసాద్ , మరియు యన్ పి ఆర్ యూత్ సభ్యులు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఉత్సవాన్ని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు

## ఆళ్లగడ్డలో ఘనంగా భోగి సంక్రాంతి సంబరాలు



**ఆళ్లగడ్డ ప్రజా జ్యోతి న్యూస్ జనవరి 14 :** ఆళ్లగడ్డ నియోజకవర్గం లోని అన్ని మండలాలలో భోగి , మకర సంక్రాంతి సంబరాలను ఘనంగా జరుపుకుంటున్నారు. ఆళ్లగడ్డ పట్టణంలో బుధవారం భోగి పర్వదినం సందర్భంగా ప్రజలు భోగి మంటలను వెలిగించి ఉత్సాహంగా పండగను జరుపుకున్నారు. స్థానిక నాలుగు రోడ్ల కూడలిలో ఆర్యవైశ్య మహిళలు తమ ఇళ్ళ లోగిళ్ళలో రంగవల్లులను తీర్చిదిద్ది ముగ్గుల నడుమ పెద్ద ఎత్తున భోగి మంటలను వేసి ఉత్సాహంగా పండగను జరుపుకున్నారు.

## శ్రీ లక్ష్మీనారాయణ స్వామి దేవస్థానంలో గోదాదేవి శ్రీకృష్ణుల కల్యాణ మహోత్సవం



**గుంతకల్లు జనవరి 14 (ప్రజా జ్యోతి):** శ్రీ లక్ష్మీనారాయణ స్వామి రాతి దేవస్థానంలో స్వామి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీ గోదాదేవి రంగనాథుల కళ్యాణ మహోత్సవం వైష్ణవ ఆలయా లు జరిగే కళ్యాణ వేడుకల్లో తిలకించేందుకు రెండు కళ్ళు సరిపోవు శ్రీ లక్ష్మీనారాయణ స్వామి రాతి దేవస్థానంలో వైభవంగా జరిగినది. ఉభయ దారులైన బుజ్జమ్మ అంకుల య్య మరియు పద్మశ్రీ శ్రీనివాస చక్రవర్తి చేతుల మీదగా ఆలయ అర్చకులు రాకేశ్ స్వామి చెన్నకేశవ స్వామి నేతృత్వంలో ధనుర్మాసంలో చివరి రోజు బుధవారం ఎంతో విశేష మైనటువంటి రోజు సీతమ్మ కానీ పద్మావతి అమ్మవారి కానీ భగవంతుని తన వంటి కదిలే రూపంలోనే వివాహమాడారు వారి అవతారాల్లో కానీ గోదాదేవి మానవ కన్యగా ఉంటూ విగ్రహ స్వరూపుడైన శ్రీ రంగనాథుని వివాహమాడింది గోదాదేవి కల్యాణం తన ఆదరణ విగ్రహ స్వరూపుడైన భగవంతుని కదిలేటట్టు చేసుకుంది అదే అమ్మవారి యొక్క గొప్పతనం మన ఎదురుగుండా కనిపించే విగ్రహాన్ని అదే దైవమని విశ్వ సించే మనం చెప్పినట్టుగా మనం పిలిచినట్టుగా అది కదిలేలా చేసుకున్నా ఆండాళ్ అమ్మవారు నిరూపించింది ఈరోజు దేవస్థానంలో ఇంతటి పవిత్రమైన కళ్యాణం జరగడం భక్తులు అందరూ ఆనంద ఉత్సవాల్లో అంగరంగ వైభవంగా కమనీయంగా జరిగినది.అనంతరం భక్తాదు లు స్వామి అమ్మవారి ఆశీస్సు లు పొంది అనంతరం తీర్థప్రసా దాలు స్వీకరించారు. శ్రీ లక్ష్మీనారాయణ స్వామి నిత్య అన్నదాన ఆశ్రమం నందు భక్తాదులు అన్నప్రసాదాన్ని స్వీకరించారు.ఈ కార్యక్రమం లో ఆలయ వ్యవస్థాపకులు తలారి శకుంతలమ్మ, ఆలయ ధర్మకర్త తలారి రామ్ చరణ్ తేజ, ఆలయ కమిటీ సభ్యులు అన్నదాన సేవకులు మల్లికార్జు న స్వామి, మురళి.అయ్యప్ప తదితరులు పాల్గొన్నారు.

## పొల్లూరులో మిన్నంటిన భోగి సంబరాలు!

ధారాలమ్మ సన్నిధిలో పర్యాటకుల సందడి!



**మోతుగూడెం, జనవరి 14 (ప్రజాజ్యోతి):** సంక్రాంతి పండుగ సంబరాలు పొల్లూరు గ్రామంలో అంబరాన్నంటాయి.భోగి పండుగను పురస్కరించుకుని బుధవారం గ్రామంలోని ధారాలమ్మ గుడి వద్ద పండుగ వాతావరణం నెలకొంది.స్థానిక గ్రామస్తులతో పాటు పర్యాటకుల రాకతో ఈ ప్రాంతం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ప్రసిద్ధ పర్యాటక ప్రాంతమైన పొల్లూరు జలపాతం, ధారాలమ్మ గుడి సమీపంలో భోగి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని కుంట ప్రాంతం నుండి వచ్చిన పర్యాటకులు, స్థానిక యువత తో కలిసి చిందులేశారు. సాంప్రదాయ వాయిద్యాల మధ్య యువకులు, పర్యాటకులు చేసిన నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి.ఈ వేడుకల్లో భాగంగా వేపకాయల శ్రీను, పోతుల శ్రీను, ఏ.ఈ.జె వెంకట్, వివి రావు తదితరులు ఉత్సాహంగా నృత్యాల్లో పాల్గొని సందడి చేశారు. గ్రామ సంస్కృతిని ప్రతిబింబించేలా సాగిన ఈ వేడుకల్లో పర్యాటకులు సైతం భాగస్వాములు కావడం విశేషం."గ్రామీణ ప్రాంతాల్లో జరుపుకునే సంక్రాంతి సంబరాలు మన సంస్కృతికి అద్దం పడతాయి.పొల్లూరులో పర్యాటకులతో కలిసి పండుగ చేసుకోవడం చాలా ఆనందంగా ఉంది." అని స్థానికులు పేర్కొన్నారు.మొత్తానికి,పొల్లూరులో ప్రకృతి ఒడిలో జరిగిన ఈ భోగి సంబరాలు సంప్రదాయాలకు,స్నేహానికి ప్రతీకగా నిలిచాయి.

## సంక్రాంతి సందర్భంగా గాలిపటం ఎగురవేయు పందెం ల కార్యక్రమం





**ఆళ్లగడ్డ ప్రజా జ్యోతి న్యూస్ జనవరి 14 :** ఆళ్లగడ్డ లో ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ఆధ్వర్యంలో 2026 సంక్రాంతి సంబరాల్లో భాగంగా ఎద్దుల పాపమ్మ కాలేజీ గ్రౌండ్లో గాలిపటం ఎగురవేసే పందెం లను నిర్వహించడం జరిగింది, ఇందులో యువతి యువకులు ఉత్సాహంగా 100 మందికి పైగా పాల్గొనడం జరిగింది.ఈ గాలిపటం పంధ్యలను ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ భార్గవ్ రామ్ దంపతులు పరిశీలించడం జరిగింది. అనంతరం గెలుపొందిన వారికి మొదటి బహుమతి 7000 రెండవ బహుమతి 6000 మూడవ బహుమతి 4000 నాలుగో బహుమతి 2000 ఐదవ బహుమతి 1000 ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ భార్గవ్ రామ్ దంపతుల చేతుల మీదుగా అందించడం జరిగింది.ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ మాట్లాడుతూ పోటీల్లో ఉత్సాహంగా చాలా మంది పాల్గొనడం జరిగింది అని రెండు రోజుల నుంచి జరుగుతున్న సంక్రాంతి సంబరాల్లో చాలామంది పాల్గొనడం చాలా సంతోషం గా ఉంది అని, సంక్రాతి పండుగ నా ఫ్యామిలీతో చేసుకున్నంత ఆనందంగా ఉందని, రాబోయే రోజుల్లో ఇంకా పెద్ద ఎత్తున సంక్రాంతి సంబరాలు జరుపుకుందామని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలిపారు.

# శిథిలావస్థకు చేరుకున్న ప్రాథమిక సహకార పరపతి సంఘ భవనం



**ఆళ్లగడ్డ ప్రజా జ్యోతి న్యూస్ జనవరి 14 :** ఆళ్లగడ్డ పట్టణంలోని పెద్ద కందుకూరు రోడ్ లో ప్రాథమిక సహకార పరపతి సంఘ భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరింది. పట్టణంలో ఎప్పుడో బ్రిటిష్ కాలం నాడు నిర్మించిన చాలా ప్రభుత్వ భవనాల తీరు ఇలాగే ఉంది. స్థానిక ఎమ్మార్వో కార్యాలయం, ఉప ఖజానా కార్యాలయం, టౌన్ పోలీస్ స్టేషన్ లు ఇప్పటికీ పురాతన భవనాలలో కొనసాగుతున్నాయి. ప్రభుత్వం ఇప్పటికైనా పక్క భవనాలు నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు.

# మడకశిరలో మొట్టమొదటి సంక్రాంతి సంబరాలు

### ముగ్గులు, ఎద్దుల పందాలతో జోష్
### సాంప్రదాయానికి సాక్షిగా ఆగళి సంక్రాంతి వేడుకలు




**మడకశిర, (ప్రజా జ్యోతి) జనవరి 14:మడకశిర ఇంచార్జ్ :** మడకశిర నియోజకవర్గంలోని ఆగళి మండల కేంద్రంలో జనవరి 14న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి హాజరై, సంప్రదాయ పద్ధతుల్లో నిర్వహించిన ముగ్గుల పోటీలు, కోళ్ల పందాలు (కత్తులు లేకుండా), ఎద్దుల పోటీలు వంటి కార్యక్రమాలను అభినందించారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన జడ్పిటిసి ఉమేష్ , మండల టిడిపి నాయకులు, మహిళా సంఘాలు, యువతను ఆయన ప్రత్యేకంగా ప్రశంసించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ: "ఇలాంటి సాంప్రదాయ కార్యక్రమాలు యువతకు మన సంస్కృతిని పరిచయం చేస్తాయి. రాబోయే తరాలకు సంక్రాంతి పండుగ విలువలు అందిపుచ్చుకునేలా చేస్తాయి" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ, మార్కెట్ యార్డ్ కన్వీనర్ గురుమూర్తి, సింగిల్ విండో అధ్యక్షుడు కుమార్ స్వామి, ఎంపీపీ కామరాజ్, మాజీ ఎంపీపీ నరసింహప్ప తదితరులు పాల్గొన్నారు.మడకశిర ప్రజలకు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు , మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి భోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు తెలిపారు.

# పేదప్రజల సంతోషమే నిజమైన సంక్రాంతి



### – ప్రతీ ఒక్కరూ సంక్రాంతిని ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలి
### – పేద ప్రజలకు వస్త్రదానం చేసిన ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు పిన్నింటి వెంకట భానోజీ నాయుడు

**రణస్థలం , ప్రజాజ్యోతి న్యూస్ :** పేద ప్రజలు సంతోషంగా సంక్రాంతిని జరుపుకున్నపుడే తనకు నిజమైన సంక్రాంతి అని ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు పిన్నింటి వెంకట భానోజీ నాయుడు పేర్కొన్నారు. రణస్థలం మండలం రణస్థలం పంచాయతీలో ప్రతీ సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా పేదలకు వస్త్రదానం, ఆడపడుచులకు చీరలతో పాటు గాజులకు కొంత నగదు బానోజీ నాయుడు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పేదవాడు తెలుగువారి పెద్ద పండుగ అయినటువంటి సంక్రాంతిని ఆనందంగా జరుపుకోవాలన్నారు. ఎవరికి ఎటువంటి ఇబ్బంది కలగకూడదని అందరు సంతోషంగా ఉండాలన్నదే తన ఆకాంక్ష అని తెలిపారు. గ్రామ అభివృద్ధి తో పాటు సామాజిక సేవలో ముందుండేలా ఇటువంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ప్రతినిధి మజ్జి వెంకట రమణ , వాళ్ళే రమణ , లంక రామారావు , పిన్నింటి రామారావు, పిన్నింటి సత్యారావు, కరిమజ్జి గోవింద, ఏ .ఎం.సి డైరెక్టర్ కెల్ల అప్పలనాయుడు, గుడిపాటి ప్రదీప్ కుమార్, చందక లక్ష్మణరావు, గులివిందల శంకర్, లంక రమణ, గొర్లె గోవింద,సువ్వాడ రమణ, పిన్నింటి నీలకంఠం ,కర్లీ సీతారాం , కుప్పిలి అప్పారావు, పంపురెడ్డి అప్పలనాయుడు, కరిమజ్జి అప్పలనాయుడు, పిన్నింటి వెంకటరావు, పిన్నింటి అప్పలనాయుడు పిన్నింటి ప్రకాష్, పిన్నింటి సూర్యారావు, యువత, పంచాయతీ ప్రజలు పంచాయతీ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రంగనాథ స్వామి ఆలయంలో శ్రీకృష్ణ గోదాదేవిల కళ్యాణం

**జనవరి 14 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** పులివెందుల పట్టణంలోని పురాతనమైనటువంటి శ్రీ రంగనాథ స్వామి ఆలయంలో భోగి పండుగన సందర్భంగా శ్రీకృష్ణ గోదాదేవిల కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు రాజేష్ శర్మ నాగేంద్ర శర్మల ఆధ్వర్యంలో ఈ కళ్యాణాన్ని నిర్వహించారు. కళ్యాణంలో ఉపాధ్యాయులు శ్రీనివాసులు, లెక్చరర్ వెంకటరామిరెడ్డి దంపతులు ఉబయదారులుగా పాల్గొన్నారు. అంతకుముందు భోగి పండుగను పురస్కరించుకొని ఆలయంలో భోగి మంటలను ఈవో కె.వి. రమణ ఆధ్వర్యంలో ఉదయం వేయడం జరిగింది స్వామి వారికి ప్రత్యేక అభిషేకం పూజలు నిర్వహించారు అనంతరం కల్యాణ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కళ్యాణ కార్యక్ర మంలో శ్రీ రంగనాథ స్వామి శాశ్వత ఉభయ దారులు చల్లా వంశీయులు శ్రీ గోదామాత విగ్రహ దాతలు కట్టకింది పల్లె



ఆదినారాయణ, భక్తవత్సలం నాయుడు చల్లా చంద్రశేఖర్ నాయుడు,అలాగే నూలు పూజ ఉత్సవ ఉభయ దారులు నారాయణ, అంకాలమ్మ దేవస్థానం చైర్మన్ తిరుమల శెట్టి నాగేంద్రప్రసాద్ దంపతులు, శ్రీ రంగనాథ ట్రస్ట్ తరఫున సీఈఓ అల్లం రంగనాయకులు రాయల్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమానికి మహిళలు పెద్ద సంఖ్యల హాజరయ్యారు. అనంతరం అన్న ప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు.30 రోజులు పాటు గీతా పారాయణం గోదా దేవి పాశురాల ఆలాపన.శ్రీ రంగనాథ స్వామి ఆలయంలో ధనుర్మాసాన్ని పురస్కరించుకొని పట్టణానికి చెందినటువంటి రిటైర్డ్ లెక్చరర్ నాగమలారెడ్డి పార్వతి దంపతుల ఆధ్వర్యంలో వారి బృందం 30 రోజులపాటు భగవద్గీత పారాయణము, గోదాదేవి పాశురాల ఆలాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. బుధవారం చివరి రోజు వారు ఈ కార్యక్రమాన్ని ఎంతో ఘనంగా నిర్వహించారు.

# ముల్లూరులో ఘనంగా సంక్రాంతి ఆటల పోటీలు ప్రారంభం



**కూనవరం,జనవరి 14 (ప్రజాజ్యోతి):** కూనవరం మండలం ముల్లూరు గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ఆటల పోటీలు ఉత్సాహంగా కొనసాగుతున్నాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కూనవరం సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ రామకృష్ణ హాజరై రిబ్బన్ కటింగ్ చేసి పోటీలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎస్ఐ రామకృష్ణ మాట్లాడుతూ, యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని,చదువు మరియు క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.ముఖ్యంగా మద్యానికి బానిస కాకుండా, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని యువతకు హితవు పలికారు.గ్రామాల్లో ఇలాంటి ఆటల పోటీలు నిర్వహించడం వల్ల ఐక్యత, శారీరక దృఢత్వం పెరుగుతాయని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచి బొగ్గ వెంకమ్మ,మేకల నాగేశ్వరావు,సోమక సత్యనారాయణ,తంగల కన్నారావు,కట్నం వెంకటరామయ్య,గంపల రాజు, మేకల విజయ్,చిందిరాల రవి, తుంగల చందు,బర్ల రాకేష్, ధారాజు,సేలం కన్నయ్య,సేలం బ్రహ్మయ్య,వెంకయ్య,సేలం వంశీ, సేలం పిచ్చయ్య, తుంగల శ్రీను,తుంగల సత్యనారాయణ, సోమక లక్ష్మణ్, పైద భద్రయ్య, ఇందిరాల సత్యనారాయణ, శ్యామల విష్ణు,మాడె ఇస్సాకు, మాడే వెంకన్న బాబు, సోడే వెంకటేష్,సోడే నాగేశ్వరావు, సేలం సుబ్బారావు, సేలం బ్రహ్మయ్య ,లంక గోపి విజయ్, కట్ట ప్రభాకర్, సేలం సత్యం, చిందిరం సాయినాథ్, సింధరం సత్యనారాయణ,సిరసాని శంకర్రావు,తాళ్లూరి సత్యనారాయణ,పొన్నాల శ్రీను తదితరులు పాల్గొన్నారు. అలాగే పెద్దలు, యువత, మహిళలు భారీ సంఖ్యలో హాజరై సంక్రాంతి సంబరాలను మరింత సందడిగా మార్చారు.

# మండల స్థాయి కబడ్డీ పోటీలలో విజేతగా నిలిచిన గుడిపాడు జట్టు

### మొదటి విజేతకు 10000 బహుమతి అందజేత





**దువ్వూరు, జనవరి 14 ( ప్రజా జ్యోతి ) :** దువ్వూరు మండలం గుడిపాడు గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామంలోని కొత్త రామాలయం నందు మండల స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించారు. మంగళవారము, బుధవారము రెండు రోజులు 13 జట్లు కబడ్డీ పోటీలలో పాల్గొని ఆట ఆడారు. ఈ పోటీలలో గుడిపాడు జట్టు విజేతగా నిలవడం జరిగిందని కమిటీ సభ్యులు తెలిపారు. మొదటి బహుమతి పదివేలు, రెండో బహుమతి 6000, మూడో బహుమతి 3000, మొదటి బహుమతి గుడిపాడు సూర్య జట్టు, రెండో బహుమతి మచనపల్లె జట్టు, మూడో బహుమతి గుడిపాడు రఫీ జట్టు విజయం సాధించినట్లు కమిటీ సభ్యులు తెలిపారు.

# గండికోట ఉత్సవాలు విజయవంతంగా నిర్వహించినందుకు ప్రభుత్వం తరుపున ధన్యవాదాలు తెలిపిన జిల్లా కలెక్టర్




**జనవరి 14 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** గండికోట ఉత్సవాలు – 2026 కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు కృషి చేసిన జిల్లా అధికారులు, డివిజన్ మరియు మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, విజ్ క్రాఫ్ట్ టీమ్, మీడియా ప్రతినిధులు, సోషల్ మీడియా బృందానికి జిల్లా యంత్రాంగం తరపున జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి గారు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజంపేట సబ్ కలెక్టర్ భావన, ఇంచార్జి జాయింట్ కలెక్టర్ మరియు డీఆర్ఓ విశ్వేశ్వర నాయుడు, జిల్లా అధికారులు సురేష్ కుమార్, ఓబులమ్మ, రాజ్యలక్ష్మి, కిరణ్ కుమార్, విజయ కుమార్, ఆర్‌డీఓలు సాయి శ్రీ, జాన్ ఇర్విన్, చిన్నయ్య, కడప మున్సిపల్ కమిషనర్ మనోజ్ రెడ్డి తదితరులను జిల్లా కలెక్టర్ గారు అభినందించారు. మూడు రోజుల పాటు వైభవంగా సాగిన గండికోట ఉత్సవాలు – 2026 కార్యక్రమాలు మంగళవారం రాత్రితో విజయవంతంగా ముగిశాయి.

# విరూపాక్షేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి టీటీడీ నిధులు. 45 లక్షలు

### మంత్రి నారాయణ వెల్లడి



**ముత్తుకూరు జనవరి 14 (ప్రజా జ్యోతి) :** మండల పరిధిలోని ఈపూరు గ్రామంలో గల దేవదాయ ధర్మాదాయ శాఖకు చెందిన విరూపాక్షేశ్వర స్వామి ఆలయ పునరుద్ధరణ పనులకు రాష్ట్ర ప్రభుత్వం తిరుమల తిరుపతి దేవస్థానం ద్వారా 45 లక్షల రూపాయలు మంజూరు చేస్తుందని రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ వెల్లడించారు. బుధవారం మంత్రి తన కుటుంబ సభ్యులతో కలిసి ఆనవాయితీ ప్రకారం సాంప్రదాయబద్ధంగా ఆలయానికి విచ్చేసి స్వామిని దర్శించుకుని అభిషేకం.పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో వేదమంత్రాలు నడుమ ఘనంగా స్వాగతం పలికారు.మంత్రి కుటుంబ సభ్యులు ఆలయం చుట్టూ ప్రదక్షిణాలు చేసి పట్టు వస్త్రాలును స్వామికి సమర్పించారు పూజ కార్యక్రమం అనంతరం ఆలయ అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేశారు. తదుపరి మంత్రి మీడియాతో మాట్లాడారు. టిటిడి నిధులే కాకుండా తమ పిల్లలు ఆలయ అభివృద్ధి పనులకు విరాళంగా మరో 25 లక్షల రూపాయలు ఇస్తున్నట్లు తెలిపారు . సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సూచన మేరకు విరాళాలు, నిధులు ఇచ్చినట్లు పేర్కొన్నారు. గత 72 సంవత్సరాల గా తమ కుటుంబ సభ్యులు పై గ్రామానికి విచ్చేసి స్వామిని దర్శించుకోవడం ఆనవాయితీగా వస్తుందని హర్షం వ్యక్తం చేశారు విరూపాక్షేశ్వర ఆలయం అభివృద్ధికి ఎల్లవేళలా తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని ఆయన అన్నారు. మంత్రి వెంట టిడిపి నాయకులు. ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ భాస్కర్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

# 200 మంది పేద గిరిజన మహిళలకు చీరలు పంపిణీ

### టిడిపి సీనియర్ నాయకులు పబ్బారెడ్డి రామచంద్రారెడ్డి.

**ముత్తుకూరు జనవరి 14 ప్రజా జ్యోతి ) :** నారికేల్లపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పబ్బారెడ్డి రామచంద్రారెడ్డి తమ సొంత నిధులతో సుమారు 200 మంది పేద గిరిజన మహిళలకు చీరలను పంపిణీ చేశారు. బుధవారం స్థానికంగా జరిగిన కార్యక్రమానికి మండల టిడిపి అధ్యక్షుడు నీలం మల్లికార్జున యాదవ్ విచ్చేసి కార్యక్రమంలో పాల్గొన్నారు. తదుపరి దాత పబ్బారెడ్డి విలేకరులతో మాట్లాడారు. భోగి. సంక్రాంతి. పండుగలు నేపథ్యంలో గిరిజన మహిళలకు తమ సొంత నిధులతో చీరలు పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు . ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సహకారంతో సేవా కార్యక్రమం నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఆయన ప్రజలందరికీ భోగి.సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. అందరూ ఉత్సాహంగా పండుగలు జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అధికార పార్టీ నాయకులు పేట విజయ శేఖర్, అద్దంకి సురేష్, తాండ్ర అంజయ్య,



ఆలపాక బాల కుమార్, రాగాల మహేంద్ర, రాగాల మస్తానయ్య, రాగాల మహేంద్ర, తిన్నెలపూడి వెంకయ్య, నెట్రంబాక శివయ్య , గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు వస్త్రాల పంపిణీ

**- ఆధ్యాత్మికతతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్న కంచి కామాక్షి విశ్వ బ్రాహ్మణ సేవా సంఘం ,ఆలయ కమిటీ**

**- 20 సంవత్సరాలుగా భోగి నాడు నిరుపేదలకు వస్త్రాల పంపిణీ**

**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్ :** నేటికి 20 సంవత్సరాలుగా భోగి పండుగ సందర్భంగా పొందూరు మండల కేంద్రంలో వెలసియున్న కంచి కామాక్షి విశ్వ బ్రాహ్మణ సేవా సంఘం ,ఆలయ కమిటీ తరపున పేద ప్రజలకు వస్త్రాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మెన్, జిల్లా అద్యక్షులు సింహాద్రి ధనుంజయ రావు ,అధ్యక్షులు కొండపల్లి సూర్యనారాయణ ( రమణ ) ఆధ్వర్యంలో కొంతమంది వ్యక్తుల సహకారంతో ఈ ఏడాది మరింత ఉత్సాహంగా ఈ పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి నిరుపేదలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. విశిష్ట అతిథిగా బొడ్డేపు నాగేశ్వర రావు హాజరైయ్యారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సింహాద్రి ధనుంజయ రావు.మాట్లాడుతూ పొందూరులో గత రెండు దశాబ్దాలుగా కంచి కామాక్షి ఆలయం భక్తులకు ఆద్మాతిక కేంద్రంగా నిలుస్తుందన్నారు.సంఘ సభ్యులు ,గ్రామ పెద్దలు ,ఆలయ కమిటీ , గ్రామ ప్రజల సమష్టి కృషి తో ప్రతీ ఏడాది నిరుపేదలు సంక్రాంతి పండుగను ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలనే ఉద్దేశ్యంతో ఈ పంపిణీ కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహిస్తున్నామన్నారు. ఈ ఏడాది భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనడం మరింత సంతోషకరమని తెలిపారు.భవిష్యత్ లో కూడా ఆలయ అభివృద్ధి ,సామాజిక కార్యక్రమాలు మరింతగా చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు కాకినాడ సత్తిబాబు ,తరణి ఉమామహేశ్వర రావు ,తరణి అప్పల రాజు ,కొండపల్లి మధుబాబు ముందూరు కోటేశ్వర రావు, సింహాద్రి చంటి , సాథివిల్లి దుర్గా ప్రసాద్ , కుతుర్తి నాగేశ్వర రావు , చిత్తూరు చంద్ర రావు ,గిడిజాల మోహన్ ,రమేష్ , , బొండాడ వెంకటేష్ , తరిని నాగేశ్వరరావు, లోపింటి మంగరాజు , సింహాద్రి చంటి , జరజాపు సూరిబాబు గిడిజాల భాస్కర రావు , బొద్దూరు హరి ,సాథివిల్లి నాని ,పొందూరు ,జి సిగడాం మండలాల విశ్వ బ్రాహ్మణ సేవా సంఘం ,ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





# ముగ్గులు--గంగిరెద్దులు--కోలాటాల మధ్య పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో సంక్రాంతి సందడి

**బాపట్ల జనవరి 14 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** బాపట్ల జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్ సంక్రాంతి సంబరాలతో పండుగ కళను సంతరించుకుంది. జిల్లా పోలీస్ శాఖ నిర్వహించిన సంక్రాంతి సంబరాలు -- 2026 కార్యక్రమానికి జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ఐపీఎస్ కుటుంబసమేతంగా హాజరై సంబరాలకు మరింత శోభను చేకూర్చారు.నిత్యం విధి ఒత్తిడిలో ఉండే పోలీస్ అధికారులు, సిబ్బంది ఈ వేడుకల్లో కుటుంబాలతో కలిసి పాల్గొని ఉత్సాహంగా సందడి చేశారు. పరేడ్ గ్రౌండ్ అంతా ఎడ్లబండ్లు, గంగిరెద్దుల నృత్యాలు, హరిదాసుల భక్తి గీతాలు, మహిళల కోలాటాలు, చిన్నారుల నృత్యాలతో గ్రామీణ వాతావరణాన్ని తలపించింది.మహిళా పోలీస్ అధికారులు, సిబ్బంది వేసిన సంప్రదాయ ముగ్గులు పండుగ శోభను రెట్టింపు చేశాయి. తెలుగు సంస్కృతిని ప్రతిబింబించే గొబ్బెమ్మలు, బసవన్నల చిత్రాలతో రూపొందించిన ముగ్గులను ఎస్పీ పరిశీలించి సృజనాత్మకతను అభినందించారు.కబడ్డీ, వాలీబాల్ పోటీలు ఉత్కంఠగా సాగగా, చిన్నారులు మరియు మహిళలకు నిర్వహించిన ఆటలు సంబరాలకు మరింత ఉత్సాహాన్ని తెచ్చాయి. విజేతలకు బహుమతులు అందజేసిన ఎస్పీ, గెలుపోటముల కంటే ఐక్యత, జట్టు స్ఫూర్తే ముఖ్యమని పేర్కొన్నారు.అనంతరం మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, పండుగ ప్రయాణాల్లో అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచించారు. ఇటువంటి కార్యక్రమాలు పోలీస్ సిబ్బందికి మానసిక ఉత్సాహాన్ని ఇస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో బాపట్ల, చీరాల, రేపల్లె సబ్ డివిజన్లకు చెందిన పోలీస్ అధికారులు, సిబ్బంది, మహిళా పోలీసులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# జమ్మలబండలో మాల మహానాడు ఐదు మండలాల ఐక్యవేదిక

**ఫిబ్రవరి 14న కళాకారుల పెన్షన్ హక్కులపై కీలక సమావేశం**

**మడకశిర, జనవరి 14 (ప్రజా జ్యోతి): మడకశిర ఇంచార్జ్ :** మడకశిర నియోజకవర్గంలోని ఐదు మండలాల మాల మహానాడు నాయకులు, కార్యకర్తలు, కళాకారులు ఫిబ్రవరి 14న గుడిబండ మండల పరిధిలోని జమ్మలబండ గ్రామపంచాయతీలో ప్రత్యేక సమావేశానికి సన్నద్ధమవుతున్నారు. ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే ఈ సమావేశంలో కళాకారుల పెన్షన్ సమస్యలపై సమగ్ర చర్చ జరగనుంది.ఈ ఐక్యవేదిక ద్వారా పెన్షన్ హక్కుల సాధన కోసం కార్యాచరణ ప్రణాళిక రూపొందించేందుకు మాల మహానాడు నేతలు కృషి చేయనున్నారు. ఉరుముల కళాకారులు, సంఘ నాయకులు, అక్కచెల్లెళ్ళు పెద్ద సంఖ్యలో హాజరై తమ మద్దతును ప్రకటించనున్నారు.ఈ సందర్భంగా మాల మహానాడు గుడిబండ మండల కార్యదర్శి గోవిందరాజు మాట్లాడుతూ -- "కళాకారుల హక్కుల సాధన కోసం ఐదు మండలాల మాల మహానాడు నేతలు ఒకే వేదికపైకి రావడం చారిత్రాత్మకం. అందరూ తప్పకుండా హాజరై సంఘీభావం తెలపాలి" అని పిలుపునిచ్చారు.నిర్వాహకుల ప్రకారం, ఈ సమావేశం కళాకారుల భవిష్యత్ కోసం కీలక మలుపుగా నిలవనుంది.

# తుగ్గలి పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాల ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపినతుగ్గలి ఎస్సై నరేష్



**తుగ్గలి జనవరి 14 ( ప్రజా జ్యోతి) :** సంక్రాంతి పండుగ ప్రతి ఒక్కరు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కుటుంబ సభ్యులతో ఆనందంగా సంప్రదాయంగా జరుపుకోవాలని తుగ్గలి ఎస్సై నరేష్ అన్నారు.ప్రతిఇంట ఆనందం వెల్లివిరి యాలి, భోగ భాగ్యాల భోగి,సుఖ సంతోషాల సంక్రాంతి,కమ్మని వంటల కనుమ,కలబోసి అందరి ఇంట ఆనందం వెల్లివిరియాలని,మన సంస్కృతిసంప్రదా యాలకు, సొంత గ్రామాల మీద మమకారానికి, రైతులకు ఇచ్చే గౌరవానికి ప్రతీక మకర సంక్రాంతి‘ అని, పండుగ సంబరాల తో శుభాలకు, సుఖసంతోషాలకు నెలవు కావాలని, రైతుల ఇంట ఆనందాలు వెల్లివిరియాలని, భోగి, సంక్రాంతి, కనుమ పండుగలను సంతోషంగా జరుపుకోవాలని కోరుతూ అందరికీ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

# అహోబిలేశుని ఫార్వేట ఉత్సవాలకు పల్లకి ముస్తాబు



**ఆళ్లగడ్డ ప్రజా జ్యోతి న్యూస్ జనవరి 14 :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన అహోబిలంలో ఈనెల 16 నుండి ప్రారంభమవుతున్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఫార్వేట ఉత్సవాల సందర్భంగా శ్రీవారి పార్వేట ఉత్సవ పల్లకి ముస్తాబు అయింది. శ్రీ స్వామి వారి పల్లకిని రంగులతో అలంకరించి తీర్చిదిద్దారు. ఈనెల 16 న రాత్రి దిగువ అహోబిలం శ్రీ ప్రహ్లాద వరదస్వామి, ఎగువ అహోబిలం శ్రీ జ్వాలా నరసింహస్వామి వారు పారువేటకు ప్రయాణమై మొదటి గ్రామమైన బాచేపల్లి గ్రామాన్ని చేరుకుంటారు.శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి పారవేట ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు అహోబిలం సీఈఓ వి ఎల్ ఎన్ రామానుజన్ తెలిపారు.


# జొన్నగిరి పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాల ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన

**జొన్నగిరి ఎస్సై మల్లికార్జున**



**తుగ్గలి జనవరి 14 ( ప్రజా జ్యోతి) :** సంక్రాంతి పండుగ ప్రతి ఒక్కరు కుటుంబ సభ్యులతో ఆనందంగా సంప్రదాయంగా జరుపుకోవాలని జొన్నగిరి ఎస్సై మల్లికార్జున అన్నారు.ప్రతిఇంట ఆనందం వెల్లివిరియాలి,భోగ భాగ్యాల భోగి,సుఖ సంతోషాల సంక్రాంతి,కమ్మని వంటల కనుమ,కలబోసి అందరి ఇంట ఆనందంవెల్లివిరియాలని,మన సంస్కృతిసంప్రదాయాలకు,సొంత గ్రామాల మీద మమకారానికి, రైతులకు ఇచ్చే గౌరవానికి ప్రతీక మకర సంక్రాంతి‘ అని, పండుగ సంబరాల తో శుభాలకు, సుఖసంతోషాలకు నెలవు కావాలని, రైతుల ఇంట ఆనందాలు వెల్లివిరియాలని, భోగి, సంక్రాంతి, కనుమ పండుగలను సంతోషంగా జరుపుకోవాలని కోరుతూ అందరికీ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

# చాగలమర్రి అమ్మవారిశాలలో భోగి పండగ వైభోగం..

**చాగలమర్రి ప్రజా జ్యోతి న్యూస్ జనవరి 14 :** చాగలమర్రి గ్రామంలో భోగి పండగ సందర్భంగా శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవి ఆలయంలో ధనుర్మాసం పూజతో పాటు ఆర్యవైశ్య మహిళల ఆధ్వర్యములో భోగి మంటలు అత్యంత వైభవంగా కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో చాగలమర్రి ఆర్యవైశ్యులు దంపతులుగా కుటుంబసభ్యులుగా పాల్గొని నృత్యాలతో అలరించారు.ధనుర్మాసం పూజలు నెల రోజులపాటు ప్రతి రోజు వచ్చిన భక్తులకు జూటూరు సుబ్రమణ్యం ధర్మపత్ని నాగమణి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.అదే విధంగా ప్రతి రోజు ధనుర్మాసం పూజలకు సహకరించిన ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మదళ్ళపల్లె లక్ష్మీనారాయణ కు శాలువ కప్పి సత్కరించారు.అమ్మవారి సేవలో భాగమై వేదమంత్రాలతో విశేష పూజలు జరిపిస్తున్న ఆలయ పూజారి పుల్లేటికుర్తి రాధాకృష్ణ కు శాలువ కప్పి అభినందించారు.ధనుర్మాసం పూజలు ఉభయదారులుగా పాల్గొన్న గుండా సురేష్ ధర్మపత్ని ప్రసన్న కుమారుడు శశాంక్ , కుమార్తె మోక్ష శ్రీ కుటుంబసభ్యులు పాల్గొన్నారు.జూటూరు సుబ్రమణ్యం మాట్లాడుతూ చాగలమర్రి అమ్మవారిశాల ఆవరణంలో భోగి మంటలు వేయడం సంక్రాంతి సంబరాల్లో భాగం, ఇది దక్షిణాయనానికి వీడ్కోలు పలుకుతూ ఉత్తరాయణాన్ని స్వాగతిస్తుంది, అలాగే పాత కష్టాలను, ప్రతికూలతలను అగ్నికి ఆహుతి చేసి, కొత్త సంవత్సరంలోకి కొత్త ఆశలతో అడుగుపెట్టడానికి గుర్తుగా ఉంటుందన్నారు.అలాగే టీటీడీ వంటి ఆలయాలు సాంప్రదాయ పద్ధతిలో భోగి మంటలు వేయించి, భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతిని కలిగిస్తాయి , ఇది సంక్రాంతి వేడుకలకు ప్రారంభ సూచన అని తెలిపారు.

# పాలవెంకటాపురంలో వైభవంగా శ్రీశ్రీశ్రీ కొల్లాపురమ్మ జాతర.

**భక్తిశ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకున్న టీడీపీ యువ నాయకులు కె.ఎల్.జితేంద్ర గౌడ.**

**జాతరలో పాల్గొన్న పలువురు టీడీపీ సీనియర్ నాయకులు.**



**కళ్యాణదుర్గం : జనవరి 14,(ప్రజా జ్యోతి),డివిజన్ ఇంఛార్జి శివశంకర్. :** నేడు కళ్యాణదుర్గం పరిధిలోని బ్రహ్మసముద్రం మండలం పాలవెంకటాపురం గ్రామంలో వెలసిన శ్రీశ్రీశ్రీ కొల్లాపురమ్మ దేవి జాతర మహోత్సవం బుధవారం అత్యంత వైభవంగా జరిగింది.సంక్రాంతి పండుగ వేళ జరిగిన ఈ జాతరతో గ్రామంలో ఆధ్యాత్మిక సందడి నెలకొంది.టీడీపీ నాయకులు పాలబండ్ల సురేంద్ర ప్రత్యేక ఆహ్వానం మేరకు ఈ వేడుకలకు టీడీపీ యువ నాయకులు కె.ఎల్. జితేంద్ర గౌడ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా జితేంద్ర గౌడ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ,ఈ సంక్రాంతి పండుగ అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని,అమ్మవారి కృపతో నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.దర్శనానంతరం ఏర్పాటు చేసిన అన్నదాన విందులో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో టీడీపీ నాయకులు,భక్తులు పాల్గొని జాతరను జయప్రదం చేశారు.ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు రాయలదొడ్డి మంజు,నాగిరెడ్డి పల్లి సర్పంచ్ సందీప్,మాజీ కన్వీనర్ డి.కె.రామాంజినేయులు, మాజీ సర్పంచ్ దండు సత్తి,బ్రహ్మసముద్రం లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# జనసేన జెండా ఆవిష్కరణన ఏర్పాట్లను పరిశీలించిన జనసేన నాయకులు.

**త్వరలో ఘనంగా కోనాపురం గ్రామంలో జనసేన జెండా ఆవిష్కరణ.**



**కళ్యాణదుర్గం : జనవరి 14,(ప్రజా జ్యోతి),డివిజన్ ఇంఛార్జి శివశంకర్. :** నేడు కళ్యాణదుర్గం పరిధిలోని బ్రహ్మసముద్రం మండలం కోనాపురం గ్రామంలో త్వరలో ఘనంగా నిర్వహించబోయే జనసేన జెండా ఆవిష్కరణ కార్యక్రమ ఏర్పాట్లను కళ్యాణదుర్గం నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ శ్రీ బాల్యం రాజేష్ స్వయంగా పరిశీలించడం జరిగింది.అనంతరం జెండా ఆవిష్కరణ మరియు సభ ఏర్పాట్లకు తగిన సూచనలు చేయడం జరిగింది.అతిత్వరలో జనసేన జిల్లా అధ్యక్షులు,అహుడ చైర్మన్ శ్రీ టి.సి.వరుణ్ గారు మరియు జనసేన జిల్లా ముఖ్య నాయకులు ముఖ్య అతిథులుగా విచ్చేయుచున్న జనసేన జెండా ఆవిష్కరణ కార్యక్రమంను ఘనంగా నిర్వహిస్తున్నట్లు జనసేన నాయకులు వివరించారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు గంగరాజు,వి.హెచ్.రాయుడు, కరేగౌడు,మణికంఠ,దండు తిప్పేస్వామి, ఓబులేష్, తదితరులు ఉన్నారు.

## అమ్మవారి శాలలో భోగి పండగ వైభోగం..



**చాగలమర్రి రూరల్ జనవరి 14 (ప్రజా జ్యోతి) :** మండల కేంద్రమైన చాగలమర్రిలోని అమ్మవారి శాలలో సంక్రాంతి శుభ సందర్భంగా భోగి పండగ మంటలను ఆర్యవైశ్య సంఘ నాయకులు, అత్యంత వైభవంగా నిర్వహించారు. పండుగ సందర్భంగా వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆలయంలో ప్రత్యేక పూజలతో పాటు మహిళలతో భోగిమంట అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పూజకు హాజరైన మహిళలకు జూటూరు సుబ్రహ్మణ్యం సతీమణి నాగమణి చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు లక్ష్మీ నారాయణకు శాలువా కప్పి సత్కరించారు. కొత్త సంవత్సరంలోకి అడుగు పెట్టడానికి శివారంభమన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ నాయకులు, ఆర్యవైశ్య మహిళా నాయకురాలు, తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం చేసిన సిఆర్పి..



**చాగలమర్రి రూరల్ జనవరి 14 (ప్రజా జ్యోతి) :** మండల కేంద్రమైన చాగలమర్రిలోని ఎంఆర్సి భవనంలో సిఆర్పి గా విధులు నిర్వహిస్తున్న కొండయ్య సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా రక్తదానం చేశారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూ రక్తదానం చేయడం ద్వారా ఒక నిండు ప్రాణమును బ్రతికించిన వారు అవుతామని కొండయ్య తెలిపారు. రక్తదానం 49వ సారి అత్యవసర పరిస్థితుల్లో రక్తం అవసరమైనప్పుడు ఇవ్వడం జరుగుతుం దన్నారు. జీవితంలో నేను అంధుడనైనప్పటికీ కృత నిశ్చయంతో చేస్తుండడం పట్ల ఎంఈఓ, ఉపాధ్యాయ సంఘ నాయకులు, గ్రామస్తులు అభినందనలు తెలియజేశారు.

## ఉద్యోగుల డి ఏ విడుదలపై హర్షం..




**చాగలమర్రి జనవరి 14(ప్రజా జ్యోతి) :** ఉద్యోగులకు పెండింగ్ లో ఉన్న డి ఎ, అరియర్స్ ప్రభుత్వం విడుదల చేయడంతో ఎస్ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షులు శివశంకర్, సురేష్ అప్ప, తదితర నాయకులు హర్షం వ్యక్తం చేశారు. బుధవారం ఎస్ టి యు కార్యాలయంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు అలవెన్స్, అరియర్స్ రూ 1,100 కోట్లను ప్రభుత్వం విడుదల చేయడం అభినందనీయమని రాష్ట్ర ఉపాధ్యక్షులు శివశంకర్ అన్నారు. 30 నెలల అరియర్స్, మూడు విడుదల్లో విడుదల చేస్తున్నట్లు ప్రభుత్వం జీవో విడుదల చేసిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 2.25 లక్షల మంది పెన్షనర్లకు ఆర్థిక లబ్ధి చేకూరుతుందన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కౌన్సిలర్ సురేష్ అప్ప, రాజశేఖర్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

## భోగి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు



**బాపట్ల జనవరి 14 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** భోగి పండుగను పురస్కరించుకుని బాపట్ల పట్టణంలోని శ్రీ సుందరవల్లి రాజ్యలక్ష్మి సమేత శ్రీ క్షీర భావన్నారాయణ స్వామి వారి దేవాలయం వద్ద భోగి మంటలను వెలిగించి ప్రత్యేక పూజలు నిర్వహించారు బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు . ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, సిరిసంపదలతో జీవించాలని ఆకాంక్షిస్తూ దేవుడిని ప్రార్థించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు మాట్లాడుతూ, భోగి అనేది పాతదనాన్ని విడిచి కొత్త జీవనానికి సంకేతమని తెలిపారు. శీతాకాలపు చలిని చీల్చుకుంటూ వెలిగే భోగి మంటలు ప్రజల జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. భోగిమంటల్లో పాతదనం ఎలా కాలిపోతుందో, అలాగే ప్రతి ఒక్కరి జీవితాల్లోని అడ్డంకులు, కష్టాలు తొలగిపోయి సుభిక్షత, శాంతి, విజయాలు కలగాలని కోరుకున్నారు. తెలుగు ప్రజలందరికీ భోగి పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రతి ఒక్కరూ తలపెట్టిన కార్యాల్లో విజయం సాధించాలని ఆకాంక్షించారు. భోగి పండుగతో ప్రజల జీవితాల్లో సకల శుభాలు ప్రారంభం కావాలని దేవుడిని ప్రార్థించినట్లు తెలిపారు.

# తండ్రి అడుగుజాడల్లో.... కొత్తపల్లి కుటుంబం.





**భోగి, సంక్రాంతి పండుగ నాడు కుటుంబ సభ్యులందరూ ఒకే చోటకు.**
**ప్రామాణికంగా ఉమ్మడి కుటుంబ వ్యవస్థ.**

**ముత్తుకూరు, జనవరి 14( ప్రజా జ్యోతి) :** బ్రహ్మ దేవి గ్రామంలో కొత్తపల్లి కుటుంబానికి ఒక చరిత్ర, విలువలు, విశ్వసనీయత, అంకితభావం , సేవా దృక్పథం కలిగి ఉంది. ప్రధానంగా ఉమ్మడి కుటుంబ వ్యవస్థను పాటిస్తారు. తమ తండ్రి కొత్తపల్లి శ్రీనివాసులు అడుగుజాడలే ఆదర్శంగా నడుస్తున్నారు. సాధారణంగా కొన్ని కుటుంబాల్లో పండుగ వాతావరణాన్ని వారి ఇష్టానుసారంగా జరుపుకుంటారు. కొత్తపల్లి కుటుంబ సభ్యులు ఉమ్మడి కుటుంబ వ్యవస్థను పాటిస్తూ భోగి పండుగ తో పాటు సంక్రాంతి పండుగను సాంప్రదాయంగా ఉమ్మడి కుటుంబంగా జరుపుకుంటున్నారు. ఈ పండుగ మాత్రం బ్రహ్మ దేవి గ్రామంలోనే ఒకే చోట నిర్వహిస్తారు. కుటుంబ సభ్యులందరూ ఎంతో సంతోషంగా ఉత్సాహంగా మంచి వాతావరణంలో మెలుగుతారు. కొత్తపల్లి రమేష్ కుమార్ శర్మ, కొత్తపల్లి సాయి వెంకట సుబ్రహ్మణ్యం, కొత్తపల్లి మధుసూదన్ శాస్త్రి, కొత్తపల్లి మహేష్ కుమార్ తో పాటు కుటుంబ సభ్యులందరూ గత రెండు రోజులుగా గ్రామంలోనే సమిష్టిగా ఈ రెండు పండుగలు జరుపుకుంటున్నారు. భోగి పండుగను ఘనంగా జరిపారు. తమ పిల్లలతో కలిసి పండుగ యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తూ కుటుంబం సభ్యులు ఎలా ఉండాలి అనే విధానాన్ని పదిమందికి తెలిసేలా సంక్రాంతి పండుగను నిర్వహిస్తున్నారు. పండుగలు ఉమ్మడి కుటుంబంలో జరుపుకుంటే ఎలా ఉంటుందో ఒకసారి కొత్తపల్లి పండుగ సంబరాలు చూస్తే అర్థమవుతుంది.

## నల్లపాడు పరిధిలో కోడి కత్తుల తయారీ ముఠా గుట్టురట్టు





**గుంటూరు జనవరి 14 (ప్రజా జ్యోతి ప్రతినిధి) :** గుంటూరు జిల్లా నల్లపాడు పోలీస్ స్టేషన్ పరిధిలో కోడి పందేల కోసం అక్రమంగా కోడి కత్తులు తయా రు చేస్తున్న వ్యక్తిని స్పెషల్ బ్రాంచ్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు, ఎస్బీ డీఎస్పీ శ్రీనివాసులు, ఎస్బీ సీఐ అలహరి శ్రీని వాస్ పర్యవేక్షణలో జిల్లావ్యాప్తంగా కోడి పందేల నివారణకు పటిష్ట నిఘా కొనసాగుతోంది. ఈ క్రమంలో నాయు డుపేట అంబేద్కర్ కాలనీ (జిందాల్ ఫ్యాక్టరీ సమీపంలో)లోని ఓ నివాస గృహంలో కోడి కత్తులు తయారు చేసి అక్రమంగా విక్రయిస్తున్నట్టు సమా చారం అందడంతో పోలీసులు దాడి నిర్వహించారు. ఈ ఘటనలో బండి బాలచంద్ర (49), శ్రీనివాసరావు పేట, గుంటూరు నివాసిని అదుపులోకి తీసుకున్నారు. ఆయన వద్ద నుంచి 60 కోడి కత్తులు, కోడి కత్తులకు సాన పెట్టే మూడు మిషన్లను స్వాధీనం చేసుకుని నల్లపాడు పోలీస్ స్టేషన్‌కు తరలించారు. సంక్రాంతి సందర్భంగా కోడి పందేలు నిర్వహిస్తూ జీవహింసకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు.

## జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ IPS గారి ఆదేశాల మేరకు గుత్తి పోలీసు స్టేషన్ పరిధిలో వివిధ అంశాలపై అవగాహన కార్యక్రమాలు

### సామాజిక చెడులు, రోడ్డు భద్రత, సైబర్ మోసాలపై గ్రామాల్లో చైతన్యం చేసిన గుత్తి పోలీసులు



గుత్తి పోలీస్ స్టేషన్ పరిధిలోని లచ్చానిపల్లి, కొజ్జేపల్లి, చెర్లోపల్లి, పూలకుంట, బ్రాహ్మణపల్లి గ్రామాలలో సి.ఐ రామారావు తన సిబ్బందితో కలిసి అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు సామాజిక చెడులు వల్ల కలిగే దుష్పరిణామాలు... మద్యం, జూదం, మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే నష్టాలు గురించి వివరించారు. అదేవిధంగా... రోడ్డు భద్రతపై మాట్లాడుతూ హెల్మెట్ ధరించడం సురక్షితమన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. అలాగే... ప్రస్తుత పరిస్థితుల్లో పెరుగుతున్న సైబర్ మోసాలపై ప్రజలను అప్రమత్తం చేస్తూ, అనుమానాస్పద ఫోన్ కాల్స్, లింకులు, ఓటీపీలు ఎవరికీ చెప్పవద్దని తెలియజేశారు. ఆన్‌లైన్ మోసాల బారిన పడితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజల సహకారం ఎంతో అవసరమని, పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటుందని సి.ఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో గుత్తి పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## వైభవంగా జిల్లా స్థాయి ముగ్గుల పోటీలు

- కళింగ వేదిక ఆహ్వాన కమిటీ ఆధ్వర్యంలో దిగ్విజయంగా జరిగిన కార్యక్రమం
- అధిక సంఖ్యలో పోటీలలో పాల్గొన్న మహిళలు








**శ్రీకాకుళం , ప్రజాజ్యోతి న్యూస్:** భోగి , సంక్రాంతి, కనుమ సందర్భంగా శ్రీకాకుళం పట్టణంలో ఎన్టీఆర్ మున్సిపల్ గ్రౌండ్ సెవెన్ రోడ్ జంక్షన్ వద్ద కళింగ వేదిక ఆహ్వాన కమిటీ ఆధ్వర్యంలో వైభవంగా జరిగింది. మహిళలు ,పోటీలను వీక్షించే ప్రేక్షకులు సాంప్రదాయ దుస్తులు ధరించి ఈ పోటీల్లో పాల్గొనేందుకు అధిక సంఖ్యలో తరలివచ్చారు. మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం ,తోగరాం సర్పంచ్ వాణీ సీతారాం ,ఆమదాలవలస ఎమ్మెల్యే ,పొందూరు మండల మాజీ ఎంపీపీ కూన ప్రమీల , మాజీ మంత్రి కిల్లి కృపారాణి , జిల్లా పరిషత్ చైర్మెన్ పిరియా విజయ చేతుల మీదుగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. పొందూరు మండల పార్టీ మాజీ అధ్యక్షులు పప్పల రమేష్ కుమార్ , చింతాడ రామ్మోహన్ తదితర కళింగ వేదిక ఆహ్వాన కమిటీ సభ్యులు ఈ కార్యక్రమాన్ని ప్రత్యేకంగా పర్యవేక్షించారు. వీటితోపాటు ఆర్. కె టెక్ సొల్యూషన్స్ ఈ పోటీల గురించి విస్తృతంగా ప్రచారం చేశారు. సాంప్రదాయ పద్ధతులను స్మరించుకునేలా ఆనందోత్సాహాల మధ్య పోటీలు జరిగాయి. మహిళలు ఉత్సాహంగా ఈ పోటీలలో పాల్గొన్నారు. పోటీలలో గెలుపొందిన మహిళలకు ప్రథమ బహుమతిగా రూ. 20 వేలు ,ద్వితీయ బహుమతిగా రూ. 15 వేలు ,మూడవ బహుమతిగా రూ. 10 వేలు తో పాటు ఐదుగురికి కన్సులెన్స్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో దివ్వెల మాధురి , పూడి కమల , గుంట జ్యోతి , కూటికుప్పల పద్మ,కూన రమణమ్మ , బిర్లంగి భారతి ,తదితర మహిళలు పాల్గొన్నారు.

## తాగునీటి కష్టాలు తీర్చాలని ఖాళీ బిందెలతో గిరిజనుల నిరసన

**నార్నూర్ :** గ్రామంలో తాగునీటి కష్టాలు తీర్చాలని కోరుతూ ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ మండలం బేతాల్ గూడ, సోనాపూర్ గిరిజనులు ఖాళీ బిందెలతో నిరసన చేపట్టారు. గ్రామంలో 140 కుటుంబాలుండగా 7 వందల మంది జనాభా నివాసం ఉంటుందని గ్రామస్థులు వివరించారు. తాగు నీటి కోసం మిషన్ భగీరథ ద్వారా రెండు నీటి ట్యాంకులు, ఇంటింటా పైపులు, ట్యాపులు ఏర్పాటు చేసినా నేటికీ మిషన్ భాగీరథ( వీఱంంఱశీఅ దీష్ణుస్త్రఱతీష్ఠు) నీరు అందకపోవడం విచారకరమని అన్నారు. బేతాల్ గూడలో ఒక చేతిపంపు, సోనాపూర్‌లో ఒక్క చేతి పంపు ఉంది. నీళ్ల కోసం ఈ చేతి పంపుల వద్ద స్థానికులు గంటల తరబడి నిరీక్షించాల్సిన దుస్థితి నెలకొందని తెలిపారు. 40 ఏళ్ల క్రితం తాగునీటి కోసం వ్యవసాయ బావి నుంచి ఉన్న పైప్ లైన్‌కు మరమ్మతులు చేయడానికి పంచాయతీ వద్ద నిధులు లేకపోవడం ఇబ్బందిగా మారిందని వాపోతున్నారు. నీటి కష్టాలు తట్టుకోలేక బుధవారం గిరిజనులు ఖాళీ బిందెలతో రోడ్డుపై బైటాయించి నిరసన తెలిపారు. విషయం తెలుసుకున్న సర్పంచ్ జాదవ్ పరమేశ్వర్ అక్కడికి చేరుకుని స్థానికులను సముదాయించారు. నీటి సమస్యని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని సర్పంచ్ హామీ ఇచ్చారు.

# అధ్వానంగా రహదారి



**కూనవరం:** నిత్యం జనసంచారంతో రద్దీగా ఉండే కొండ్రాజుపేట రహదారికి మోక్షం లభించడం లేదు. టేకులబోరు నుంచి కొండ్రాజుపేట మీదుగా చినార్కూరు, పెదార్కూరు, కూటూరు మీదుగా చింతూరు మండలం చట్టి వరకూ ఉన్న రహదారి భారీ గోతులతో అధ్వానంగా మారింది. ఇది ఏడు పంచాయతీల పరిధిలోని 30 గ్రామాల గిరిజనులకు దగ్గర మార్గం. అర్ధ శతాబ్దం కిందట జిల్లా పరిషత్ ఆధ్వర్యంలో నిర్మించిన ఈ రహదారిని ఆ తర్వాత పట్టించుకునే నాథుడే లేడని గిరిజనులు వాపోతున్నారు.

### అభివృద్ధికి దూరం

కొండ్రాజుపేట రోడ్డును అభివృద్ధి చేయాలని పలువురు ప్రజాప్రతినిధులు, ఆయా గ్రామాలకు చెందిన గిరిజనులు ఏళ్ల తరబడి అధికారులకు విజ్ఞప్తులు చేస్తూనే ఉన్నారు. చింతూరు ఐటీడీఏలో అనేకసార్లు దరఖాస్తులు కూడా ఇచ్చారు. అయినా రహదారి అభివృద్ధికి చర్యలు తీసుకోలేదు. ఈ రోడ్డుకు ఇరువైపులా వందల ఎకరాల వ్యవసాయ భూములు ఉన్నాయి. రైతులు, వ్యవసాయ కూలీల రాకపోకలతో నిత్యం రద్దీగా ఉంటుంది. ట్రాక్టర్లు, వ్యాన్లు, ఆటోలపై వ్యవసాయ కూలీలు పొలం పనులకు వెళ్లడం, సాయంత్రం కాగానే ఇళ్లకు చేరుకోవడం జరుగుతుంది. రైతులు ఎరువులు, పురుగు మందులు, మిర్చి, పొగాకు నారును (మొక్కలను) పొలాలకు తరలిస్తుంటారు. వాహనాల రద్దీ ఎక్కువ ఉండడంతో కొండ్రాజుపేట రహదారిపై పెద్ద గోతులు ఏర్పడ్డాయి. వర్షం వస్తే ఆ గోతుల్లో నీరు నిండిపోయి ప్రమాదాలు జరుగుతున్నాయి. కొందరు ద్విచక్ర వాహన చోదకులు ఆ గోతుల్లో పడి గాయాలపాలవుతున్నారు.

### మాజీ ఎంపీ చొరవతో..

గిరిజనులు వివిధ పనులపై మండల కేంద్రానికి రావడానికి ఈ రోడ్డే దగ్గరి మార్గం. అర్ధ శతాబ్దం క్రితం మెటల్ రోడ్డుగా ఉండేది. జిల్లా పరిషత్ ఆధ్వర్యంలో దీన్ని టేకులబోరు నుంచి చింతూరు మండలం చట్టి వరకు తొలుత గ్రావెల్ రోడ్డు, కొద్ది కాలం తర్వాత మెటల్ రోడ్డుగా నిర్మించారు. 1997లో మాజీ ఎంపీ సోడె రామయ్య చొరవతో టేకులబోరు నుంచి జిన్నెలగూడెం వరకు ఆరు కిలోమీటర్ల మేర బీటీ రోడ్డు నిర్మించారు. అప్పటి నుంచి నేటి వరకూ ఈ రోడ్డుపై తట్టెడు మట్టి పోసిన దాఖలాలు లేవని గిరిజనులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### గోదావరి వరదలు

గోదావరి వరదలు ఈ రహదారికి శాపంగా మారాయి. తరచూ వచ్చే వరదలకు రోడ్డు ఎక్కడికక్కడ కొట్టుకు పోయింది. కొద్దిపాటి వర్షానికే చిత్తడిగా మారుతోంది. కొండ్రాజుపేట వాగుపై ఉన్న లోలెవెల్ కాజ్‌వే ఎత్తు పెంచితే ఎగువనున్న గిరిజన గ్రామాలకు ఎంతో మేలు జరుగుతుందని ప్రజలు చెబుతున్నారు. వరద ముప్పు నుంచి ఉపశమనం పొందాలంటే కనీసం 10 అడుగుల మేర ఎత్తు పెంచాలని సూచిస్తున్నారు. వర్షాకాలంలో కొద్దిపాటి వరదొస్తే చాలు కొండ్రాజుపేట కాజ్‌వే ముంపునకు గురవుతోంది. తద్వారా 15 గ్రామాల ప్రజలకు రాకపోకలకు ఇబ్బందులు కలుగుతున్నాయి. వరదలు తగ్గిన అనంతరం దాదాపు నెల రోజుల వరకు ఈ రహదారిపై రాకపోకలు సాగించడం నరక ప్రాయంగా మారుతుంది. ఈ పరిస్థితిని అధిగమించాలంటే కాజ్‌వే ఎత్తు పెంచాల్సిన అవసరం ఉంది. ఆ మేరకు ఎత్తు పెంచితే భద్రాచలంలో రెండో ప్రమాద హెచ్చరిక జారీ అయినా కొండ్రాజుపేట, టేకులబోరు గ్రామాల మధ్య రాకపోకలు సాగే అవకాశం ఉంటుందని గిరిజనులు చెబుతున్నారు.

# గ్రామీణ కలను ప్రోత్సహించేందుకు ముగ్గుల పోటీలు..

## సర్పంచుల ఫోరం సుల్తానాబాద్ మండల సహాయ కార్యదర్శి ఉప్పు లక్ష్మి

**సుల్తానాబాద్ :** గ్రామీణ కళలను ప్రోత్సహించేందుకు ముగ్గుల పోటీలు దోహదపడతాయని మంచరామి సర్పంచ్, సర్పంచుల ఫోరం మండల సహాయక కార్యదర్శి ఉప్పు లక్ష్మి అన్నారు. పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలంలోని మంచరామి గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని బుధవారం సర్పంచ్ ఉప్పు లక్ష్మి–తిరుపతి ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. గ్రామంలో ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీలకు మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై ముగ్గుల పోటీలలో పాల్గొన్నారు. హరిదాసుల విన్యాసాలు పలువురిని అల్లరించాయి. న్యాయ నిర్ణయితలుగా లక్ష్మణ్, శారద వ్యవహరించారు. అనంతరం విజేతలకు సర్పంచ్ ఆధ్వర్యంలో బహుమతులను అందజేశారు. మొదటి, ద్వితీయ, మూడో బహుమతితో పాటు ఈ పోటీల్లో పాల్గొన్న ప్రతీ ఒక మహిళకు ప్రోత్సాహ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఎగుర్ల శ్రీనివాస్, వార్డు సభ్యులు, మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. అలాగే చిన్న పిల్లలకు కుర్చీల ఆటలను నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. వీరి తో పాటు మహిళలకు కుర్చీల ఆటలను నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు.



# అతలాకోతలం

**ప్రమాదకరంగా అంతర్వేది సాగర సంగమం**

**గోదావరి వైపు పెరిగిన కోత**

**లైట్ హౌస్ వద్ద మలుపు అత్యంత ప్రమాదం**



**సఖినేటిపల్లి:** సముద్రం అంటే అందరికీ ఎంతో ఇష్టం. ఆ తీరంలో సరదాగా గడపటానికి పిల్లలతో పాటు పెద్దలు కూడా ఇష్టపడతారు. ఏమాత్రం ఖాళీ సమయం దొరికినా సముద్ర తీర ప్రాంతాలకు వెళ్లడానికి ప్రయత్నిస్తారు. కానీ అదే సమయంలో తీరంలో ప్రమాదం పొంచి ఉంటుంది. ముఖ్యంగా అంతర్వేది సాగర సంగమం మృత్యుకుహరాన్ని తలపిస్తోంది. ఇక్కడ సముద్ర కెరటాల ప్రభావం కంటే శాంతంగా ఉండే గోదావరి లోతు మరింత ప్రమాదంగా మారింది. ఇటీవల ఈ మలుపును గుర్తించలేని ఓ యువకుడు తన వాహనంతో గోదావరిలో దిగబడి మృత్యువాత పడిన విషయం తెలిసిందే. అమావాస్య, పౌర్ణమి, ప్రకృతి వైపరీత్యాల సమయాల్లో ఆటుపోట్లుకు అటు సాగరం, ఇటు గోదావరి గర్భంలో వస్తున్న మార్పులకు సంగమం వద్ద లోతు అంచనా వేయలేని పరిస్థితి నెలకొంది.

### కెరటాల ఉధృతి

రాజోలు దీవిలోని ఇతర సముద్ర తీర ప్రాంతాలకు భిన్నంగా అంతర్వేది వద్ద తీరం ఉంటుందని స్థానికులు చెబుతున్నారు. ఇతర ప్రాంతాల్లో ప్రకృతి వైపరీత్యాల సమయంలో మాత్రమే సముద్రం అలజడిగా ఉంటుంది. కానీ అంతర్వేది వద్ద మాత్రం ప్రకృతి వైపరీత్యాలతో పాటు, అమావాస్య, పౌర్ణమి ఘడియలకు ఉధృతంగా కనిపిస్తుంది. ఈ కెరటాల ఉధృతికి సంగమం వద్ద గోదావరిపై కూడా తీవ్ర ప్రభావం చూపడంతో కోత పెరుగుతోంది.

### పొంచిఉన్న ప్రమాదం

అంతర్వేది సాగర సంగమం వద్ద భౌగోళికంగా ఏర్పడిన మలుపులో సముద్రం వైపు కెరటాల లోతు కంటే ప్రశాంతంగా ఉండే గోదావరి లోతు అత్యంత ప్రమాదకరంగా ఉంది. సంగమం వద్ద సముద్ర కెరటాల్లోకి ప్రమాదవశాత్తూ వెళ్లినా వెనక్కి రావచ్చు గానీ, గోదావరి ఒడ్డున ఒక్క అడుగువేస్తే చాలు ఇక ప్రాణాలు గాలిలో కలిసి పోయే ప్రమాదం పొంచి ఉందని మత్స్యకారులు తెలిపారు. ఇక్కడ అప్రమత్తంగా లేకపోతే అమాంతంగా సుమారు 8 అడుగుల లోతులోకి కూరుకుపోతామన్నారు. సముద్రంలో కంటే వశిష్ట గోదావరి అంచులో భారీగా చోటుచేసుకుంటున్న కోత ఎంతో ప్రమాదకరమని చెబుతున్నారు.

### టెట్రాపోడ్స్ ఏర్పాటు చేయాలి

సాగర సంగమం వద్ద తీర రక్షణ వలయంగా టెట్రాపోడ్స్ (నాలుగు కాళ్లు ఉన్నట్టుగా కనిపించే ప్రత్యేక దిమ్మలు) ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు. ప్రధానంగా సముద్ర తీర ప్రాంతాల్లో రక్షణకు, కోత నివారణకు వీటిని ఏర్పాటు చేస్తుంటారు. తీరంలో అలల శక్తిని విచ్ఛిన్నం చేసి, అలల తీవ్రతను ఇవి తగ్గిస్తాయి. అలాగే అలలు నేరుగా తీరాన్ని తాకకుండా చేసి, తీర రక్షణ గోడలుగా పనిచేస్తాయి. వీటి ప్రత్యేక ఆకారం వల్ల ఒకదానిపై ఒకటి బలంగా నిలబడి చలనం చెందకుండా ఉంటాయి. తుపానులు, భారీ అలలు వచ్చినప్పుడు కూడా స్థిరంగా నిలబడతాయి. పోర్టులు, హార్బర్లు, లైట్‌హౌస్‌లు, తీర ప్రాంతాల రక్షణకు ఉపయోగపడతాయి. సాధారణంగా వీటిని కాంక్రీట్‌తో తయారు చేస్తారు. దీర్ఘకాలంగా మన్నికగా కూడా ఉంటాయి.

# ప్రగతి పథంలో జిన్నూరు సొసైటీ

**అధ్యక్షుడు దేవళ్ల ప్రసాద్**



**పోడూరు, ( ప్రజాజ్యోతి ), జనవరి– 14 :** అభివృద్ధి పథంలో జిన్నూరు సొసైటీ ఉందని, జిన్నూరు సొసైటీ అంటేనే అభివృద్ధి అని, జిన్నూరు సొసైటీని అభివృద్ధి పథంలో నడపడమే ముఖ్యం అని జిన్నూరు సొసైటీ అధ్యక్షుడు దేవళ్ల ప్రసాద్ అన్నారు. పోడూరు మండలం జిన్నూరు సొసైటీలో 500 మంది మహిళలకు రూ.5 వేలు చొప్పున రుణాలు ఆయన, డైరెక్టర్లు చొప్పల రాజమణి, దొమ్మేటి రాంప్రసాద్, కార్యదర్శి పిచ్చెట్టి రామకృష్ణతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా దేవళ్ల ప్రసాద్ మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సమయంలో ప్రతి ఏటా మహిళలకు రుణాలు అందజేయడం ఆనవాయితీగా వస్తుందన్నారు. 11 ఏళ్లుగా మహిళలకు అయిదు వేల రూపాయలు చొప్పున రుణాలు అందజేయడం సంతోషాన్ని ఆత్మసంతృప్తిని కలిగిస్తుంది అన్నారు.

# భూపతిరాజు లక్ష్మీనరసరాజు చిరస్మరణీయుడు

**కేంద్రమంత్రి శ్రీనివాస్ వర్మ**



**పోడూరు, (ప్రజాజ్యోతి ), జనవరి– 14 :** భూపతిరాజు లక్ష్మీ నరసరాజు అందరికీ చిరస్మరణీయుడని కేంద్రమంత్రి భూపతి రాజు శ్రీనివాసవర్మ అన్నారు. పోడూరు మండలం జిన్నూరులో మాజీ ఎమ్మెల్యే భూపతి రాజు లక్ష్మినరసరాజు జీవిత చరిత్ర పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెన్నూరులో స్వాతంత్ర సమరయోధులు అనేకమంది ఉన్నారని, స్వాతంత్ర సమరయోధునిగా గ్రామ అభివృద్ధిలో భూపతి రాజు లక్ష్మీనరసిరాజు సేవలు ఎనలేనివి అన్నారు.లక్ష్మీ నరసరాజు ఎమ్మెల్యేగా, గ్రామంలో 10 సంవత్సరాల పాటు ఏకగ్రీవంగా సర్పంచి పదవిని చేపట్టి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారన్నారు. జిన్నూరు వంతెన నిర్మాణం లైబ్రరీ ఏర్పాటు కృషి చేశారు అన్నారు. ఆయన చరిత్రను యువత తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అందుకే ఆయన చరిత్రను పుస్తక రూపంలో రచించి భవిష్యత్ తరాలకు అందించే కృషిచేసిన వారందరినీ అభినందించారు. ఈ కార్యక్రమం రైస్ మిల్లర్ విశ్వనాథరాజు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిటిడిసి బాబు, ఎంపీటీసీ మాజీ సభ్యుడు భూపతిరాజు సత్యనారాయణ రాజు, పాలకొల్లు ఏఎంసి వైస్ చైర్మన్ దాసరి రత్నరాజు, స్వరూప వర్మ, తాళబత్తుల గంగరాజు, తాళబత్తుల గాంధీ, సుబ్బరాజు, వైసిపి గ్రామ అధ్యక్షుడు సూర్పరాజు (చిన్న సూరి ) గ్రామస్తులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ మోసాలకు విసిగి బీఆర్ఎస్‌లో భారీగా చేరికలు

**జైనూర్ :** అధికారంలోకి రాకముందు ఒకమాట, వచ్చిన తరువాత మరోమాటతో మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీపై విసిగి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు ఆ పార్టీకి రాజీనామా చేసి బీఆర్ఎస్‌లో చేరారు. ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండలం కాలేజీగూడాలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం వివిధ గ్రామాలకు చెందిన పలువురు ఉపసర్పంచులతో పాటు మరో 70 మంది బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవా లక్ష్మి వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో జరిగిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల అమలుతో ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు వారు తెలిపారు. రావుజీగూడ ఉప సర్పంచ్ పెందూర్ గంగామణి, పవర్ గూడా ఉపసర్పంచ్ కరాడ్ లక్షింభాయి, వార్డు మెంబర్లు, నసు, ఇసాక్, జమీర్, దినేష్ బీఆర్ఎస్‌లో చేరిన వారిలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు మరుస్కోల సరస్వతి, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కనక యాదవ్ రావు, మాజీ సహకార సంఘం చైర్మన్ హన్ను పటేల్, పార్టీ మండల అధ్యక్షుడు ఇంతియాజ్ లాల, సర్పంచులు కొడప ప్రకాష్, మాడవి కౌసల్య, మాజీ సర్పంచ్ మాడవి, మాజీ ఎంపీటీసీ కుమ్ర భగవంత్ రావు తదితరులు పాల్గొన్నారు.

## గోదావరిఖనిలో కోలిండియా పోటీలకు వెళ్తున్న కళాకారులకు ఆత్మీయ వీడ్కోలు

**కోల్ :** ఈనెల 15 నుంచి నాగపూర్ లో జరగనున్న కోలిండియా సాంస్కృతిక పోటీలకు ఎంపికై బయలుదేరి వెళ్తున్న రామగుండం రీజీయన్ కళాకారులకు బుధవారం గోదావరిఖనిలో ఘనంగా వీడ్కోలు పలికారు. ఇటీవల మందమర్రిలో జరిగిన కంపెనీ స్థాయి సాంస్కృతిక పోటీల్లో లైట్ సాంగ్ విభాగంలో దార సుశీల, మౌతర్గన్ విభాగంలో ఆదిల్ మొహమ్మద్, కవాలి టీం విభాగంలో సాన జలపతి, పులియాల సతీశ్, పొన్నాల శంకర్, శ్యామ్, కనకం రమణయ్య, రాకేశ్, ప్రేమ్ కుమార్ లు ప్రథమ బహుమతులు సాధించి కోలిండియా పోటీలకు ఎంపికైన విషయం విధితమే. ఈమేరకు బుధవారం నాగపూర్ కు బయలుదేరి వెళ్తున్న కళాకారులను సీనియర్ కళాకారులు స్థానిక సీఈఆర్ క్లబ్ లో శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. కోలిండియా స్థాయి పోటీల్లో రాణించి సింగరేణి సంస్థకు, ఈ ప్రాంతంకు పేరు తీసుకురావాలని ఆకాంక్షిం చారు. కళాకారులకు ప్రోత్సాహమే విజయం వైపు నడిపిస్తుందన్నారు.

## ఆకాశమే హద్దుగా సిరిసిల్లలో కైట్ ఫెస్టివల్.. భారీగా తరలివచ్చిన చిన్నారులు, యువత

**సిరిసిల్ల :** కార్మికక్షేత్రమైన సిరిసిల్ల లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంక్రాంతి పండుగ కు నూతన శోభను తెచ్చేందుకు వివిధ కార్యక్రమాలను నిర్వహించారు. స్థానిక బతుకమ్మ ఘాట్ వేదికగా ఏర్పాటు చేసిన కైట్ ఫెస్టివల్ కార్యక్రమానికి అద్భుతమైన ఆదరణ వచ్చింది. పెద్ద సంఖ్యలో చిన్నారులు, యువకులు తరలివచ్చారు. బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నవారికి పతంగులు, ధారాలను అందజేసి ప్రోత్సహించారు. విజేతలుగా నిలిచిన వారికి ప్రథమ , ద్వితీయ, తృతీయ స్థానాల్లో బహుమతులు ప్రధానం చేసి

## బిజినెస్

### 44.89 లక్షల పీవీల టోకు విక్రయాలు



వాహన కంపెనీల నుంచి డీలర్లకు ప్రయాణికుల వాహ న (పీవీ-కార్లు, జీపులు, వ్యాన్లు) సరఫరాలు 2025 లో 44,89, 717కు చేరా యని తయారీదార్ల సమాఖ్య సియామ్ మంగళవారం వెల్లడించింది. 2024లో సరఫరా అయిన 42,74, 793 వాహనాల కంటే ఇవి 5% ఎక్కువ. జీఎస్‌టీ రేట్లు తగ్గడం, పండగ సీజన్‌లో బలమైన అమ్మకాల వల్ల, ఒక క్యాలెండర్ ఏడాదిలో 2025 రికార్డు సృష్టించిందని పేర్కొంది. 'భారతీయ వాహన పరిశ్రమకు గత ఏడాది మైలురాయిగా నిలిచింది. తొలి అర్ధ భాగంలో స్తబ్దుగా కనిపించిన పరిశ్రమ, సరఫరా సవాళ్లను ఎదుర్కొంది. ఆదాయపు పన్ను ఉపశమనం, రెపో రేటు కోతలు, జీఎస్‌టీ 2.0 వంటి బహుళ నిర్మాణాత్మక సంస్కరణలతో .. వాహనాలకు సానుకూల గిరాకీ వాతావరణం ఏర్పడింద'ని సియామ్ ప్రెసిడెంట్ శైలేష్ చంద్ర వెల్లడించారు. స్థిరమైన స్థూల ఆర్థిక పరిస్థితులు, అందుబాటు ధరలు, విధాన మద్దతుతో 2026లో కూడా పరిశ్రమ సానుకూల ధోరణిలో పయనించే అవకాశం ఉందని అంచనా వేశారు.

### వినియోగదారులకు క్షమాపణలు తెలిపిన నెస్లె సిఇఒ



30కి పైగా దేశాలు కొన్ని బ్యాచ్‌ల శిశు పోషకాహార ఉత్పత్తులను వెనక్కిపంపడంపై నెస్లె సిఇఒ పిలిప్ నవ్రాటిల్ వినియోగదారులకు క్షమాపణలు తెలిపారు. పరిస్థితిని వివరించే ముందు, తల్లిదండ్రులు, శిశు సంరక్షకులు మరియు వినియోగదారులకు కలిగించిన ఆందోళన, అంతరాయానికి క్షమాపణలు కోరుతున్నాను అని కంపెనీ వీడియోలో నవ్రాటిల్ పేర్కొన్నారు. వెనక్కి పంపిన ఉత్పత్తులను ఇప్పుడు ప్రకటించనున్నట్లు తెలిపారు. వాంతులు, వికారానికి కారణమయ్యే విషపూరిత రసాయనాలు ఉన్నందున శిశు ఉత్పత్తులను పలు యూరోపియన్ యూనియన్ దేశాలు, ఆస్ట్రేలియా,బ్రెజిల్, చైనా, మెక్సికో మరియు దక్షిణాఫ్రికా సహా సుమారు 37 దేశాలు తిరస్కరించిన సంగతి తెలిసిందే. ప్రపంచవ్యాప్తంగా వెనక్కి పంపిన ఉత్తత్తులను భారతదేశంలో దిగుమతి చేసుకోవడం లేదా విక్రయించడం లేదని నెస్లె స్పష్టం చేసింది. ప్రతి ఉత్పత్తిని స్థానికంగా తయారు చేస్తామని పేర్కొంది

### రష్యా ఇంధన దిగుమతుల్లో మూడో స్థానానికి భారత్

రష్యా నుంచి శిలాజ ఇంధనాల కొనుగోలుదార్లలో భారత్ మూడో స్థానానికి పరిమితమైంది. రిలయన్స్ ఇండస్ట్రీస్‌తో పాటు ప్రభుత్వ చమురు రిఫైనరీలు, రష్యా నుంచి దిగుమతులు తగ్గించడం ఇందుకు నేపథ్యమని మేధో సంస్థ సెంటర్ ఫర్ రీసెర్చ్ ఆన్ ఎనర్జీ అండ్ క్లీన్ ఎయిర్(సీఆర్ఈఏ) పేర్కొంది. డిసెంబరులో భారత్ మొత్తం మీద 2.3 బిలియన్ యూరోల (సుమారు రూ.24,150 కోట్లు) విలువైన ముడిచమురు ఉత్పత్తులను దిగుమతి చేసుకుంది. నవంబరు దిగుమతులు 3.3 బి. యూరోలు కావడం గమనార్హం. 2.6 బి. యూరోల విలువైన రష్యా ముడిచమురు కొనుగోళ్లతో, తుర్కియే రెండో స్థానాన్ని భర్తీ చేసింది. రష్యా చమురు కొనుగోలులో చైనా అగ్రగామిగా కొనసాగుతోంది. రష్యా అగ్రగామి 5 సంస్థలకు వచ్చిన ఎగుమతి ఆదాయాల్లో, చైనా వాటా 48% (6 బిలియన్ యూరోలు) కావడం గమనార్హం. రష్యా నుంచి భారత్ కొనుగోళ్లలో చమురు వాటా 78 శాతంగా ఉంటోంది. దీని విలువ 1.8 బి. యూరోలు(దాదాపు రూ.18,900 కోట్లు). తర్వాతి స్థానాల్లో బొగ్గు(424 మి. యూరోలు), చమురు ఉత్పత్తులు (82 మి. యూరోలు) ఉన్నాయి.

# రూ. 4 లక్షల కోట్లకు దేశ ఎలక్ట్రానిక్స్ ఎగుమతులు



2025లో మనదేశ ఎలక్ట్రానిక్స్ ఎగుమతులు రూ.4 లక్షల కోట్ల మార్కును దాటాయని కేంద్ర ఎలక్ట్రానిక్స్ మరియు ఐటీ మంత్రి అశ్విని వైష్ణవ్ మంగళవారం తెలిపారు.ఈ ఏడాది నాలుగు సెమీకండక్టర్ తయారీ ప్లాంట్లు ఉత్పత్తిని ప్రారంభించడం ద్వారా ఇవి మరింత పెరుగుతాయని అభిప్రాయ పడ్డారు. దీనికి సంబంధించి సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్‌లో దీని గురించి పోస్ట్ చేసిన మంత్రి, ఎగుమతులు పెరగడంతో పెద్ద ఎత్తున ఉద్యోగాలను సృష్టి జరిగిందని, విదేశీ మారక ద్రవ్య ఆదాయాన్ని పెంచిందని అన్నారు. 2025లో ఎలక్ట్రానిక్స్ ఎగుమతులు రూ.4 లక్షల కోట్లు దాటాయి. ఉద్యోగాలను, విదేశీ మారక ద్రవ్యాన్ని తీసుకువచ్చాయి. నాలుగు సెమీకండక్టర్ ప్లాంట్లు వాణిజ్య ఉత్పత్తిలోకి రావడంతో 2026లో కూడా ఇదే ఊపు కొనసాగుతుందని వెల్లడించారు. అధికారిక అంచనాల ప్రకారం, 2024-25లో దాదాపు రూ.11.3 లక్షల కోట్ల విలువైన ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తి జరిగింది. ఇందులో ఎగుమతుల విలువ దాదాపు రూ.3.3 లక్షల కోట్లుగా ఉంది. ఈ రంగం ప్రస్తుతం 25 లక్షల మందికి పైగా ఉపాధి కల్పిస్తోంది. దేశంలో ఎలక్ట్రానిక్స్ తయారీలో ఎక్కువ భాగం మొబైల్ ఫోన్లే ఉన్నాయని పరిశ్రమ వర్గాలు పేరొన్నాయి. గతేడాది మన్దేశం నుంచి ఐఫోన్ ఎగుమతులు రూ. 2.03 లక్షల కోట్లకు చేరుకున్నాయని, ఇది అంతకుముందు 2024లో నమోదైన రూ. 1.1 లక్షల కోట్ల కంటే దాదాపు రెట్టింపు అని మంత్రి పోస్ట్‌లో పేర్కొన్నారు. భారత సెల్యులార్ అండ్ ఎలక్ట్రానిక్స్ అసోసియేషన్ (ఐసీఈఏ) ప్రస్తుత ఆర్థిక సంవత్సరం చివరి నాటికి దేశంలో మొబైల్ ఫోన్ ఉత్పత్తి 75 బిలియన్ డాలర్ల(రూ. 6.77 లక్షల కోట్ల)కు చేరుకుంటుందని అంచనా వేస్తున్నట్లు తన నివేదికలో ప్రస్తావించింది. వీటిలో 30 బిలియన్ డాలర్ల(రూ. 2.70 లక్షల కోట్ల) ఎగుమతులు ఉన్నాయి.

## భారత జీడీపీ వృద్ధి అంచనాలను అప్‌గ్రేడ్ చేసిన ప్రపంచ బ్యాంకు




వచ్చే ఆర్థిక సంవత్సరానికి సంబంధించి భారత వృద్ధి అంచనాలను అప్‌గ్రేడ్ చేస్తున్నట్టు ప్రపంచ బ్యాంకు వెల్లడించింది. గతేడాది అక్టోబర్‌లో అంచనా వేసిన 6.3 శాతంగా అంచనా వేసింది. ప్రస్తుతం దీన్ని 6.5 శాతానికి సవరిస్తున్నట్టు ప్రపంచ బ్యాంకు మంగళవారం ప్రకటనలో తెలిపింది. ప్రపంచంలోని అతిపెద్ద ఆర్థికవ్యవస్థలలో భారత్ అత్యంత వేగవంతమైన వృద్ధి రేటును కొనసాగిస్తుంది. అమెరికాకు పంపే కొన్ని ఎగుమతులపై అధిక సుంకాలు ఉన్నప్పటికీ, ఇది భారత వస్తువుల ఎగుమతుల్లో దాదాపు 12 శాతం వాటాయే ఉంది. ప్రధానంగా దేశీయ డిమాండ్‌లో బలమైన ఊపు, గతంలో ఊహించిన దానికంటే అధిక స్థిరమైన ఎగుమతుల ద్వారా ప్రతికూల ప్రభావాలను భారత్ అధిగమిస్తుందని ప్రపంచ బ్యాంకు తన తాజా గ్లోబల్ ఎకనామిక్ ప్రాస్పెక్ట్స్ నివేదికలో పేర్కొంది. ఇదే సమయంలో ప్రపంచ వాణిజ్య ఉద్రిక్తతలు తగ్గితే భారత వృద్ధి అంచనా మరింత మెరుగుపడుతుందని ప్రపంచ బ్యాంకు చెబుతోంది. కొన్ని వాణిజ్య సమస్యలకు పరిష్కారం లభించడం, అమెరికా సుంకాలను పాక్షికంగా ఉపసంహరించుకుంటే, భారత ఎగుమతులు ఊహించిన దానికంటే వేగంగా పెరగవచ్చు. వాణిజ్య అడ్డంకులను తగ్గించడానికి దేశాల మధ్య చర్చలు మరింత విదేశీ పెట్టుబడులను ఆకర్షించడంలో కూడా సహాయపడతాయి. తద్వారా వ్యాపార, వినియోగదారుల విశ్వాసం పెరుగుతుంది, దీనివల్ల ఆర్థిక వ్యవస్థలో అధిక వ్యయం, అధిక పెట్టుబడులకు ఆస్కారం ఉంటుందని ప్రపంచ బ్యాంకు వెల్లడించింది.

# కేఎల్ రాహుల్ సెంచరీ..



రాజ్‌కోట్ వేదికగా న్యూజిలాండ్‌తో జరగుతున్న రెండో వన్డేలో టీమిండియా స్టార్ బ్యాటర్ కేఎల్ రాహుల్ అద్భుతమైన సెంచరీతో చెలరేగాడు. 120 పరుగులకే నాలుగు కీలక వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడిన జట్టును రాహుల్ తన సెంచరీతో ఆదుకున్నాడు. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన భారత్‌కు ఓపెనర్లు రోహిత్ శర్మ, శుభ్‌మన్ గిల్ శుభారంభం ఇచ్చారు. తొలి వికెట్‌కు వీరిద్దరూ 70 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. రోహిత్(24) ఔటయ్యాక గిల్(56), శ్రేయస్ అయ్యర్(8), విరాట్ కోహ్లి(23) వెంటవెంటనే పెవిలియన్‌కు చేరారు. ఈ క్రమంలో రాహుల్ ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా(27)తో కలిసి ఇన్నింగ్స్ చక్కదిద్దాడు. జడేజా ఔటైనప్పటికి రాహుల్ మాత్రం తన ఏకాగ్రతను కోల్పోలేదు. ఆచితూచి ఆడుతూ 87 బంతుల్లో తన ఎనిమిదివ వన్డే సెంచరీ మార్క్‌ను కేఎల్ అందుకున్నాడు. ఫలితంగా భారత్ నిర్ణీత 50 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 284 పరుగులు చేసింది. మొత్తంగా రాహుల్ 92 బంతులు ఎదుర్కొని 11 ఫోర్లు, ఒక సిక్సర్‌తో 112 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. న్యూజిలాండ్ బౌలర్లలో క్రిస్టేన్ క్లార్క్ మూడు వికెట్లు పడగొట్టగా.. జేమీసన్, పాల్బ్రచ, బ్రెస్‌వెల్ తలా వికెట్ సాధించారు.

# పాకిస్థాన్‌తో మూడు టీ20 మ్యాచ్‌లు ఆడనున్న ఆస్ట్రేలియా



**లాహోర్:** వచ్చే నెలలో ఐసీసీ టీ20 వరల్డ్‌కప్ జరగనున్న విషయం తెలిసిందే. అయితే ఆ టోర్నీ భారత్, శ్రీలంక వేదికగా జరనున్నది. ఈ నేపథ్యంలో ఆస్ట్రేలియా జట్టు పాకిస్థాన్(ఞూఖజూఖూ)లో పర్యటించనున్నది. వరల్డ్‌కప్ ప్రిపరేషన్‌లో భాగంగా పాకిస్థాన్‌తో మూడు టీ20 మ్యాచ్‌లను ఆస్ట్రేలియా ఆడనున్నది. లాహోర్‌లోని గడాఫీ స్టేడియంలో జనవరి 29, 31, ఫిబ్రవరి ఒకటో తేదీన ఆ మ్యాచ్‌లను నిర్వహించనున్నారు. అయితే ఆస్ట్రేలియా తన వరల్డ్‌కప్ మ్యాచ్‌లను ఇండియాలో ఆడనున్నది. ఇక పాకిస్థాన్ తన మ్యాచ్‌లన్నీ శ్రీలంక వేదికగా ఆడనున్నది. ఏప్రిల్ 2022లో చివరిసారి ఆస్ట్రేలియా జట్టు పాకిస్థాన్‌లో పర్యటించింది. జనవరి 28వ తేదీన ఆస్ట్రేలియా జట్టు పాకిస్థాన్‌కు చేరుకోనున్నది. గత ఏడాది చాంపియన్స్ ట్రోఫీలో కొన్ని మ్యాచ్‌లను పాకిస్థాన్ వేదికగా ఆస్ట్రేలియా ఆడింది. ఆసీస్‌తో జరిగే సిరీస్‌కు చెందిన జట్టును పాకిస్థాన్ త్వరలో ప్రకటించనున్నది. పాక్ కోచ్ మైక్ హెస్సాన్, కెప్టెన్ సల్మాన్ అలీ ఆఘా ఈ అంశంపై భేటీకానున్నారు.

## స్పోర్ట్స్

### ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్.. టాప్ ప్లేస్‌లో కోహ్లీ



**దుబాయ్:** ఇండియన్ స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ(ఎఱతీఖ్ ఖశీష్త్రశ్రీఱ).. వన్డే ర్యాంకింగ్స్‌లో టాప్ ప్లేస్ కొట్టేశాడు. న్యూజిలాండ్‌తో జరిగిన తొలి వన్డేలో హాఫ్ సెంచరీ చేసిన కోహ్లీ తన ర్యాంక్‌ను మెరుగుపరుచుకున్నాడు. 37 ఏళ్ల కోహ్లీ .. 2021 జూలై తర్వాత మళ్లీ వన్డే ర్యాంకింగ్స్‌లో తొలి స్థానాన్ని ఆక్రమించుకున్నాడు. మాజీ కెప్టెన్ రోహిత్ వర్మ వన్డే బ్యాటింగ్‌లో మూడవ స్థానానికి పడిపోయాడు. కోహ్లీ ఫస్ట్ వన్డేలో కివీస్‌పై 93 రన్స్ స్కోరు చేశాడు. దీంతో అతను వన్డేల్లో అత్యధిక రన్స్ చేసిన రెండో బ్యాటర్‌గా నిలిచాడు. ఫస్ట్ లో సచిన్ టెండూల్కర్ ఉన్నాడు. కోహ్లీ తన చివరి అయిదు ఇన్నింగ్స్‌లో అద్భుతమైన బ్యాటింగ్‌ను ప్రదర్శించాడు. ఆస్ట్రేలియాతో జరిగిన వన్డే సిరీస్‌లో 74, 135, 102 స్కోర్ చేశాడు. ఇక సఫారీలతో ఓ మ్యాచ్‌లో 65, కివీస్‌తో ఫస్ట్ మ్యాచ్‌లో 93 స్కోరు చేశాడు. అక్టోబర్ 2013లో కోహ్లీ తొలిసారి వన్డే ర్యాంకింగ్స్‌లో నెంబర్ వన్ స్థానంలో నిలిచాడు. ఇక ఆ పొజిషన్‌లో మొత్తం 11 సార్లు అతను టాప్ ప్లేస్‌లో నిలిచాడు. కోహ్లీ తన కెరీర్‌లో 825 రోజుల పాటు వన్డే టాప్ బ్యాటర్‌గా నిలిచాడు. శుభమన్ గిల్ అయిదవ స్థానంలో, శ్రేయాస్ అయ్యర్ టాప్ 10లో ఉన్నాడు.



# లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో అల్లు అర్జున్?

టాలీవుడ్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, కోలీవుడ్ సెన్సేషనల్ డైరెక్టర్ లోకేష్ కనగరాజ్ కాంబినేషన్‌లో ఒక భారీ పాన్ ఇండియా చిత్రం రాబోతుందని వార్తలు వైరలవుతున్న విషయం తెలిసిందే. ఈ క్రేజీ ప్రాజెక్ట్‌కు సంబంధించి గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో రకరకాల ఊహాగానాలు వినిపిస్తుండగా.. తాజాగా ఈ ప్రాజెక్ట్‌కి సంబంధించి నేడు చిత్రయూనిట్ అప్‌డేట్ ఇవ్వబోతున్నట్లు తెలుస్తుంది. ఈ ప్రతిష్టాత్మక చిత్రాన్ని టాలీవుడ్ అగ్ర నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ అత్యంత భారీ బడ్జెట్‌తో నిర్మించబోతున్నట్లు సమాచారం. అల్లు అర్జున్ కెరీర్‌లో 23వ చిత్రంగా ఈ సినిమా రాబోతుండగా.. అప్‌డేట్ ఎప్పుడూ వస్తుందా అని అభిమానులు ఆసక్తికరంగా ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌లో వచ్చిన ‘పుష్ప’ సిరీస్ అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందడంతో, ఈ కొత్త కాంబినేషన్‌పై అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి. ముఖ్యంగా లోకేష్ కనగరాజ్ సినిమాలకు ఉండే ప్రత్యేకమైన ‘హజఖ’ (లోకేష్ సినిమాటిక్ యూనివర్స్) క్రేజ్ దృష్ట్యా, అల్లు అర్జున్ సినిమా కూడా అందులో భాగమవుతుందా లేదా అనేది అభిమానుల్లో పెద్ద చర్చకు దారితీసింది. ఈ చిత్రానికి సెన్సేషనల్ మ్యూజిక్ డైరెక్టర్ అనిరుధ్ రవిచందర్ సంగీతాన్ని అందించబోతున్నట్లు సమాచారం. దీనిపై మరికొన్ని గంటల్లో క్లారిటీ రాబోతుంది. సినిమాల విషయానికి వస్తే అల్లు అర్జున్ ప్రస్తుతం అట్లీ దర్శకత్వంలో ఒక భారీ సైన్స్ ఫిక్షన్ మూవీ చేస్తున్నారు. ఆ సినిమా పనులన్నీ పూర్తయిన తర్వాత, 2026 జూన్ లేదా జూలై నెలలో లోకేష్ కనగరాజ్ ప్రాజెక్ట్ సెట్స్ మీదకు వెళ్లే అవకాశం ఉంది. ఈ సినిమా కోసం లోకేష్ కనగరాజ్ దాదాపు రూ.75 కోట్ల మేర భారీ పారితోషికాన్ని డిమాండ్ చేస్తున్నట్లు ఫిల్మ్ నగర్ టాక్ నడుస్తుంది. ఇది కేవలం యాక్షన్ డ్రామా మాత్రమే కాకుండా ఒక సరికొత్త కాన్సెప్ట్‌తో కూడిన హై-వోల్టేజ్ ఎంటర్‌టైనర్ అని ఇందులో బన్నీ మేకోవర్ మునుపెన్నడూ చూడని విధంగా ఉంటుందని తెలుస్తోంది.

# ఒక్క సీన్‌తో వైరల్.. ‘టాక్సిక్‘ బ్యూటీ ఇన్‌స్టా డిలీట్




కన్నడ స్టార్ హీరో యశ్ కొత్త సినిమా టాక్సిక్ టీజర్ పాన్ ఇండియా రేంజ్‌లో హీట్ పెంచుతుంది. టీజర్‌లో ఉన్న ఇంటిమేట్ సీన్‌పై మహిళా సంఘాలు తీవ్రమైన అభ్యంతరం తెలిపాయి. యశ్‌తో పాటు బోల్డ్ సీన్‌లో కనిపించిన బీట్రీజ్ టోఫెన్ బాఖ్ (దీమ్ఫ్‌తీఅఓ ఝబటవఅఝెష్ట్ర) తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాను తొలగించింది. తన ఇంటిమేట్ సీన్స్‌పై వివాదాలు రావడం వల్లనే ఆమె ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ మూవీని దర్శకురాలు గీతూ మోహన్‌దాస్ తెరకెక్కిస్తున్న విషయం తెలిసిందే. టాక్సిక్ టీజర్‌లో చాలా బోల్డ్‌గా నటించిన తర్వాత ఆమె గురించి తెలుసుకోవాలని నెటిజన్లు పోటీపడ్డారు. ఈ క్రమంలో దర్శకురాలు గీతూ మోహన్‌దాస్ ఆమె వివరాలు షేర్ చేశారు. దీంతో ఆమె పేరు బీట్రీజ్ బాఖ్ అని పంచుకున్నారు. హాలీవుడ్‌లో మంచి గుర్తింపు తెచ్చుకున్న ఆమెకు ఇదే ఫస్ట్ ఇండియన్ సినిమా... దీంతో ఆమెకు భారీగా ఫాలోవర్స్ పెరిగారు. జనవరి 13 వరకు ఆమె ఖాతా యాక్టివ్‌గానే ఉంది. కానీ, సెడెన్‌గా ఇన్‌స్టాగ్రామ్‌లో ఆమె ఖాతా కనిపించకపోవడంతో నెటిజన్లు ఈ విషయాన్ని షేర్ చేస్తున్నారు.

# ఓటీటీలోకి వచ్చేసిన ‘దండోరా’.. స్ట్రీమింగ్ ఎక్కడంటే.!



తెలంగాణ పల్లెటూరి నేపథ్యం, కుల వివక్ష వంటి సున్నితమైన సామాజిక అంశంతో తెరకెక్కిన ‘దండోరా’ చిత్రం ఇటీవల ప్రేక్షకుల ముందుకు వచ్చి మంచి విజయాన్ని అందుకున్న విషయం తెలిసిందే. ప్రమోషనల్ కంటెంట్‌తో మంచి బజ్ క్రియేట్ చేసిన ఈ సినిమాపై, విడుదలకి ముందు నటుడు శివాజీ చేసిన వ్యాఖ్యలు మరింత ఆసక్తిని పెంచాయి. అయితే థియేటర్‌లలో అలరించిన ఈ చిత్రం తాజాగా ఓటీటీలోకి వచ్చేసింది. ప్రముఖ ఓటీటీ వేదిక అమెజాన్ ప్రైమ్ వీడియోలో ఈ చిత్రం నేటి నుంచి తెలుగుతో పాటు తమిళం, హిందీ, మలయాళం, కన్నడ భాషల్లో స్ట్రీమింగ్ అవుతుంది. శివాజీ, నవదీప్, నందు, రవికృష్ణ, మనికా చిక్కాల, మౌనికా రెడ్డి, బిందు మాధవి, రాధ్య, అదితి భావరాజు తదితరులు ఈ సినిమాలో కీలక పాత్రల్లో నటించగా.. మురళీకాంత్ దర్శకత్వం వహించాడు. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. తెలంగాణలోని తుళ్లూరు అనే గ్రామం చుట్టూ ఈ కథ తిరుగుతుంది. ఆ ఊరిలో కుల వివక్ష వేళ్లూనుకుపోయి ఉంటుంది. ఎంతలా అంటే, తక్కువ కులానికి చెందిన వారు మరణిస్తే వారి అంత్యక్రియలు కూడా ఊరికి దూరంగా, ఎవరికీ కనిపించని చోట నిర్వహించాల్సి ఉంటుంది. ఈ క్రమంలో అగ్ర కులానికి చెందిన రైతు శివాజీ (శివాజీ) హఠాత్తుగా మరణిస్తాడు. అయితే కొన్ని కారణాల వల్ల ఆయన శవాన్ని అగ్రకుల స్మశాన వాటికలో దహనం చేయడానికి వీల్లేదని ఆ కుల పెద్దలు అడ్డుతగులుతారు. దీంతో తన తండ్రికి గౌరవప్రదమైన అంత్యక్రియలు నిర్వహించాలని కొడుకు విష్ణు (నందు), కూతురు సుజాత (మనికా చిక్కాల), ఊరి సర్పంచ్ (నవదీప్) కలిసి పోరాటం మొదలుపెడతారు. అయితే సొంత కులమే శివాజీని ఎందుకు వెలివేసింది? తక్కువ కులానికి చెందిన రవి (రవికృష్ణ) హత్యకు, ఈ కుల రాజకీయాలకు సంబంధం ఏంటి? వేశ్య శ్రీలత (బిందుమాధవి) పాత్ర శివాజీ జీవితాన్ని ఎలా మార్చింది? చివరికి శివాజీ అంత్యక్రియలు సజావుగా సాగాయా లేదా? అనేదే మిగతా కథ.




# ‘బాహుబలి 2’ రికార్డు బద్దలు.. నార్త్ అమెరికాలో ‘ధురంధర్’ సరికొత్త చరిత్ర!

బాలీవుడ్ సినిమా ధురంధర్ విడుదలై నెల దాటుతున్న ఇంకా హౌస్‌ఫుల్ కలెక్షన్స్‌తో దూసుకుపోతున్న విషయం తెలిసిందే. ఇప్పటికే రూ.1300 కోట్ల వసూళ్లను రాబట్టిన ఈ చిత్రం తాజాగా మరో రికార్డును అందుకుంది. గత 9 ఏండ్లుగా చెక్కుచెదరకుండా ఉన్న ఎస్.ఎస్. రాజమౌళి ‘బాహుబలి 2’ రికార్డును ధురంధర్ తాజాగా అధిగమించింది. నార్త్ అమెరికాలో ఇప్పటివరకు అత్యధిక వసూళ్లు సాధించిన భారతీయ సినిమాగా 20.7 మిలియన్ డాలర్లతో ‘బాహుబలి 2’ అగ్రస్థానంలో ఉండగా.. ఇప్పుడు ‘ధురంధర్’ 21 మిలియన్ డాలర్ల మార్కును దాటి అగ్రపీఠాన్ని కైవసం చేసుకుంది. ఈ క్రమంలో కల్కి 2898 ఏడీ (18.5వీ), పఠాన్ (17.5వీ), జవాన్ (15.6వీ) వంటి భారీ చిత్రాలను ఇది వెనక్కి నెట్టింది. ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో సంక్రాంతి సినిమాల సందడి నెలకొన్నప్పటికీ, ఉత్తరాదిలో ఈ సినిమా ప్రభంజనం ఏమాత్రం తగ్గలేదు. ఇండియన్ బాక్సాఫీస్ వద్ద ఈ చిత్రం ఇప్పటివరకు రూ. 863 కోట్ల నెట్ వసూళ్లు రాబట్టినట్లు ట్రేడ్ విశ్లేషకులు చెబుతున్నారు. గత ఐదు రోజుల్లోనే దాదాపు రూ. 22 కోట్లకు పైగా వసూళ్లు రావడం ఈ సినిమా సత్తాను చాటుతోంది. సంజయ్ దత్, అక్షయ్ ఖన్నా, ఆర్. మాధవన్ వంటి హేమాహేమీలు నటించిన ఈ చిత్రం అటు ఆస్ట్రేలియా మార్కెట్‌లోనూ సత్తా చాటుతోంది. వచ్చే వారం ‘బోర్డర్ 2’ విడుదలయ్యే వరకు ఈ జోరు ఇలాగే కొనసాగే అవకాశం కనిపిస్తోంది.



# బాలీవుడ్ పీఆర్ కల్చర్‌పై తాప్సీ ఆసక్తికర వ్యాఖ్యలు

“హిందీ చిత్ర పరిశ్రమలో ప్రతి దానికీ డబ్బులు చెల్లించాల్సిన పరిస్థితి వచ్చింది. గత రెండేళ్లలో బాలీవుడ్‌లో పీఆర్ (పబ్లిక్ రిలేషన్స్) వ్యూహాలు పూర్తిగా మారిపోయాయి. ఒకప్పుడు పీఆర్ అంటే మన గురించి, మన సినిమాల గురించి మంచి మాటలు ప్రచారం చేయడం. ఇప్పుడు ప్రమోషన్ అనేది ఇతరులను తక్కువగా చూపించే స్థాయికి వెళ్లింది. ఇతరులను కిందికి లాగడానికి కూడా డబ్బులు ఖర్చు చేస్తున్నారు. మన ప్రతిభను కూడా డబ్బుతోనే ముడిపెడుతున్నారు” అని హీరోయిన్ తాప్సీ పేర్కొన్నారు. ఏ విషయం గురించి అయినా నిర్మొహమాటంగా మాట్లాడే తాప్సీ ఇటీవల ఓ ఇంటర్వ్యూలో పీఆర్ వ్యవస్థ గురించి మాట్లాడారు. “నేను నా పనులతో చాలా బిజీగా ఉన్నాను. రెండేళ్లుగా వర్క్‌లో స్పీడ్ తగ్గించాను. ఏడాదిన్నర నుంచి ఇండస్ట్రీలోని పీఆర్ వ్యవస్థలో చాలా మార్పులు వచ్చాయి. ఇక్కడ ప్రతి దానికి డబ్బు చెల్లించాలని గ్రహించాను. ప్రతిభను కూడా డబ్బుతోనే ముడిపెడతారు. మీ విజయం వేరొకరి వైఫల్యంపై ఆధారపడి ఉంటుందనేలా కొత్త వెర్షన్స్ సృష్టించారు. కానీ, నా మనస్తత్వం పూర్తి భిన్నమైనది. మన పనే మన గురించి చెప్పాలనుకుంటాను. అందుకే ఇలాంటి వాటి కోసం డబ్బులు ఖర్చు చేయను. నా ప్రయాణాలు, నా కోసం, నా కుటుంబంపై, నాకు దగ్గరైన వాళ్లపై ఖర్చు చేయడానికే ఇష్టపడతాను. నన్ను ప్రశంసిస్తూ ఆర్టికల్స్ రాయడానికి, నన్ను పొగడడం కోసం మాత్రమే సోషల్ మీడియా ఖాతాలకు వేలల్లో చెల్లించడానికి నా దగ్గర అంత డబ్బు లేదు” అని స్పష్టం

Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Villae, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI Registration No. APTEL/26/A0119,